# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 3, సంచిక 10 | సెప్టెంబర్, 2023 | పుటలు 28


## Inside this issue ...


| | |
|---|---|
| 2-5 | సమాజ వార్తవాహిని |
| 6-8 | కీర్తి కిరీటాలు |
| 9 | సంపాదకీయం, ముఖాముఖీ |
| 10-11 | బహిరంగ వేదిక |
| 12-13 | ఆలంబన క్షేత్రం |
| 14 | తెలంగాణ |
| 14-16 | ఆంధ్ర ప్రదేశ్ |
| 17-18 | కర్ణాటక |
| 19 | ఏ.ఐ.పి.ఎస్.కే.ఏ |
| 20 | పశ్చిమ బెంగాల్ |
| 20 | కలం స్నేహితులు |
| 20 | ఒడిశా |
| 20 | మన సంపదలు |
| 21 | వివాహ వేదిక |
| 22-23 | భువన కరణం |
| 24-25 | ప్రతిభాస్థలి |
| 25 | వ్యవస్థాపక సీమ |
| 26 | ఆరోగ్యమస్తు |
| 27 | భూగ్రహాన్ని కాపాడుదాం |
| 28 | మీ మాట! |
| 28 | మై గ్రాండ్ పేరెంట్ |


## భిన్నత్వంలో ఏకత్వం
## శిష్టకరణాల సృజనాత్మకత

ఒకచోట చేరి,
చేయి చేయి కలిపి,
శిష్టకరణ నేతలు నిలబడ్డారు ...
ఒకే లక్ష్యంతో, వారు గట్టిగా అంగీకరిస్తున్నారు,
ఓబిసి సాధనే,
వారి ఆశల పల్లకని,

అవని అంతటా తమ స్వరాన్ని పెంచుతారు,
ఐక్యతతో, వారు ఓబిసి సాధించుతారు.. .

విభిన్న నేపథ్యాలు,
అయినా ఒకటే లక్ష్యం..
శిష్టకరణ సాధికారతే..
తమ గమ్యం..

ధైర్యంతో,
మనో స్థైర్యంతో..
అడ్డంకులే అవకాశాలుగా..
ముందుకు సాగారు
కార్యసాధకులుగా..

కలిసికట్టుగా..
ఒకే జట్టుగా..
మెట్టూ మెట్టూ అధిరోహించి,
అందరితోనూ ఆలోచించి..
ఆటంకాలను అధిగమించి..
ఓబిసి శిఖరం,
అధిరోహించి..

అంతరాలను ఆదిలో తుంచి..
అపార్థాలనూ మదిలో తుంచి..,
విభజన రాగం ..
విభేద భావం..
విషం సమానం..,

దృఢ సంకల్పంతో సాగే ధీరులు..
శిష్టకరణాల
ఆశా జ్యోతులు..
భావితరాలకు
మార్గదర్శకులు ..

ఓబిసి మాట..
ఓబిసి బాట..
ఓబిసి పాట..
ఓబిసి అభివృద్ధికి కోట..

సవాళ్ల ద్వారా, రాటుదేలుతూ..
ఓబిసి కోసం, తప్పొవులు సరి చేస్తారు.
ఐక్యతతో సాధికారత పొంది, వారు ఓబిసి సాధిస్తారు,
కలిసిన వారి కలలు,
ఇలలో మెరిసి ..
నమ్మిన వారి మనసులు మురిసి..

ఈ బంధం ఎప్పటికీ నిలిచి ఉండనీ..
శిష్టకరణ నాయకుల హామీ పండనీ,

ఓబిసి కోసం కసరత్తు..
భావితరాలకు భవిష్యత్తు..
శిష్టకరణాల ఉపనిషత్తు..

మీ..


*లయన్ బగ్గం శ్రీనివాసరావు*
*9246678949*


## కొన్ని అస్వీకారాలు


ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే.

ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు చివరి పేజీలో).


www.skiv.online

# సమాజ వార్తవాహిని

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించిన శిష్టకరణం సేవా సమితి

ఆలిండియా శిష్టకరణం అసోసియేషన్ (ఆస్కా) తన అనుబంధ సంస్థ శిష్టకరణం సేవా సమితి (ఎస్ఎస్ఎస్) ద్వారా 2023, ఆగస్టు 13న విజయవాడలోని ఎస్కేవీపీపీ హిందూ హైస్కూల్లో దేశవ్యాప్తంగా ఉన్న శిష్టకరణం కమ్యూనిటీకి చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులను సత్కరించింది. 2023 సంవత్సరానికి రాష్ట్ర, సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ విభాగాల్లో పదో తరగతి, పన్నెండో తరగతి (ఇంటర్మీడియట్) ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు. సమాజంలోని టాప్ ర్యాంకర్లను, వారి తల్లిదండ్రులను ఈ అవార్డును స్వీకరించడానికి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమానికి విజయవాడ శ్రీ కనక దుర్గ గుడి చైర్మన్ శ్రీ కర్నాటి రాంబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంఘం నాయకులు చూపిన చొరవను అభినందించి పిల్లలు మరింత ఎత్తుకు ఎదగాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఇస్కా అధ్యక్షుడు డబ్బిరు కృష్ణారావు మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థులు మన సమాజానికి, దేశానికి భవిష్యత్తు కావాలని ఆకాంక్షించారు. ముఖ్య అతిథి మర్యాదపూర్వకంగా ఎంతోమంది అతిథులను మన్నించి దుర్గమ్మ దర్శన అవకాశాన్ని కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

జాతీయ నాయకులు, డాక్టర్ చౌదరి ప్రసాద్ రావు, శ్రీ డి.వి.ఆర్.మూర్తి, శ్రీమతి రాజకుమారి పాత్రో, శ్రీ గుమ్మా ఉమాశంకర రావు, శ్రీ బెహర నాగభూషణం, శ్రీ గౌరీశంకర్, శ్రీ నాగుమంత్రి మహేష్ పట్నాయక్, రాష్ట్ర నాయకులు శ్రీ బగ్గవో సుధాకర్, శ్రీ బలివాడ శివకుమార్, తెలుగుదేశం నాయకుడు శ్రీ అక్కుమహంతి రాజా, శ్రీ రఘు పాత్రుని సాయిబాబా, శ్రీ బద్రిమహంతి వెంకట్రావు. శ్రీమతి వందన ఆదివిష్ణు, విశాఖపట్నంకు చెందిన నాయకులు శ్రీ బలివాడ హరిబాబు, శ్రీ పి.ఎన్.మూర్తి పట్నాయక్, శ్రీ బగ్గావు కూర్మారావు, శిష్టకరణం వెల్ఫేర్ అసోసియేషన్, హైదరాబాదు నాయకులు శ్రీ పోలాకి తిరుపతిరావు, శ్రీ కొట్టాకి వెంకటేశ్వరరావు, శ్రీ డబ్బిరు పార్థసారథి, శ్రీ ఉరిటి పార్వతీశం , శ్రీ మంత్రి నరసింహారావు, శ్రీ దశమంత్రి నరేష్ కుమార్ పట్నాయక్, చిత్తూరు జిల్లాకు చెందిన కరణం నాయకులు అవిలాల శ్రీధర్, నిరంజన్, ఏడుకొండలు పాల్గొన్నారు.

ఈ క్రింద చెప్పబడిన శిష్టకరణం సామాజిక వర్గానికి చెందిన ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శాలువా, జ్ఞాపిక, సర్టిఫికెట్, నగదు 1వ స్థాయి ర్యాంకర్లకు Rs. 10,000/- & 2వ స్థాయి ర్యాంకర్లకు Rs. 5,000/- నగదు పురస్కారాలతో సత్కరించారు.

**10వ తరగతి - టాప్ ర్యాంకర్లు**

- చి. వెంకటి స్నేహ (ఐసిఎస్ఇ), హైదరాబాద్, టి.ఎస్.
- చి. మంత్రి రమిత (ఐసిఎస్ఇ), బెంగళూరు, కర్ణాటక
- చి. బలివాడ మోహిత్ (ఐసీఎస్ఈ), జత్ని, ఒడిశా
- చి. దబ్బిరు రక్షిత్ (టీఎస్బీఐఈ), హైదరాబాద్, టి.ఎస్.
- చి. సాయిశీర్షిక (ఏపీబీఎస్ఈ)
- చి. ఎస్వీ లక్ష్మీప్రసన్న (ఏపీబీఎస్ఈ), శ్రీకాకుళం, ఏపీ.
- చి. బి.సాయి ప్రణయ్ పట్నాయక్ (సీబీఎస్ఈ), విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్
- చి. శ్రీమతి కుప్పిలి నేహిత శ్రీ (ఎపిబిఎస్ఇ), అనకాపల్లి, ఆంధ్రప్రదేశ్.

**12వ తరగతి - టాప్ ర్యాంకర్లు**

- చి. జి.మణికంఠ సాయిగణపతి (ఏపీబీఎస్ఈ), శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్
- చి. ప్రణతి మార్కొండ పట్నాయక్ (ఎపిబిఎస్ఇ), బొబ్బిలి, ఆంధ్రప్రదేశ్.
- చి. వడ్డాడ లిఖిత (టీఎస్బీఐఈ), హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్.
- చి. ఎస్.యశ్శ్రీ (టీఎస్బీఐఈ), హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్
- చి. హారిక మురళి (కేఎస్బీ), బెంగళూరు, కర్ణాటక
- చి. ప్రశాంత్రాజ్ పాత్రో (సీబీఎస్ఈ), భువనేశ్వర్, ఒడిశా
- చి. తనిష్క్ చంద్ర పాత్రో (సీబీఎస్ఈ), రాయ్పూర్, ఛత్తీస్గఢ్

యువ సాధకులను ప్రేరేపిస్తూ నిర్వహించిన ఈ వినూత్న, ఉద్దేశపూర్వక కార్యక్రమానికి ఐస్కా నాయకులకు అభినందనలు తెలిపారు. ఈ సభకు పిల్లలను ఆహ్వానించడం కూడా మన సమాజం గురించి వారి మనస్సులో నాటడానికి ఒక అద్భుతమైన మార్గం, ప్రస్తుత తరంలో నెమ్మదిగా నశిస్తున్న కుటుంబాల మధ్య బంధాన్ని పెంపొందిస్తుంది.

ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉండగానే పిల్లలు తమ ఆకాంక్షల గురించి, ఈ గౌరవాన్ని అందుకున్నందుకు వారి కృతజ్ఞత గురించి మాట్లాడటం చాలా ఆనందంగా ఉంది. ఈ కార్యక్రమానికి తమ వంతు సహకారం ద్వారా ప్రోత్సహించిన పలువురు సభ్యులకు ధన్యవాదాలు. మన కమ్యూనిటీ సభ్యుల ప్రయోజనం కోసం భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలను అమలు చేయడానికి AISKA & SSS ప్రేరేపించబడుతుంది.











# సమాజ వార్తవాహిని

## శిష్టకరణాల జెండా పండుగ సంబరాలు

1. విశాఖపట్నం ఆర్కే బీచ్ కాళికామాత టెంపుల్ ఎదురుగా ఆగస్టు 15వ తేదీన విశ్వభారత్ ఛానల్ చైర్మన్ శ్రీ బలివాడ రమేష్ స్వాతంత్ర సమరయోధుల వారి వారసులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెయ్యి అడుగుల త్రివర్ణ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. ఆ కార్యక్రమంలో చి. డబ్బీరు హర్షవర్ధిని D/o శ్రీ డబ్బీరు సత్యప్రసాద్, వైజాగ్ పాల్గొని దేశభక్తి గీతాలు ఆలపించింది



2. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా లయన్ క్లబ్ గాజువాక విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో శ్రీహరిపురం లో నిర్వహించిన రక్తదానం చేస్తున్న శ్రీ బలివాడ సత్యారావు.



3. హైదరాబాదు చందానగర్ లోని టి.ఆర్.యస్ కార్యాలయంవద్ద జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా హాజరయిన శ్రీ డి వి కృష్ణారావు.



4. అల్లిపురంలోని శిష్టకరణ కమ్యూనిటీ హాల్లో విశాఖపట్నం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా శ్రీ ఎస్ ఎన్ కె మహంతి పాల్గొని జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్వ శ్రీ కె. వెంకటేశ్వర బెనర్జీ, ఆరికతోట చంద్రమౌళి, డొంకాడ అనిల్ కుమార్, జయతి ఉమామహేశ్వరరావు గారు, డి. హరనాథ్, కె. భీమేశ్వర రావు గారు, వంతరం చంద్రమౌళి, మండవకుర్తి లక్ష్మి, ఎన్. నరసింహరావు, వప్పంగి నాగేంద్రరావు గారు, ఇతర నాయకులు దుగ్గివలస శ్రీనివాస రావు, జక్కువ విజయగోపాల్ పట్నాయక్, కె. చంద్రమోహన్, అప్పలనరసయ్య, మురహరి రావు సురేష్ గారు తదితరులు పాల్గొన్నారు.



5. రాజాం ప్రాంతీయ శిష్ట కరణ సంక్షేమ సంఘ భవనంలో ఉపాధ్యక్షులు శ్రీ కళ్ళేపల్లి శ్రీనివాసరావు పతాక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించినారు.



6. విశాఖ శిష్టకరణ సేవా సంఘం కంచరపాలెం సంఘం సభ్యులు శ్రీమతి ఒప్పంగి రమామణి ఇంటి దగ్గర అల్లిపురంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథి గా హాజరైన 34వ వార్డ్ కార్పొరేటర్, శ్రీ కందుల నాగరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో, శ్రీ బలివాడ హరిబాబు, శ్రీమతి కూరాడ పావని, సర్వ శ్రీ పిఎన్ మూర్తి పట్నాయక్, బాసూరి శ్రీనివాసరావు, ఎస్ మోహన్ రావు, ఒప్పంగి రమామని ఒప్పంగి శ్రీధర్, బలివాడ శ్రీరామ్ మూర్తి, కోడూరి రామకృష్ణ కుమారి సాయి మరియు పెద్ద సంఖ్యలో బాల బాలికలు పాల్గొని విజయవంతం చేశారు.



7. శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు, కుప్పిలి కీర్తిపట్నాయక్ అధ్యక్షతన విశాఖ మురళినగర్ లో గల శ్రీదేవి పార్కులో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మురళినగర్ ప్రాథమిక పాఠశాల చిన్నారులు హాజరై జాతీయగీతం జనగణమన పాడారు, చిన్నారులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, చాక్లెట్స్ పంపిణీ చేయడం జరిగింది. అక్కడికి హాజరైన సభ్యులు అందరికీ పర్యావరణ పరిరక్షణ కోసం ఇంటికో మొక్క, వీధికి ఒక వనం అనే పిలుపు తో పండ్లు మరియు పూల మొక్కలు పంపిణీ చేయడం జరిగింది.



8. సమాజానికి ఉత్తమ వైద్య సేవలందించిన విశాఖపట్నం కు చెందిన డాక్టర్ పక్కి బాల గంగాధర తిలక్‌కు ప్రత్యేక పురస్కారంజిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు.



9. పిఎస్ ఎన్ ఎమ్ హెచ్ స్కూల్లో ప్రధానోపాధ్యాయులు బలివాడ భాస్కరరావు అధ్యక్షతన ఘనంగా జరిగాయి. దాతలు ఇచ్చిన విరాళాలను పాఠశాల మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులుగా పేరెంట్ కమిటీ చైర్మన్ చేతుల మీదగా అందజేయడం జరిగింది.



10. నాగపూర్ శిష్టకరణసంఘంవారు నాగ్ పూర్ లో జాతీయపతాకాన్ని శ్రీ రమేష్ పట్నాయక్ అమ్మగారు ఆవిష్కరించారు



11. భారత స్వాతంత్ర్య సాధన, విశ్వానికే ఆదర్శం అని కడుము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ కుదమ తిరుమల రావు అన్నారు.



12. 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డు గ్రహీత సీనియర్ సహాయకులు గౌరవనీయ శ్రీ కుప్పిలి నరసింహ ప్రమోద చక్రవర్తి గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు.



13. శ్రీ మోటూరి కాశీవిశ్వనాథం, హెడ్ కానిస్టేబుల్-1828, ఉప ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ మంత్రి, జిల్లా ఇన్ ఛార్జి మంత్రి శ్రీ బూడి ముత్యాలనాయుడు చేతులమీదుగా ఉత్కృష్ట సేవా పత కాన్ని అందుకున్నారు.



14. చిత్తూరు జిల్లా, బంగారుపాలెం మండలం కుమ్మరపల్లి వాస్తవ్యులు సుధాకర్, రాష్ట్ర మంత్రివర్యులు ఉష శ్రీ చరణ్ చేత సేవ అవార్డు అందుకున్నారు,



# సమాజ వార్తవాహిని

## శిష్టకరణాల జెండా పండుగ సంబరాలు



15. నెల్లూరు జిల్లా, ముత్తుకూరు మండలం కృష్ణపట్నం వాస్తవ్యులు శ్రీ కృష్ణపట్నం భాస్కర్ ఉప ముఖ్యమంత్రి వర్యులు నారాయణస్వామి చేతుల మీదగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు.

16. శ్రీకాకుళం న్యూసెంట్రల్ స్కూలు, బెహరావిద్యాసంస్థలు, విశాఖపట్నం, చోడవరం ఆడమ్స్ స్కూలు, పి యమ్ పాలెం పురుషోత్తం స్కూలు తదితర పాఠశాలల్లో జాతీయపతాకాన్ని ఆవిష్కరించి వేడుకలు జరుపుకున్నారు.

17. విశాఖపట్టణంలోని వివిధప్రాంతాలలో నున్న బిజేపి పార్టీ కార్యాలయాలలో జరిగిన వేడుకలలో జాతీయపతాకానికి వందన సమర్పణ చేశారు. శ్రీమతి కూరాడపావని

18. విశాఖపట్నం మధురవాడలోని ఉత్కర్ష అపార్టుమెంటు కాంప్లెక్స్ లో ముఖ్యఅతిథిగా శ్రీ గండ్రేటి వెంకట శ్రీనివాసరావు గారు హాజరయి జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.



19. విశాఖపట్నం దరి వెల్లంకి పట్టణంలో బిజేపికార్యాలయంలో, స్థానిక పాఠశాలల్లో మరియు సచివాలయంలో మన శిష్టకరణ ప్రముఖులు, సేవాతత్పరులు శ్రీ పి వి వి ప్రసాదరావు పట్నాయక్ గారు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఆహూతులకు తినుబండారాలు పంపిణీచేశారు

20. విజయవాడలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ గుమ్మా ఉమాశంకర్ వందమంది పేదకుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీచేశారు.

21. శ్రీకాకుళం పట్టణంలోని బెతెస్థ ఫిజియోథెరపీ కేంద్రం ఆవరణలో దిన్యూ ఫ్రెండ్స్ ఆఫ్ ది ఎర్త్ సంస్థ ఆధ్వర్యంలో డా. బగ్గాం శ్రీనివాస్ పట్నాయక్ జండా ఎగురవేసి, పేదలకు వస్త్రదానంచేశారు.

22. శ్రీకాకుళం జిల్లానుండి శ్రీ బెహరా విశ్వేశ్వరరావు గారు, వి ఆర్ ఓ, బలగ ఉత్తమ వి ఆర్ ఓ గా ప్రశంసాపత్రం అందుకున్నారు.

23. హౌసింగ్ కార్పొరేషన్ ఉద్యోగిగా, డిప్యుటేషన్ పై సూపర్ వైజర్ గా పనిచేస్తున్న స్పందన శ్రీకాకుళం జిల్లా నుంచి ఉత్తమ సేవలకు గాను శ్రీ బెహెర భాస్కరరావు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

24. శ్రీకాకుళంజిల్లానుండి హెల్త్ డిపార్టుమెంటు ఉద్యోగి శ్రీ పెదపెంకి శ్రీధర్ ఉత్తమసేవలకుగాను ప్రశంసాపత్రం అందుకున్నారు.

25. పార్వతీపురంమన్యంజిల్లానుండి ఉత్తమసేవలకుగాను జిల్లా స్కిల్ డెవలప్మెంటు ఆఫీసరు శ్రీ ఉరిటి సాయికుమార్ గారు ప్రశంసాపత్రం అందుకున్నారు.

26. పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం పట్టణం ఏకలవ్యమోడల్ రెసిడెన్షియల్ స్కూలు ప్రిన్సిపాల్ శ్రీ ఏ బి వి పి పట్నాయక్ కి ఉత్తమ ప్రిన్సిపాల్ గా ప్రశంసాపత్రం ఐటిడియే పిఓ చేతులమీదుగా అందుకున్నారు.






27. పార్వతీపురంమన్యంజిల్లా డిస్ట్రిక్టు పంచాయతీ ఆఫీసరు శ్రీ బలివాడ సత్యన్నారాయణ ప్రశంసాపత్రం అందుకున్నారు.



28. శ్రీకాకుళం జిల్లాలో నూతన కేంద్ర పాఠశాల కేంద్రం కరస్పాండెంట్ శ్రీ పోలుమహంతి శ్రీకాంత్ గారు తమ పాఠశాల విద్యార్థుల ఉత్తమ నృత్య ప్రదర్శనకు గౌరవ మంత్రి శ్రీ బొత్స సత్యనారాయణ గారి చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.



29. విజయనగరంజిల్లా నుండి జిల్లాపోలీసు కార్యాలయంలోని జూనియర్ సహాయకులు శ్రీ వాడాడ శ్రీనివాసరావు గారు ప్రశంసాపత్రం అందుకున్నారు.



30. రాయపూర్ లో లెజెండ్స్ ప్రోగ్రాంలో శ్రీ డబ్బీరు ప్రభాకర్ గారిని ఘనంగా సన్మానించారు.

31. పార్వతీపురం మన్యంజిల్లానుండి సీతానగరం తాసీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న శ్రీ రేగిడి ప్రవీణ్ కుమార్ ప్రశంసాపత్రం అందుకున్నారు



32. విజయనగరం జిల్లా నుండి శ్రీ త్యాడ భానుప్రసాద్, సీనియర్ అసిస్టెంట్, జిల్లా విద్యాశాఖ కార్యాలయం గారు ప్రశంసాపత్రంఅందుకున్నారు.




33. అనకాపల్లి జిల్లా నుండి శ్రీ డబ్బీరు రామమోహనరావు గారు, ఏ యస్ ఐ, పోలీసు శాఖ ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రం పురస్కారం అందుకున్నారు.

34. శ్రీ డబ్బీరు శ్రీకాంత్ గారిని హిందూభారతి సంస్థవారు నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ అంతర్జాల కవి సమ్మేళనంలో కవితాగానానికి ప్రశంసాపత్రం అందుకున్నారు.



35. విశాఖపట్నం జిల్లా నుండి ఉత్తమ సేవలకు గాను శ్రీ కళ్ళేపల్లి కరుణాకరరావు, గ్రామ కార్యదర్శి, తర్లువాడ గ్రామం. ప్రశంసాపత్రం శ్రీమతి విడుదల రజని చేతుల మీరు గ అందుకున్నారు. అందుకున్నారు.



36. విజయనగరం జిల్లా సీతానగరం: ఉత్తమ కంప్యూటర్ ఆపరేటర్‌గా. సీతానగరం తాసిల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న రేగిడి ప్రవీణ్ కుమార్‌కు అవార్డు లభించింది. 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పార్వతీపురం జీజే కళాశాల మైదానంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాహాజరైన రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత చేతులుమీదుగా అవార్డును ప్రవీణ్ కుమార్ అందుకున్నారు.

# సమాజ వార్తవాహిని

## శిష్టకరణాల జెండా పండుగ సంబరాలు

37. శ్రీకాకుళం జిల్లా పారిసెల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీ డబ్బీరు కిరణ్ చందు పట్నాయక్ వివిధ కార్యక్రమాలు చేపట్టారు.




38. శ్రీ బి. ఉమాశంకర్, ఎస్. ఈ, గ్రామీణ నీటి పారుదల శాఖా, విజయనగరం, ఉప ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ మంత్రి, జిల్లా ఇన్ ఛార్జి మంత్రి శ్రీ బూడి ముత్యాలనాయుడు చేతుల మీదుగా ఉత్కృష్ట సేవా పత కాన్ని అందుకున్నారు.



39. మానవత స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్న మన గాజువాక శిష్టకరణ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు బలివాడ సత్యారావు బాసంగి తిరుపతిరావు తదితరులు



40. తూనికలు కొలతలు గాజువాక శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా మన సామాజిక వర్గానికి చెందిన సివ్వాం రాధాకృష్ణ గారు అసిస్టెంట్ కంట్రోలర్ తూనికలు కొలతల శాఖ కు ఇటీవలే బదిలీ అయి గాజువాక శాఖలో సర్వీస్ చేస్తున్నారు. వారితో పాటు తూనికలు కొలతల ఇతర సిబ్బంది మరియు బలివాడ సత్యారావు, బాసంగి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు



*- సేకరణ - జె.వి. చంద్రబాబు, సదాశివుని లక్ష్మణ్ రావు*

## దినపత్రిక విశ్వభారత్

విశాఖపట్నంనుండి శ్రీ బలివాడ రమేష్, చీఫ్ ఎడిటర్ మరియు ఛైర్మన్ గారి ఆధ్వర్యంలో, మీ కథ, కవితలకు ఇలస్ట్రేటర్ గా ప్రముఖ కార్టూనిస్టు శ్రీ జెన్నా గారు కార్టూన్ ఎడిటర్ గా వెలువడుతున్న విశ్వభారత్ దినపత్రిక ప్రతిరోజూ చదవాలనుకునే ఆసక్తి ఉన్నవారు 'విశ్వభారత్ -విశాఖపట్నం' వాట్సాప్ గ్రూపులో చేరగలరు. ఈ పత్రిక మిగిలిన దినపత్రికలన్నిటికన్నా నాణ్యమైనదిగా జాతీయవార్తలు, అంతర్జాతీయవార్తలు, స్థానికవార్తలు విస్తృత కవరేజితో వస్తోంది. ఈ గ్రూపులో ప్రతిరోజూ విశ్వభారత్ పత్రిక పోస్టుచేయడం జరుగుతుంది. మీరు దీనిని ఫార్వార్డు కూడా చేసుకోవచ్చును. ఇది సుమారు 8 యం బి ఫైలు. కాబట్టి మీమొబైల్ లో మెమరీ తక్కువ ఉంటే చదివేసిన వెంటనే డిలీట్ చేసుకోగలరు. ప్రచురణ అయిన మీ కవితలు, రచనలు స్కీన్ షాట్ తీసుకోగలరు.


ప్రజా పాంచజన్యం
విశ్వభారత్
తెలుగు దినపత్రిక
చీఫ్ ఎడిటర్ : బలివాడ రమేష్
బలివాడ రమేష్
జీ20 కోసం ఢిల్లీ ముస్తాబు
దిగొచ్చిన బంగారం
కాలుష్య కోరల్లో ఢిల్లీ
ఏపీకి రాజధాని లేకుండా చేశారు..
అందరి బాధ్యత
అరుణాచల్, అక్సాయిచిన్ మావే..
ఇంతేగా..!!
జమ్మూ కశ్మీర్‌కు 'యూటీ' హోదా శాశ్వతం కాదు
బీజేపీ ముందస్తు ఐదాకాల సన్నాహం

అన్నీ లేటెస్టు వార్తలే ఉంటాయి.

ఉచితంగా లభించే ఈ పిడియఫ్ దినపత్రిక క్వాలిటీ ఈనాడు ని తలపిస్తుంది. లేటెస్టు వార్తలు, డిజైనింగు అందరిని ఇట్టే ఆకట్టుకుంటుంది. మీకు తప్పకుండా నచ్చుతుంది. పైగా కవులకు రచయితలకు బాగా నచ్చుతుంది. సాహితీసేవకు పెద్దపీట వేస్తుంది పత్రిక.

శ్రీ రమేష్ ప్రతిరోజూ ఈ గ్రూపులో విశ్వభారత్ ని పోస్టు చేస్తారు. వారంరోజుల దినపత్రిక కాపీలు మాత్రం గ్రూపులో ఉంటాయి. మిగిలినవి డిలీటయిపోతాయి. మీ సెల్ మెమరీకి ఇబ్బందిలేకుండానూ.

https://chat. whatsapp. com/DEDBWNkReMp4Ed0ebpCPE5

## ఆల్ ఇండియా శిష్టకరణమ్స్ అసోసియేషన్ మౌలిక చిహ్నం

బెర్హంపూర్ లో రిజిస్టర్ అయిన ఒరిజినల్ అసోసియేషన్ ను రెగ్ నెం. 2/1947తో పునరుద్ధరించిన తర్వాత విశాఖపట్నంలో రిజిస్టర్ అయిన ఆలిండియా శిష్టకరనామ్స్ అసోసియేషన్ ఒరిజినల్ లోగో ఇది. లోగోలో బెర్హంపూర్ స్థానంలో విశాఖపట్నం (రిజిస్టర్ అయిన ప్రదేశం) ఉంటుంది.

అలాగే, "స్ట్రెంతెన్ యూనివర్సల్ బ్రదర్ హుడ్" (లోగోలోని చివరి రెండు లైన్లు) అనే ట్యాగ్ లైన్ కూడా గుర్తించదగినది. ఇది నేటికీ మన సమాజానికి చాలా సముచితంగా అనిపిస్తుంది.

*-సదాశివుని లక్ష్మణరావు*



# కీర్తి కిరీటాలు

## సీనియర్ జర్నలిస్ట్ శ్రీ శ్రీనివాస్ పట్నాయక్ కు సన్మానం



విజయనగరం జిల్లా కేంద్రంలో విజయనగరం జిల్లా ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ 26వ జిల్లా మహాసభలు సందర్భంగా 20సం. పైగా పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు బొబ్బిలికి చెందిన సీనియర్ పాత్రికేయుడు శ్రీ పి శ్రీనివాస్ పట్నాయక్ గారిని జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో డిప్యూటీ స్పీకర్ శ్రీ కోలగట్ల వీరభద్ర స్వామి గారు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు గారు, ఎమ్మెల్సీలు శ్రీ రఘు రాజు గారు, శ్రీ పెనుమత్స సురేష్ బాబు సమక్షంలో ఘనంగా సన్మానించారు. వీరికి అభినందనలు.

## శ్రీ ఉమా మహేశ్వరావు గారికి "ప్రపంచ విశిష్ట" (గ్లోబల్ ఎక్సలెన్స్) పురస్కారం



TV2RISM, వి. సి టెక్ మరియు టాలెంట్ కంప్యూటర్స్ ఆర్.ఎ.బి గ్రూప్ ఇండియా వారు నిర్వహించిన 25వ సిల్వర్ జూబ్లి మహోత్సవ వేడుకలో సామాజిక సేవ మరియు సాంస్కృతిక రంగంలో మన్యం జిల్లా పార్వతీపురం వాస్తవ్యులైన శ్రీ బెహరా ఉమామహేశ్వరరావు గారు "ప్రపంచ విశిష్ట"(గ్లోబల్ ఎక్సలెన్స్) పురస్కారాన్ని అందుకున్నారు

## శ్రీ శ్రీకాంత్ కు కవిసార్వభౌమ బిరుదు



6-8-2023 నాడు హైదరాబాదు నగరంలోని హరి హర కళా భవన్ లో లలితకళా సమాఖ్య (సేవా సామాజిక సాంస్కృతిక సంస్థ) హైదరాబాద్ వారి స్వతంత్ర్య దినోత్సవ సువర్ణకంకణ అవార్డుల ప్రదానోత్సవం సంబరాలు కార్యక్రమంలో దక్షిణ భారతదేశం నుండి కొంత మంది ప్రముఖులను అవార్డులతో సత్కరించారు. అలాంటి గౌరవాన్నందుకున్న వారిలో మన శిష్టకరణ ప్రముఖులు, సహజకవి, సాహితీకారులు, విశాఖపట్నం వాస్తవ్యులయిన శ్రీ డబ్బీరు శ్రీకాంత్. వారిని దుశ్శాలువతో సత్కరించి, సువర్ణకంకణం తొడిగి, మూడడుగుల నిడివిగల అద్వితీయమైన జ్ఞాపికతోపాటు ప్రశంసాపత్రం ను ఆహూతుల సమక్షంలో అతిథులు అందించి, కవిసార్వభౌమ బిరుదు ప్రదానం చేసి ఘనంగా సభూతో నభవిష్యతి అన్న రీతిలో సత్కరించడం జరిగినదని తెలుపుటకు సంతోషిస్తున్నాము. వీరికి అభినందనలు.

## శ్రీ జయశంకర్ కు జాతీయ ఫోటో కాంటెస్ట్ 2023 అవార్డు

శ్రీకాకుళంకు చెందిన శిష్టకరణం యువ ఫోటోగ్రాఫర్, సాక్షి డైలీ సీనియర్ ఫోటోగ్రాఫర్ శ్రీ కుప్పిలి జయశంకర్, ఆంధ్రప్రదేశ్ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ నిర్వహించిన జాతీయ ఫోటో కాంటెస్ట్ 2023లో, అచీవ్మెంట్ అవార్డుకు ఎంపికయ్యారు. ప్రపంచ ఫోటోగ్రాఫర్ల దినోత్సవం సందర్భంగా 19-8-2023న విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ అవార్డును అందుకున్నారు.

హృదయపూర్వక అభినందనలు.



సాక్షి

సాక్షి' ఫొటోగ్రాఫర్‌కు నేషనల్ అవార్డు

వార్డు వచ్చిన ఫొటో (ఇన్‌సెట్లో) కుప్పిలి జయశంకర్

కాకుళం క్రైమ్: ఆంధ్రప్రదేశ్ ఫొటో జర్నలిస్టు అసోసి యేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ ఫొటో ంటెస్ట్–2023 సాక్షి సీనియర్ ఫొటోగ్రాఫర్ కుప్పిలి యశంకర్ అచీవ్‌మెంట్ అవార్డుకు ఎంపికైనట్లు పీజేఏ నిర్వాహకులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డును ఫొటోగ్రఫీ–డే సందర్భం గా ఈ నెల 19న విజయ వాడలో అందజేయను న్నారు.

## ఆకాశవాణి విశాఖపట్నం లో "కవి శేఖర్" ప్రసంగాలు




ఆకాశవాణి విశాఖపట్నం స్టుడియోలో మన శిష్టకరణ ప్రముఖ సాహితీవేత్త, పురప్రముఖులు అయిన శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ గారి యొక్క ప్రసంగాలు రికార్డింగ్ జరిగింది. ఉదయంపూట 6-30 కి ఆకాశవాణి విశాఖపట్నం మరియు ఎఫ్ యం స్టేషను లలో ఈ నెల 12-8-2023 (శనివారం), 14-8-2023(సోమవారం) మరియు 15-8-2023 (మంగళవారం) తేదీలలో ఉదయం 6గంటల 30 నిముషాలకు ప్రసారం అయ్యింది. ప్రసంగ విషయములు:

1. సమాజ నిర్మాణంలో సంస్కృతి పాత్ర
2. భక్తి విధానము
3. సానుకూల దృక్పథం

వీరికి అభినందనలు తెలియజేద్దాం.

## ఇండియా ఇన్ఫోలైన్ చే సన్మానం

విజయవాడ నగరంలోని మినర్వా గ్రాండ్ లో ఇండియా ఇన్ఫోలైన్ ఫైనాన్స్ లిమిటెడ్ ప్రోజెక్ట్ ఫైనాన్స్ వింగ్ వారు నిర్వహించిన ఒక కార్యక్రమంలో ప్రముఖులను సత్కరించారు. అలా సత్కరించిన, బిల్డర్, బిజేపి యన్.టి.ఆర్ జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షులు శ్రీ బలివాడ శివకుమార్ పట్నాయక్ ఫైనాన్సు సంస్థ ఐ.ఐ.యఫ్.యల్ వారి ద్వారా సత్కారం అందుకున్నందుకు అభినందనలు.

## ట్రేడ్ యూనియన్ ఇండస్ట్రియల్ రిలేషన్స్ అంశంపైఉపన్యాసం



ప్రతిష్ఠాత్మక విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కార్మికసంఘం ప్రధానకార్యదర్శి AITUC నాయకులు శ్రీ దశమంతరావు (దశమంత్రి) ఆదినారాయణ గారు 20-8-2023 నాడు ఆంధ్రాయూనివర్శిటీ, కామర్స్ మేనేజ్ మెంట్ డిపార్టుమెంటు వారి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయి ట్రేడ్ యూనియన్ ఇండస్ట్రియల్ రిలేషన్స్ అంశంపై ఉపన్యసించారు. వీరికి అభినందనలు.

## దివాకర్ గారికి డాక్టరేట్



సామాజిక సేవ రంగంలో శ్రీ దుగ్గివలస దివాకర్ గారికి ఆసియా ఇంటర్ నేషనల్ కల్చర్ రిసెర్చ్ యూనివర్సిటీ ద్వారా "డాక్టరేట్ " బిరుదును ప్రకటించారు.

*(అనువాదం: జె విజయ కుమారి)*

# కీర్తి కిరీటాలు

## జిల్లా యూత్ ఫెస్టివల్ పాటల పోటీల్లో విజయం



18/8 న ఏ. పి. డిపార్ట్మెంట్ అఫ్ యూత్ సర్వీసెస్ వారు జరిపిన జిల్లా యూత్ ఫెస్టివల్ 2023-24 భాగంగా జరిగిన డిస్ట్రిక్ట్ సింగింగ్ కాంపిటీషన్స్ లో చి. డబ్బీరు హర్షవర్ధిని D/o శ్రీ డబ్బీరు సత్యప్రసాద్, వైజాగ్ సెకండ్ ప్రైజ్ సాధించింది. విశాఖపట్నం కలెక్టర్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు.

చి. హర్షవర్ధిని కి అభినందనలు.

## గ్రూప్-1 సర్వీసెస్ లో పోలుమహంతి సోదరుల అద్భుత విజయం



శ్రీ పోలుమహంతి ఉమా మహేశ్వరరావు గారి కుమారుడు చి. పోలుమహంతి మనోజ్(పి. వి. ఎస్. మనోజ్) ఎ. పి. పి. ఎస్. సి. గ్రూప్-1సర్వీసెస్ పరీక్షలో అడ్మినిస్ట్రేట్ ఆఫీసర్ (జిల్లా వైద్య మరియు ఆరోగ్య విభాగం) గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా చి. మనోజ్ గారిని "లేఖ"అభినందిస్తున్నది.

మనోజ్ గారి సోదరుడు, శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు గారి రెండవ కుమారుడైన చి. పోలుమహంతి రాజేష్ గారు (పి. వి. ఎస్. రాజేష్) ఎ.పి.పి.ఎస్.సి. గ్రూప్ -1సర్వీస్ పరీక్షలో జిల్లా అగ్నిమాపకదళ ఆఫీసర్ గా ఎంపికయ్యారు.

వీరిరువురు వారి కుటుంబానికే కాదు శిష్టకరణ సంఘానికి సాధించిన అద్భుతమైన మరియు గొప్పవిజయం. ఈ విజయం యువతరానికి గ్రూప్ -1 మరియు యు.పి.ఎస్.సి. సేవలను లక్ష్యంగా చేసుకునేలా ప్రేరేపిస్తుందని ఆశిస్తూ "లేఖ" వీరిరువురికీ మరియు వారిని కన్న గొప్ప తల్లిదండ్రులకు అభినందిస్తున్నది.

*(అనువాదం: జె విజయ కుమారి)*

## 16 తిరస్కరణల తర్వాత విజయగాథ

బఫెలో, ఇల్లినాయిస్, పెన్సిల్వేనియా, బోస్టన్ విశ్వవిద్యాలయాలు ఆమోదించిన అమెరికాలోని డాక్టర్ శిల్పా పట్నాయక్ విజయగాథ, వృత్తిపరమైన ప్రయాణం. 16 తిరస్కరణల తర్వాత తాను ఎలా విజయం సాధించానో ఆమె ఒక ఇంటర్వ్యూలో వివరించింది.

ఈమె పి.ఎన్.వి విజయనగరం శ్రీ నందిగం వెంకట రమణ మూర్తి గారి కోడలు.

https://youtu.be/JO7TgzHNW9Y లో ఆమె ఇంటర్వ్యూ చూడండి.




## కుమారి ఐశ్వర్యకు "ది ఫిజిక్స్ డిపార్ట్మెంట్" లో ప్రధాన పాత్ర







కుమారి బలివాడ ఐశ్వర్య యు.ఎస్. లో "ద ఫిజిక్స్ డిపార్టమెంట్" చిత్రంలో ప్రధాన పాత్ర పోషించింది.

మిస్ ఐశ్వర్య, మిస్ ఆరిక వంటి విజ్ఞానవంతులు, అందమైన అమ్మాయిలను కన్న తల్లి తండ్రులు గౌరవించదగ్గవారు. శ్రీమతి బలివాడ మాధవిగారు, శ్రీ బలివాడ అనిల్ కుమార్ గారు వీరి తల్లదండ్రులు. పెద్దమ్మాయి మిస్ ఐశ్వర్య ఆస్ట్రానిమీ లో(రిసెర్చ్ ప్లానిటరీ సైన్స్ ) పి. హెచ్. డి. చేస్తున్నారు. నాసా (NASA) కోసం ఇంటర్న్ గా పనిచేస్తూ, రెండవ అమ్మాయి మిస్ ఆరిక యునైటెడ్ స్టేట్స్ లో కాలిఫోర్నియా లో నివసిస్తున్నారు. అక్కడే ఒక ఉన్నత పాఠశాలలో ఈ అమ్మాయి గౌరవ విద్యార్థిని .

శ్రీమతి బలివాడ స్వర్ణలత, స్వర్గీయ బి. కె. ఎస్. పట్నాయిక్, స్వర్గీయ బి. ఎమ్. పట్నాయిక్, మరియు శ్రీ బి. జె. పట్నాయిక్ మరియు శ్రీ మతి లక్ష్మీ పట్నాయిక్ గార్లు ఐశ్వర్య మరియు ఆరికలకు గర్వించదగ్గ గ్రాండ్ పేరెంట్స్. వీరు బిలాస్ పూర్ కి చెందిన వారు. అంతేకాదు ఈ అందమైన అమ్మాయిలు శ్రీమతి అనిత మరియు శ్రీ సుందర పట్నాయిక్ గార్ల కు మేనకోడళ్ళు. శ్రీ డి. ఎన్. మూర్తి మరియు మణి మెటర్నల్ పేరెంట్స్.

బలివాడ మాధవిగారు, బలవాడ అనిల్ కుమార్ గారు యునైటెడ్ స్టేట్స్ లో సీనియర్ పోస్ట్స్ లో వున్నారు.

దయచేసి వీక్షించండి: https://youtube. be/GZJWfTyWfbO

*(అనువాదం: జె విజయ కుమారి)*

## అంతర్జాతీయ శారీర దృఢత్వ పోటీలలో విజేత





మన కుల బంధువు సాలూరు పట్టణానికి చెందిన బర్లి రామకృష్ణ కుమారుడు బర్లి విజయ మౌళి ఈటీవల ఆగస్టు లో దుబాయ్ లో జరిగిన అంతర్జాతీయ శారీర దృఢత్వ పోటీ ల లో 66 kg ల పవర్ ప్రెస్ పురుషుల విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచారు. ఇది వరలో జూలై 2022 ఆంధ్రప్రదేశ్, నంద్యాల లో జరిగిన రాష్ట్ర స్థాయి వైట్ లిఫ్టింగ్ పోటీ ల లో 345 కేజీ ల విభాగం లో 3 వ స్థానం లో నిలిచి గెలుపొందాడు, బెంచ్ ప్రెస్ లో మొదటి స్థానం లో నిలిచి గెలుపొందాడు. అదేవిదంగా సెప్టెంబర్ 2022 లో మధ్యప్రదేశ్, ఇండోర్ లో జరిగిన జాతీయ స్థాయి వైట్ లిఫ్టింగ్ పోటీలో 360 కేజీ ల విభాగం లో మొదటి భహుమతి పొందాడు. ఇటీవల జనవరి 2023 లో ఆంధ్రప్రదేశ్, విశాఖపట్టణం స్టీల్ ప్లాంట్ లో జాతీయ స్థాయి వైట్ లిఫ్టింగ్ పోటీలో 390 కేజీ ల విభాగం లో రెండవ భహుమతి, బెంచ్ ప్రెస్ లో మొదటి స్థానం లో నిలిచి గెలుపొందాడు. అందుకు గాను స్ట్రాంగ్ మాన్ ఆఫ్ ఇండియా టైటిల్ దక్కించు కున్నాడు. అందుకు అభినందనలు తెలుపుతున్నాము. విజయ మౌళి ఫోన్ నెంబర్ : 8142525681.

# కీర్తి కిరీటాలు

## చంద్రయాన్ టీం లో మనవారు



శిష్టకరణ యువ సైంటిస్టు, 2012 సం. లో ఇస్రోలో సైంటిఫిక్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించి 2021సం. లో గెజిటెడ్ ర్యాంక్ స్థాయికి ఎదిగి బెంగళూరు ఇస్రో కార్యాలయంలో బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీ ఉరిటి. కృష్ణ (శ్రీకాకుళం జిల్లా, ఆముదాలవలస వాస్తవ్యులు కీ. శే. శ్రీమతి ఉరిటి వరలక్ష్మి, కీ. శే శ్రీ ఉరిటి సూర్యారావు మాష్టారు గార్ల మనుమడు, శ్రీమతి మీన, శ్రీ ఉరిటి గణేశ్ గార్ల జ్యేష్ఠ పుత్రుడు) గారు కూడా భారతీయులందరికీ గర్వకారణమైన చంద్రయాన్-3 ప్రాజెక్ట్ లో పాలువంచుకోవడం మనందరికీ చాలా ఆనందకరమైన విషయం. గర్వకారణం. వీరికి అభినందనలు.

## ఉమెన్ లీడర్స్ ఫోరమ్ మరియు లీడర్స్ ఆఫ్ ఇండియా అవార్డుతో శ్రీమతి సుజాత రావు కు సత్కారం



గతంలో 2020-21లో కరోనా మహమ్మారి ఉధృతంగా ఉన్నప్పుడు, మహిళా సంక్షేమ కమిటీలో తన సేవలను, అలాగే వివిధ సామాజిక, సాంస్కృతిక సంస్థల్లో తన సాటిలేని సేవలను అందించిన శ్రీమతి బలివాడ సుజాత, మహిళ కళ్యాణ్ సమితి ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ కట్ని బాధ్యతతో పాటు అనేక ఇతర సామాజిక మరియు సాంస్కృతిక సంస్థల యొక్క వివిధ స్వచ్ఛంద కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేలా చేయడం ద్వారా బహుళార్థసాధక సామాజిక సేవ యొక్క బాధ్యతను చాలా సమర్థవంతంగా నిర్వహిస్తోంది. ఈ సన్మానం అందుకున్నందుకు ఆమె భర్త శ్రీ బి. కె. బి. రావు అడిషనల్ జనరల్ మేనేజర్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ, కట్నీ ఆమె కు శుభాకాంక్షలు తెలిపారు.

## కెనడా ఆకాశవాణిలో తిరుమలరావు కవిత




కెనడా తెలుగు సంఘం వారి మైండ్ మీడియా రేడియోలో ప్రసారానికి కొత్తూరు మండలం కడుము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కుదమ తిరుమలరావు రచించిన కవిత ఎంపికైంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, స్వాతంత్ర్యపు అంశాలపై ఇటీవల అంతర్జాతీయ స్థాయిలో కవితలను ఆహ్వానించగా, తిరుమలరావు పంపిన కవిత ఎంపికైంది. కెనడా తెలుగు సంఘ సభ్యులు, భారతదేశం శాఖ నిర్వాహకులు బాలవర్ధిరాజు, పర్యవేక్షకులు ఎల్. మధుసూదనరెడ్డి, అరుణ చమర్తి ముటుకూరిలు తిరుమలరావును అభినందిస్తూ కవితాఝరి సమాచారం పంపారు. అంతర్జాలం ద్వారా ప్రసారానికి ఎంపికైన ముప్పై ఉత్తమ కవితలందు కుదమ తిరుమలరావు పంపిన "మనజాతిఎజెండా మనజాతీయజెండా" అను కవిత పెద్ద ఎత్తున ప్రశంసలు దక్కించుకుంది. మూడురోజుల పాటు ఈ కవితలు ప్రసారం కాగా, తెల్లదొరల నిరంకుశత్వ పోకడలను దుయ్యబడుతూ, పింగళి వెంకయ్య రూపొందించిన మువ్వన్నెల పతాక ఆవశ్యకతను వివరిస్తూ తిరుమలరావు తన రచన ద్వారా చాటిచెప్పారు.

## శ్రీమతి ఉమా గాంధీ కి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయిని పురస్కారం




విశాఖపట్నం వాస్తవ్యురాలు, మన శిష్టకరణ ప్రముఖ కవయిత్రి, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు గ్రహీత అయిన శ్రీమతి డా. మురహరిరావు ఉమాగాంధీ, (శ్రీ పక్కి మురళీ రమేష్ సతీమణి) గారు 5-9-2023 నాడు గౌరవ రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము గారి చేతులమీదుగా జాతీయస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయిని గా అవార్డు అందుకుంటున్నందుకు అభినందనలు తెలియజేద్దాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంనుండి ఈ అవార్డుకు ఎంపికైన ముగ్గురు ఉపాధ్యాయులలో ఈమె ఒకరు. హృదయపూర్వక అభినందనలు.

## చి. అనురాధమని కి సంగీత పోటీల్లో ప్రథమ బహుమతి




తేదీ. 16. 08. 2023 న విశాఖపట్నం జిల్లా పీఎం పాలెం లో గల సరస్వతి మ్యూజిక్ అకాడమీ 30వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా అకాడమీ విద్యార్థులకు సంగీత పోటీలు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ సంఘం అసోసియేట్ అధ్యక్షులు శ్రీ డొంకాడ అనిల్ కుమార్, శ్రీమతి వసంత దంపతుల కుమార్తె చిరంజీవి డొంకాడ అనురాధమని కి పది సంవత్సరముల లోపు పిల్లల సంగీత విభాగంలో ప్రథమ శ్రేణి బహుమతి రావడం జరిగింది.

ఈ సందర్భంగా అకాడమీ ప్రిన్సిపల్ శ్రీమతి వంతల శారద మాట్లాడుతూ చి. అనురాధమని కి ఎంతో భవిష్యత్తు ఉందని గతంలో కూడా భగవద్గీత శ్లోకాల కాంపిటీషన్లో జిల్లా స్థాయిలో ద్వితీయ శ్రేణి బహుమతి, రైమ్స్ వరల్డ్ కప్ లో రాష్ట్రస్థాయిలో తృతీయ శ్రేణి బహుమతి రావడం జరిగిందని గుర్తు చేస్తూ కొనియాడారు.

## టాటా ప్లే ప్రకటనలో చి. ఉదితా పట్నాయక్



టాటా ప్లే కోసం తెలుగు వెర్షన్ లో కమర్షియల్ యాడ్ లో నటించినందుకు చి.ఉదిత పట్నాయక్ (ఢిల్లీ-ఎన్ సీఆర్ లోని నోయిడాకు చెందిన రఘుపాత్రుని భీమారావు, రఘుపాత్రుని సుధ)కు 'లేఖ' అభినందనలు. ఆమె మంచి చైల్డ్ ఆర్టిస్ట్ మరియు నటుడు అర్జున్ రాంపాల్, కొంకణా సేన్ లతో కలిసి బాలీవుడ్ సినిమాలో నటించింది. ఆమె ప్రొఫెషనల్ డ్యాన్సర్ కూడా.

ఆమె కృషి, పట్టుదల ఫలిస్తూ, తనకు వచ్చిన ప్రతి విజయానికి ఆమె అర్హురాలు. ఆమె తన భవిష్యత్ ప్రయత్నాలన్నింటిలోనూ సంతృప్తిని పొందాలని కోరుకుందాం.

# సంపాదకీయం

## ఆగస్టు మాసం -ఒక అవలోకనం

సమస్త శిష్టకరణ బంధువులకు "లేఖ" హృదయపూర్వక నమస్సుమాంజలి.

ఆగస్ట్ నెలలో మన ప్రస్థానం చూసినట్లయితే, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మాకు వచ్చిన సమాచారం ప్రకారం 40 పైగా కార్యక్రమాల్లో మనవారు పాల్గొన్నారు. మరియు అధిక సంఖ్యలో సేవనిరతికి పట్టం కట్టే మెడల్స్ ను అందుకున్నారు. మన సంఖ్యా ప్రకారం చూస్తే ఇది ప్రాముఖ్యత కల సంఖ్య. ఆంధ్ర లో,అదే ఉత్తరాంధ్ర లో మనవారు శిష్ట కరణ ఉనికిని, ప్రాముఖ్యతను చాటుతున్నారు.

అదే విధముగా జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయిని గా అవార్డ్ తీసుకోబోతున్న డా. ఉమగాంధీ కు ప్రత్యేక అభినందనలు.

ఉపాధ్యాయుల్లో మనకు మనమే సాటి అని ఈ ఎంపిక తెలియచేస్తుంది. ఉపాధ్యాయ వృత్తి ప్రముఖముగా చేపట్టే శిష్టకరణాలకు ఇంతకంటే గర్వకారణము మరి ఏముంటుంది?

ఇకపోతే మన ప్రతిభ వివిధ రంగాల్లో, చంద్ర యాన్ వరకు విస్తరించింది. అవి మన లేఖ లో న్యూస్ మేకర్స్ లో చూడవచ్చు. చంద్రుడు వరకు వెళ్ళే టీమ్ లో మన వారు, లేకపోతే మన వారి విద్యా సంస్థ ల్లో చదివిన వారు పాలు పంచుకున్నారు. ఇది ఎంతో ముదావహం. .

ఇంకా చాలామంది ప్రతిభ తమ రంగాల్లో ప్రతిభ కనిపిస్తున్న కూడా వారి విశేషాలు మనవరకు రావట్లేదని "లేఖ" అభిప్రాయ పడుతుంది.

ముందు మనవారుని మనము గుర్తిస్తే, వారిని అభినందిస్తూ మన కులం పేరు ప్రపంచం లో అందరికి వినిపిస్తుంది. లేఖ ఒక విషయం ప్రస్తుటం చేయదలుచుకుంది ఏమిటంటే శిష్టకరణాలు లోనే వేరే వారినిపైకి రానీరు,ఐక్యత లేదు లాంటి మాటల ను దూరం చేయాలని "లేఖ"కంకణం కట్టుకుంది.

అందుకే ప్రతిభ,పురస్కారాలు, సేవా, సహాయాలు ఎటువంటి అభ్యుదయ కార్యక్రమము మనవారు ఎవరు చేసినా అది చిన్నదైన,పెద్దది అయిన, అది ఏ గ్రూప్ చేసినా,దానిని ఒడిసి పట్టి, తటస్థముగా ఉండి అందరిని సమభావం తో చూస్తూ, శిష్టకరణ ప్రపంచమంతా లేఖ ద్వారా తెలియ చేసి వారిని ఇంకా ముమ్ముందుకు నడిపించడానికి, ప్రతినపూనిన నిస్వార్థ లేఖ టీమ్.

"సర్వ శిష్టకరణ బంధు సుఖినోభవంతు "

*-జన్నుమహంతి వెంకట చంద్రబాబు. .*

*ప్రధాన సంపాదకులు*

# ముఖాముఖీ

## సమాజ సేవలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు

***బోధనలో తన ప్రావీణ్యానికి వలుమార్లు 'రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు' గెలుచుకున్న మన శిష్టకరణం ఇపుడు పదవీ విరమణ తర్వాత సమాజ కార్యక్రమాల్లో తన వంతు కృషి చేస్తున్న మన శిష్టకరణం ఎవరో తెలుసా? శ్రీ అరికెతోట చంద్రమౌళి గురించి పరిచయం అక్కర్లేదు కానీ, చేరని వాళ్ళని చేరుకోవడానికి లేఖ ప్రయత్నిస్తుంది. ఆయన్ని అన్వేషిద్దాం.***

**దయచేసి మీ విద్య మరియు కెరీర్ గురించి పంచుకోండి.**

ఎంఏ (పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్), ఎంఏ (ఇంగ్లీష్), ఎంఏ (లిట్), ఎంఈడీ, టీచర్ ట్రైనింగ్ సర్టిఫికేట్ ఇలా ఎన్నో డిగ్రీలు చదివాను. 41 ఏళ్లు టీచర్ గా పనిచేశాను. పని చేస్తూనే జిల్లా స్థాయి ప్రధాన కార్యదర్శి నుంచి రాష్ట్ర ఉపాధ్యక్షుడి వరకు నా శాఖాపరమైన సంఘాలు, యూనియన్లలో నాయకత్వ పదవులు నిర్వహించాను. ఏపీలోని పీఆర్టీయూలో యూనియన్ కార్యకలాపాల మొత్తం కాలాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక ఉపాధ్యాయులకు 35 ఏళ్లుగా నిర్విరామంగా సేవలందించాను.

జీవితంలో నా నిజమైన హీరోలు నా గురువులు. వారి నుంచి స్ఫూర్తి పొంది టీచర్ కావాలనుకున్నాను. రాష్ట్రస్థాయిలో 'ఉత్తమ ఉపాధ్యాయుడు'గా గుర్తించి గౌరవ ముఖ్యమంత్రులు శ్రీ కోట్ల విజయభాస్కర్ రెడ్డి గారు, శ్రీ నారా చంద్రబాబు గారు, శ్రీ వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు, శ్రీ కె.రోశయ్య గారు, విద్యాశాఖ మంత్రులు శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి గారు, శ్రీ దామోదర రాజ నరసింహ గారి చేతుల మీదుగా అవార్డులు అందుకున్నాను.

**మీ విజయంలో మీ ప్రేరణలు ఎవరు?**

నాకు 3 ఏళ్ల వయసులోనే నాన్న చనిపోయారు. నన్ను సన్మార్గంలో నడిచేలా చేసింది మా అమ్మ. ఆమె నా స్నేహితురాలు, మార్గదర్శి మరియు తత్వవేత్త. నేను నాయకుడిని అయినప్పటికీ నా ఉపాధ్యాయ వృత్తిని ఎప్పుడూ విస్మరించలేదు. నా సేవలో ద్వంద్వ పాత్ర పోషించి ఉపాధ్యాయుడిగా, నాయకుడిగా నాకు పేరు ప్రఖ్యాతులు సంపాదించడంలో నాకు సపోర్ట్ చేసింది కూడా నా జీవిత భాగస్వామినే. ఉపాధ్యాయుడిగా నా సర్వీసులో ఇంజనీర్లు, డాక్టర్లు, లాయర్లు, డిఫెన్స్, పోలీస్ అధికారులు, చివరకు కొందరు రాజకీయ నాయకులను కూడా తయారు చేయగలిగాను. ఇది నాకు ఎనలేని ఆనందాన్ని ఇస్తుంది. నా గురువులకు, మా అమ్మకు, నా భార్యకు నా కృతజ్ఞతలు.

**దయచేసి మీ కమ్యూనిటీ సేవల గురించి పంచుకోండి**

ఆరేళ్లు విజయనగరం జిల్లా శిష్టకరణం అసోసియేషన్ అధ్యక్షుడిగా, రెండేళ్లు జిల్లా శిష్టకరణం ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడిగా పనిచేశాను. గత నాలుగేళ్లుగా ఏపీ శిష్టకరణం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నాను.

మా విజయనగరం అసోసియేషన్ ముగ్గురు పేద అక్కాచెల్లెళ్లకు పెళ్లిళ్లు జరిపించింది. మా బృందం విజయనగరంలో పలు చోట్ల ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించింది. ప్రతి ఏటా పండుగ కు ముందు ఉద్యోగులు, పెద్దలు, నాయకుల సహకారంతో దాదాపు 100 పేద కుటుంబాలకు అన్నం పెడుతున్నాం.



ఏపీ శిష్టకరణం అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మన శిష్టకరణాలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చేందుకు మా వంతు కృషి చేస్తున్నాం. అనేక విజ్ఞప్తులు రాష్ట్ర మంత్రులకు మరియు రాష్ట్రంలోని ముఖ్యమైన వ్యక్తులకు ఇవ్వబడ్డాయి, చివరకు, మన కమ్యూనిటీ డేటాను ఎన్.సి.బి.సిలో చేర్చడానికి కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖకు రాష్ట్ర ప్రభుత్వం నుండి సిఫార్సు లేఖ అందింది.

| | | |
|---|---|---|
| **తండ్రి** | : | స్వర్గీయ సూర్య ప్రకాశరావు |
| **తల్లి** | : | స్వర్గీయ గంగాపార్వతమ్మ |
| **ధర్మపత్ని;** | : | శ్రీమతి విజయలక్ష్మి |
| **పుత్రులు** | : | నవీన్ కుమార్ ( సాఫ్ట్ వేర్ & హార్డ్వేర్ సెంటర్)<br>కే.శే ప్రవీణ్ కుమార్. సాఫ్ట్ వేర్ ఇంజనీర్ |
| **స్వస్థలం** | : | మరుపల్లి, విజయనగరం జిల్లా |

**మన కమ్యూనిటీ సభ్యులకు ఏదైనా సందేశం.**

మన కమ్యూనిటీలో అసంతృప్తికరమైన మరియు అనారోగ్యకరమైన వాతావరణం కోసం నేను చాలా గందరగోళ మూడ్ లో ఉన్నాను. కానీ మన మధ్య ఐక్యత ద్వారా అందరూ ఒక్కటవుతారని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను. రాజకీయ నాయకులు, రాజకీయ పార్టీలతో సహా ఇతరులను విమర్శించవద్దని మా కమ్యూనిటీ ప్రజలకు నా హృదయపూర్వక మరియు వినయపూర్వక విన్నపం. మన సమాజానికి నిజాయితీగా మరియు విశ్వసనీయంగా ఉండటానికి ప్రయత్నించండి.

**దయచేసి లేఖపై మీ వ్యాఖ్యలు**

ప్రతినెలా సకాలంలో లేఖ తయారీకి విలువైన సేవలను, విలువైన సమయాన్ని అందించిన లేఖా బృంద సభ్యులను నేను అభినందిస్తున్నాను. లేఖ మన సమాజంలోని అణగారిన ప్రజల గురించి మరింత నివేదన చేయాల్సిన అవసరం ఉంది.

***అత్యంత కోరుకున్న విషయాలను సాధించడానికి నిబద్ధత ఉన్న వ్యక్తికి, అతన్ని బలోపేతం చేయడానికి ఖచ్చితంగా మన సమాజం నుండి మద్దతు అవసరం. మన సమాజానికి మేలు చేసే తన ప్రయత్నాల్లో ఆయన విజయం సాధించాలని లేఖ ఆకాంక్షిస్తుంది.***

*- ముఖాముఖీ - రవి కరకవలస*

*- సంకలనం - మంత్రి నర్సింహారావు*

# బహిరంగ వేదిక

## కవులుగా శిష్టకరణములు – మూడవ భాగం

క్రిందటి నెల కి కొనసాగింపు.

ఈ నెలలో 18 కవుల పేర్లు, వారి కవితలు చూద్దాము. మిగితా కవులు అక్టోబర్ సంచిక లో ఇవ్వడం జరుగుతుంది.

*- జె వి చంద్రబాబు*

19)శ్రీ బెహరా సీతారామయ్య, పోలాకి, 1876సం,, వీరి రచనలు. 1. సీతారామ శతకము, 2. మళ్ళేశ్వరుని ఏకాంత సేవ.

20) శ్రీ బెహరా అనంతరాయ్య, తులగాం, 1898సం,, వీరి. రచనలు. 1. రామస్తవరాజము, 2. పారిజాతాపహరణము( వీధి నాటకం).

21). శ్రీ బెహరా రామమూర్తి, ఇచ్ఛాపురం, 1898సం,, వీరి రచనలు. 1 రెడ్ల చరిత్ర.

22) శ్రీ బెహరా సుర్యనారాయణ, తులగాం, 1921సం,, వీరి రచనలు,. 1. శ్రీ వేంకటేశ్వర శతకము, 2. వింశతి రత్నావళి.

23) శ్రీ మణిపాత్రుని సీతారామ కవి, కోటబొమ్మాళి, 1870సం,, వీరి రచనలు. 1. సీతారామ శతకము.

24) శ్రీ మణిపాత్రుని భాస్కర కవి, లొద్దభద్ర, 1898సం,, వీరి. రచనలు. 1. భూలోక వైకుంఠము, 2. హరిహర శతకము, 3. హర శతకము.

25) శ్రీ రఘుపాత్రుని మంగయ్య సిద్ధాంతి, కోటబొమ్మాళి, 1870సం,, వీరి రచనలు 1. రామాయణ కీర్తనలు, 2. మంగయ్య వ్యాకరణము.

26) శ్రీ భీమారావు పాత్రుడు, కోటబొమ్మాళి, 1900సం,, వీరి రచనలు. 1. పురోహిత దర్పణము.

27) శ్రీ డబ్బీరు రామయ్య, యారబాడు, 1872సం,, వీరి రచనలు. 1. రంగనాయక శతకము.

28) శ్రీ రఘుపాత్ర చిన్న తమ్మయ్య, యారబాడు, 1900సం,, వీరి రచనలు. 1. సీతాకళ్యాన పదము.

29) శ్రీ రఘుపాత్ర రాధాకృష్ణ కవి, కోటబొమ్మాళి, 1900సం,, వీరి రచనలు. 1. రామలింగేశ్వర శతకము.

30) శ్రీ మునగవలస తాండవ కృష్ణమాచార్యులు, మునగవలస, 1896సం,, వీరి రచనలు. 1. నారాయణ శతకము.

31) శ్రీ కుప్పిలి కృష్ణమూర్తి కవి, ఎక్సైజ్ ఇనస్పక్టర్, విజయనగరం, 1898, వీరి రచనలు. 1. కాదంబరి, 2. శ్రీ ఉత్కళ విప్ర వంశ ప్రదీపిక.

32) శ్రీ వేంకట సూర్యనారాయణ, శ్రీకాకుళం, 1923సం,,. వీరి రచనలు. 1. సాముద్రికము, 2. నల చరిత్ర.

33) శ్రీ కొర్లాం బుచ్చి పాత్రుడు, సారవకోట, 1900సం,, వీరి రచనలు. 1. రామచంద్ర శతకము, 2. రామ పంచచామర పన్నములు.

(ఈ అంశం వచ్చే నెలలో కొనసాగుతుంది)

*గుంపస్వామి కరకవలస*
*విశ్రాంత సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు*
*విజయనగరం.*

## శిష్టకరణాలకి ఆత్మగౌరవం ఎక్కువ? అదిలేక పొతే జీవించ లేమా?

అవును జీవించలెమనే చెప్పలి. ఎందుకంటే ఇది మనలో జీర్ణించుకుపోయే సహజమైన గుణం.

చరిత్ర, చింపేస్తే చిరిగే పేజీలు కావు. మన ఆత్మ గౌరవం బ్రతకాలి అంటే ఇంకొకరి క్రింద బానిసలు కారాదు. మన తెలివి తేటలను ఉత్తి పుణ్యంగా వాడుకొని సింహాసనం అధిష్టిస్తున్న నాయకులు, ప్రతి పాలక వ్యవహారాలలో మనపై ఆధారపడుతున్నారు!! మంత్రాంగం మనదే! కానీ ఫలితాలు, పేరు ప్రఖ్యాతులు వాళ్ళవి. శ్రీ కృష్ణ దేవరాయాల కొలువులోకూడా మన వాళ్ళు మొత్తం పరోక్ష పాలన యంత్రాంగం చూసే వారట! ఇప్పటి ఉత్కళాంధ్ర ప్రాంతాల రాజ్యాల్లో ప్రతీ కొలువులో కూడా మన వాళ్ళ ఉనికి, ఉన్నట్టు ఆధారాలు ఉన్నాయి. మన వాళ్లు ఆత్మ గౌరవానికి ప్రతీక! గోల్కొండ నవాబులకు దిశా నిర్దేశం చేసి, ఆర్థిక, అంగబలాలను పెంచడానికి ప్రవీణ్యం సంపాదించి, ముస్లిం రాజ్యంలో కూడా లౌక్యం గా దేవాలయాలను నిర్మించి, గోల్కొండ నవాబులకు భక్తి భావన నింపి అధ్యాత్మికతకు మారుపేర్లు అని, కొండవలస చలపతి రావు గారి సంపూర్ణ శిష్టకరణ చరిత్ర లో వ్రాసి వుంది. ఇక్కడే ఒక్క గొప్ప విషయం ఉంది. అది చరిత్ర మరుగున పడింది. నిజామ్ నవాబులు దీర్ఘ ప్రయోజనాలు కోరేవారు. తెలంగాణలో అప్పటి హైదరాబాద్ సంస్థానం, అటు కర్ణాటక, ఇటు మహారాష్ట్ర వరకు వ్యాపించి ఉండేది. అయితే ముస్లిం జనాభా అప్పట్లో కూడా హిందూ జనాభా కంటే తక్కువే! గ్రామాల లో పాలన వ్యవహారాలు చూసే విషయంలో పోలీస్ పటేళ్ల రాచరిక నియంత్రుత్వ పాలన ఉండేది. మెజారిటీ హిందువులు నోరు మెదవకున్న కూడా ఆ పటేళ్ల కు సహకరించే వారు కాదట! ఆ దశలో గ్రామ శిస్తూ రాక గోల్కొండ ఖజానా బోసి పోయేదట! ఈ దశలో సైనిక పాలన చేస్తున్న మన వాళ్ళని చూసి ఒక విషయం రాజు గారి చెవిలో చెప్పారట! ఒక రోజు గ్రామీణ వ్యవస్థ లోటు పాట్లపై మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి మంత్రులను సలహ అడిగితే, “అయ్యా, ప్రభువు గారు మీ రాజముద్ర సరిగ్గా గంట సేపు నాకు ఇవ్వండి. గంట తరువాత మీకు ఇచ్చేస్తా” అని మన వాళ్ళలో ఒకరు అన్నారట. అప్పటికే తెలివికల గ్రామ కరణాలు లిస్ట్ సేకరించి, చేతికి ఒక దస్తా వేజు ఇచ్చారు అట! అప్పటి రాజు మన వాళ్ళు మీద ఉన్న నమ్మకంతో రాజముద్ర ఇచ్చారట. గంట లో కొన్ని వేల రాజముద్రలు వేసేశారట. అలా ప్రతీ రాజ్యంలో సంస్కరణలకు మారు పేరు మన వాళ్ళు. ముందు గ్రామాధికారులుగా చేరి అంచెలంచెలుగా ఎదిగి. తహసీల్దారులుగా రెవిన్యూ డిపార్ట్మెంట్ లో ఎనలేని కీర్తి సంపాదించారు. మన పూర్వీకులు చూడండి ప్రతీ కుటుంబం లో రెవిన్యూ డిపార్ట్మెంట్ లో ఉద్యోగాలు చేయడానికి ఇదే కారణం కాని ఎక్కడ ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టలేదు. శిష్టకరణాలపై నేను ఎన్నో అధ్యయనాలు చేసిన కొద్ది, ఎన్నో చారిత్రక వాస్తవాలు తెలుస్తున్నాయి. పట్నాయక్, పాత్రో, మహంతి లాంటి బిరుదులు, వీళ్ళు రాజ్యానికి చేసిన సేవల వలన ప్రభువులు ఇవ్వడమే కాదు. వాళ్లు ఊళ్ళల్లో ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేశారు. ఆ రాజ్యం ఆత్మ గౌరవాన్ని పెంచిన ఘనత కూడా మన వాళ్ళదే!!

ఆత్మగౌరవం అంటే ఏమిటి?

మానసిక శాస్త్రంలో, స్వీయ-గౌరవం అనే పదం తో. ఇది వచ్చింది. ఎవరికి తలవంచకుండా నిలబడడ మే అసలైన ఆత్మ గౌరవం!! దాని వల్ల వ్యక్తిగత విలువ కూడా పెరుగుతుంది. ఇంకో మాటలో చెప్పాలంటే శిష్టకరణాలది ఆశించే గుణం కాదు శాశించే గుణం!! దానివల్లే ఆత్మగౌరవం తరచుగా ఒక వ్యక్తిత్వ లక్షణంగా చూడబడుతుంది, అంటే ఇది స్థిరంగా, నిరంతరంగా ఉంటుంది. ఆత్మగౌరవం మీ స్వంత రూపాన్ని, నమ్మకాలు, భావోద్వేగాలు, ప్రవర్తనల యొక్క అంచనా వంటి, మీ గురించి విభిన్నమైన నమ్మకాలను కలిగి ఉంటుందనడం లో సందేహం లేదు!!

స్వీయ-విలువ ఎందుకు ముఖ్యమైనది అంటే మీకు జీవితంలో ప్రేరణ నింపుతుంది. అందుకే ఇప్పటికి ఇది మెండుగా, మన నరనరాలు జీర్ణించుకు పోవడం వల్ల, అది చంపుకోలేక ప్రస్తుత రోజుల్లో కూడా ఎవరైనా పేదవారు ఉంటె ఈ విధమైన సహాయం చేస్తాం రండి అంటే, కొంచెం వెనుకకు తగ్గి ఒక వేల వచ్చినా ఫోటోలకి పబ్లిక్ లో కనబడకూడదు అని వెనకడుగు వేస్తారు. దీనినే ఆత్మ గౌరవం అంటారు. ఇది అందరికి రాదు.

అది భగవంతుడు మనకు ఇచ్చేగొప్ప వరంగా భావించి, ప్రతీ ఒక్కరు ఆత్మ గౌరవాన్ని కలిగి ఉండాలి !!

*- బలివాడ హరిబాబు*

# బహిరంగ వేదిక

## ఒక సీనియర్ శిష్టకరణం అంతరంగం

శిష్ట కరణగా నేనుండి శిష్టకరణాలకి సేవ చేద్దామనుకున్నాను. నాకవకాశం లేక ఎన్నో సమస్యల వలన ఏమీ చేయలేకపోతున్నాను. సంవత్సరానికి అవకాశముంటే వనభోజన కార్యక్రమం, మీటింగులు జరిపాను. ఆ మీటింగు ఖర్చు కూడా ఒకరిద్దరు దాతలు ముందుకొస్తే జరిగేవి. జనంకి ఏమీ చేయలేకపోయాను.

కనీసం 5 నుండి 10 మందివరకైనా మనవాళ్ళు సివిల్స్ లో ఓబిసి వస్తే సెలక్టు అవుతారు. కదా. మన జీవిత కాలంలో ఒక్కరు మాత్రమే కనిపిస్తున్నారు. అందరూ డవెలన్ గ్రూపు వస్తే డైరక్టు గ్రూపు-1 మన జాతి వాళ్ళకు వస్తుంది కదా అనే ఆశతో స్టేట్ నుండి పోలమహంతి ఉమామహేశ్వర రావు గారు ఆలిండియా నుండి డి. వి. కృష్ణారావు గారు తదితరులు నేలకువేలు ఖర్చు చేసి ఢిల్లీ, హైదరాబాదు, విజయవాడ వెళ్ళుతున్నారు. అందరినీ అభ్యర్థిస్తున్నారు.

మనకోసం ఇలా చేస్తున్నవాళ్ళకు. నేనేమైన చేయూతనిచ్చానా లేదు. పైగా అందరి దగ్గరకూ చందాలకి వెళుతున్నారనే కామెంట్, 2, 3 మంది చదాలిస్తే ఈయవచ్చును. నిజానిజాలు నాకు తెలియవు. నేను నాలాంటి వాళ్ళు ఎందరో ఓబిసి మా కోసమే కదా ఖర్చుల కుంచండని అనలేదు. అలాగని ఉద్యోగాలిప్పిస్తున్నామంటే అదీ లేదు. మన జీవితంలో ఒకరికైనా ఉపాధి కల్పించి, ఒకరి జీవితాన్నయినా బాగు చేసానంటే అదీ లేదు. కానీ శ్రీ మునగవల్స మోహనరావు గారి అధ్వర్యంలో నెలకు రూ. 25/-లు పెన్షను కొందరికిచ్చేవారు. దానికి కూడా వేరే గ్రూపుదని, వాళ్ళ పికినిక్లకి అడ్డంకులు వేరే నాయకులు పెట్టి సంఘాన్ని మూయించారు. 4 సం||ల తర్వాత నాకు భాద్యతలప్పగిస్తే రూ. 50/-లు నెల పెన్షన్లు ఇచ్చేవాళ్ళం. పిల్లలు పెద్దయ్యారు. డైలీవేజికి పనిచేస్తున్నారు. వాళ్ళకి పెళ్ళి చేయాలని ఆ రూ. 50/-లు తీసుకోవడానికి వచ్చేవారు కాదు. సంక్రాంతి ముందు సామాన్లు కిట్ రూ. 150/-లు దాతల సహాయంతో అందిస్తే, బియ్యం బాగు లేవనో, నూనె బాగులేదనో అనేవారు. మనకు బి. సి. వచ్చే కొత్తలో బి. సి. సర్టిఫికేట్ కావాలంటే ముందు సంఘం సర్టిఫికేట్ ఉండాలంటే 3 రోజులలో అవసరమనుకుంటే, గర్భాం ప్రసాద్, నేను అన్ని ఏరియాలకు వెళ్ళి 3 రోజులలో 300 సర్టిఫికేట్లు ఇచ్చాం. పేపరు వర్కు సలహాలు కె. ఎస్. పి. పట్నాయక్ గారు నెల మీటింగులు, సలహాలుకి డి. వి. రమణమూర్తి గారు, హరిబాబు, నేను ప్రతిరోజూ గంట మాట్లాడుకొని సంగ అభివృద్ధి ఎలా అనేది ప్లాన్ చేసుకొని. సంఘంతో ఇంప్లిమెంటు చేసుకొనే వాళ్ళం.

ఎన్ని చేసినా, నిరంతరం జనంతో కలిసి, మెలసి ఉన్నా అనుకున్నంత గుర్తింపు మాకుండేది కాదు. మా సంఘాన్ని వేరే గ్రూపు క్రింద చూసేవాళ్ళు సంఘ నాయకులు. మా కమిటీలో ఇదే చర్చ వచ్చినపుడు, పని చేయని వాడికి గ్రూపులు ప్రస్తావన వస్తాది. మనకెందుకు గ్రూపులుండాలి. ఎవరైనా మనల్ని ఫాలో అవక తప్పదనేవాడిని. మన పని మనది. ఎవరూ మనకి చెప్పే స్తాయి లేదంటే, మావాళ్ళలోనే కొందరికి కోపం వచ్చింది. అలాగే సంఘ నాయకుల్ని విమర్శించేవారు. అతని తల్లి, తండ్రులను చూడలేదనో, వారసత్వ ఉద్యోగం కోసం తండ్రి చనిపోతే బాగుండుననే ఉద్దేశ్యం ఉన్న వాడనో, తండ్రి చావుకు కారణం వీడేననో, రక్త సంబంధీకుల కష్టాలను పట్టించుకోడనో, నాకు ఎక్కువమందితో సంబంధాలుంటాయి. కాబట్టి నాతో చెపుతారు కాని ఇంకొక నాయకుడి దగ్గర నా గురించి ఏమి చెపుతున్నారో నాకేం తెలుసు. నా దగ్గర అనరు కదా నాయకుడనే సరికి ఒంట్లో ఉన్న మచ్చలన్నీ కన్పిస్తాయి. ప్రచారమూ చేస్తారు.

ఇలా ఎన్నో విమర్శలు ఎదుర్కొన్న సంఘ నాయకుడు మీటింగుకు ఎవరైనా వాడి చుట్టాలు వస్తారా. మావాడు సంఘంలో నాయకుడని చెపుతారా? పైగా వాడిని సంఘంలో పదవీయడం గానీ, గ్రూపులో చేర్చడం గానీ చేస్తే వాడనే మాటలు ఏంటంటే, నేను సంకుచిత మనస్థత్వం కలవాడ్ని కాదు. నాది జాతీయవాదం, కుల సంఘాలంటే నాకిష్టముండదు. నీతో మంచి సంబంధాలున్నాయి. కాబట్టి చెపుతున్నాననే సంఘంలోకి పిలవకు అని అంటాడు. గ్రూపులో చేర్చితే దెబ్బలాట కోసం వచ్చే వాళ్ళూ ఉన్నారు. ఈ నేపథ్యంలో జాతినుద్ధరిస్తానని, అందరికీ ఏదో చేద్దామని సంఘం ఏర్పడిన కొత్తలో అంటే ఆ విషయాన్ని గుర్తించిన వారూ, మనల్ని ఫాలో అయినవారు. తక్కువే.

ఎన్ని చేసినా, ఎంత కష్టపడినా విమర్శలే తప్ప, గుర్తింపు లేదు. కారణం వాడికి నీవు చేసినది కనిపించకపోవడమే. అప్పుడే నిర్ణయం తీసుకున్నాను. ఏ ఖర్చు లేని ఎటూ తిరగకున్నా ఉన్న వివాహ సమాచారం అవసరం ఉన్న వాళ్ళకి వాట్సాప్ ద్వారా ఉచితంగా అందివ్వడం, అలాగే స్వయం ఉపాధి పథకం, వాళ్ళు ఎవరికీ చేతులు చాపకుండా, తిరిగి ఎవరికైనా, సహాయం చేసేటట్లు ఉంటున్నారు. కూడా. దీనికి ఆర్థికంగా మనవాళ్ళే సహాయం చేస్తున్నారు. నేను అందరికీ అభ్యర్థించేదొకటే, నీవు దేవుడి హుండీలో డబ్బులు వేస్తే, దేవుడు నిన్ను చూడొచ్చు. కానీ డబ్బు ఖర్చు చేసిన నాడు మాత్రం, మనకు సహాయం అందదు. ఇంకెవరికో అందుతుంది. నేను చేసే కార్యక్రమంకి నాకు తెలియని వారెందరో సహాయం చేస్తున్నారు. వారికి ధన్యవాదములు. అలాగే ఇచ్చినవారి వివరములతో బేలన్సు షీటు ప్రతీ నెలా 2, 3 సార్లు వాట్సాప్ పబ్లిష్ చేస్తాను. అది చూస్తే మీకే తెలుస్తుంది. అందుకే నేనీ కార్యక్రమం చేపట్టాను. కష్టం లేని, ఖర్చు లేని, ఎందరికో ఆమోదయోగ్యమైన గుర్తింపుగల సంఘంగా ఉంది. విమర్శకు గురి కాని, చిత్త శుద్ధి ఇందులో డబ్బులు సంపాదించుకోవచ్చుననే ఆలోచన లేకుంటే చాలు. అందుకే ఈ సంఘ కార్యక్రమం అంగీకరించిన వారు మీ ప్రాంత సంఘం ఇచ్చే కార్యక్రమం చేస్తూ ఆ సంఘంలో ఉంటూ నిజాయితీగా ఈ సంఘ కార్యక్రమం చేయాలనేకుంటే సంఘంలో సభ్యులుగా చేరమని అభ్యర్థిస్తున్నాను. ప్రాంతీయ సంఘాలలో నాయకత్వం వహించినపుడు కొంత ఖర్చు చేసినా, గుర్తింపు తక్కువనే చెప్పాలి. అందుకే నేను ఎ. ఐ. ఎస్. కె. వెల్ఫేర్ & మ్యారేజ్ బ్యూరోని ఎంచుకొని పని చేస్తున్నాను.

సదా మీ ఆదరాభిమానములతో. .

*బలివాడ అప్పలనర్సయ్య, ప్రెసిడెంట్*
*ఎ. ఐ. ఎస్. టి. మ్యారేజ్ బ్యూరో*
*& విశాఖ శిష్టకరణ సేవాసంఘం*
*సెల్ నెం. 6300936700 / 08922-353476*

## విజయానికి వయసు అడ్డంకి కాదు

సామాజిక భద్రతపై జీవిస్తున్న వృద్ధుడిని ఊహించుకోండి. అతను ఒక చిన్న ఇంట్లో నివసించాడు మరియు పాడైపోయిన కారులో తిరిగేవాడు. 65 సంవత్సరాల వయస్సులో, అతను తన జీవితాన్ని మార్చుకోవాలని నిర్ణయించుకున్నాడు - మరియు అతను ఏమి అందించాలనుకుంటున్నాడో ఆలోచించి, అతను తన చికెన్ రెసిపీతో వెళ్ళాడు. అతని స్నేహితులు మరియు కుటుంబ సభ్యులు చాలా మంది అతని వంటను అభినందించేవారు మరియు దానితో అతను తన జీవితాన్ని మార్చుకోవాలని నిర్ణయించుకున్నాడు.

అతను తన చికెన్ తయారు చేసే విధానాన్ని విక్రయించడానికి ప్రయత్నిస్తూ యునైటెడ్ స్టేట్స్ అంతటా పర్యటించాడు. తక్కువ శాతం విక్రయాలకు అర్హత ఉన్నంత వరకు రెసిపీని ఉచితంగా అందజేస్తానని రెస్టారెంట్ యజమానులకు చెప్పాడు. దురదృష్టవశాత్తు, అతను 1,000 మంది రెస్టారెంట్ యజమానుల నుండి "నో" విన్నాడు. ముఖ్యంగా, అతను వదులుకోలేదు. తన రెసిపిలో ఏదో ప్రత్యేకత ఉందని అతనికి తెలుసు, చివరకు “అవును” అని విన్నాడు.

అయితే, మీకు మిగిలినవి తెలుసు - KFC (కెంటుకీ ఫ్రైడ్ చికెన్) పుట్టింది మరియు ఇప్పటి వరకు అత్యంత విజయవంతమైన వ్యాపారాలలో ఒకటిగా మిగిలిపోయింది. ఆయన ఎవరో కాదు. హార్లాండ్ సాండర్స్. వయస్సు కేవలం ఒక సంఖ్య అని చెప్పడానికి ఇది ఒక గొప్ప ఉదాహరణ.

***పంచ్‌లైన్: ఎప్పుడూ వదిలేయవద్దు. మీరు ఇష్టపడే మరియు కోరుకున్నది ప్రారంభించడానికి ఆలస్యం అనేది ఎప్పుడూ ఉండదు.***

*- మంత్రి నరసింహ రావు*



# ఆలంబన క్షేత్రం

## నాగేశ్వరరావుకు ఆర్థిక సాయం



త కొద్ది రోజుల గా కిడ్నీ సమస్యతో బాధపడుతున్న శ్రీ ఎం వి నాగేశ్వరరావు పట్నాయక్ ని దాతలు ముందుకు వచ్చి ఉదారంగా ఆదుకోవాలని జీవీఎంసీ 88 వ వార్డు వెదుళ్లనరవ దరి కొత్తూరు కి చెందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రశిష్టకరణ సంఘం ఉపాధ్యాయ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రదస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం జాయింట్ సెక్రటరీ శ్రీ శేఖర్ మంత్రి శ్రీనివాస్ పట్నాయక్ పిలుపునిచ్చారు. విశాఖ లో ఓమి ఆర్కేలో కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న నాగేశ్వరరావు పట్నాయక్కనీసం వుండడానికి ఇల్లు కూడా లేదని ఇద్దరు పిల్లలతోదుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారు అని ఆయన ఆవేదనను వ్యక్తం చేశారు. శేఖర్ మంత్రి శ్రీనివాస్పట్నాయక్, హేమలత 5,116 రూపాయలు, ప్రభాకుల మారుతి కుమార్ 5,000 వేల రూపాయలు, గొల్లపల్లి శ్రీ నివాసరావు, 2,000 రూపాయలు, అల్లువడా నగేష్, 2,000 రూపాయలు, నరాపిన్ని అప్పలరాజు 1,000 రూపాయలు, మొత్తం కలిపి 15,116 ఓమి ఆర్కేహాస్పిటల్ కి వెళ్లి శేఖర్ మంత్రి శ్రీనివాస్ పట్నాయక్ అందచేయారు. ఈ కార్యక్రమంలో మానపురం సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర యూనివర్సిటీ లో మొక్కల వితరణ





ఆగష్టు 9వ తేది ఆంధ్ర యూనివర్సిటీ లో శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆంధ్ర యూనివర్సిటీ, రెక్టర్, శ్రీమతి సమత గారు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్, ఏయూ, డాక్టర్ ఎస్, హరనాథ్ గారు, ప్రిన్సిపాల్ గారు ఒక రెండు నెలలు క్రితం మొక్కలు ఆంధ్ర యూనివర్సిటీ లో నాటమని కోరడం జరిగింది. వారి అభ్యర్ధన మేరకు వారు అడిగిన 75 మొక్కలు నిన్న ఆంధ్ర యూనివర్సిటీ ఆర్ట్ ఆఫ్ కామర్స్ దగ్గర వైస్ చాన్సలర్ శ్రీ పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి గారి సమక్షములో నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో, రిజిస్ట్రార్ శ్రీ కృష్ణ మొహన్, రెక్టర్ శ్రీమతి సమత, ఫ్రొఫెసర్, శ్రీ ఎస్, హరనాద్, వైజాగ్ డిఫెన్స్ ఆకాడమి సభ్యులు, ఎన్.జీ.వో మిత్రులు మధుబాబు తదితరుల పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంకి శ్రమదానం ఆంధ్ర యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ టీం చేయడం జరిగింది.

*– కీర్తిపట్నాయక్.*

## జన్మదిన అన్నసమారాధన



ఆంధ్రాబ్యాంకు విశ్రాంత మేనేజర్, ఆధ్యాత్మిక సేవా తత్పరులు, శ్రీ వంతరాం చంద్రమౌళి ఏకైక కుమారుడు, సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగి శ్రీ. వంతరాం దివ్య తేజ జన్మదిన సందర్భంగా, చైతన్య మానసిక వికలాంగుల ఆశ్రమం పాఠశాల ( కొత్తవలస) విద్యార్థులకు మరియు లైన్స్ క్లబ్ లో పేద వారికి మధ్యాహ్నం అన్నసమరాధన ఏర్పాట్లు చేశారు.

పాప హోమ్ సీతమ్మదారలో పిల్లలకు రాత్రి అన్న సమారాధన ఏర్పాటు చేశారు.



## హెల్పింగ్ హాండ్స్ 21 వ ఈవెంట్ ముగింపు

శ్రీకాకుళం జిల్లా, జిల్లా పరిషత్ దరి, శ్రీకామేశ్వరి కళ్యాణ మండపం వాస్తవ్యులు శ్రీ వాండ్రంగి ప్రసాద్ ఆరోగ్య ఖర్చుల నిమిత్తం శిష్టకరణ హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ ద్వారా అందిన విరాళాలు ను 27. 8. 23 న 54, 015 రూపాయలను విశాఖపట్నం లో శివాజీ పార్క్ నందు శ్రీ వాండ్రంగి ప్రసాద్ కు గ్రూప్ అడ్మిన్ శ్రీ పక్కి ఉమామహేశ్వర్ రావు అందించారు.



## బలగ స్కూల్ కి రూ. 20 వేలు విరాళం



శ్రీకాకుళం జిల్లా బలగలోని మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో వేదిక పైకప్పు నిర్మాణానికి రిటైర్డ్ ప్రొఫెసర్ దాక్టర్ ఆరికతోట కనకరాజు రూ. 20వేలు విరాళాన్ని ప్రకటించారు. పాఠశాలలో 77వ స్వాతంత్ర్య దినోత్సవానికి హాజరైన సందర్భంగా స్కూల్ బయాలజీ టీచర్ ఫ్ పున్నయ్య రచించిన స్వాతంత్ర్య సమరంలో విజ్ఞాన శాస్త్రం పుస్త కాన్ని ఈ సంధర్భంగా విడుదల చేశారు. అనంతరం వివిధ పోటీ ల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

## శిష్టకరణం లిఫ్టింగ్ హ్యాండ్స్ 7వ కార్యక్రమం

శిష్టకరణం లిఫ్టింగ్ హ్యాండ్స్ 7వ ఈవెంట్ విజయవంతంగా పూర్తయింది. ముచ్చెర్ల వాస్తవ్యులు శ్రీ రామేశ్వరం గారి భార్య శ్రీమతి బుధరాయవలస శారద, రొమ్ము మరియు కాలేయ క్యాన్సర్ తో బాధపడుతున్నారు.



ప్రస్తుతం ఆమె గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్యులు 5 ఇంజెక్షన్లు సూచించగా ఒక్కో ఇంజెక్షన్ ఖరీదు రూ.1,60,000/-. 42 మంది సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించి, ఫలితంగా మొత్తం రూ. 37,001/- వసూలు చేయబడింది. సర్వశ్రీ త్యాగప్రసాద్, పట్నాయక్, కె.గోపాలకృష్ణ, జి.వి.ఆర్.మూర్తి, జి.ఎల్.ఎన్.మూర్తి, కె.గోవిందరావు సమక్షంలో అప్పగింత జరిగింది. గ్రహీత బృందంలోని సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి కేవలం నలుగురు సభ్యులు మాత్రమే హాజరైనప్పటికీ విజయవంతమైంది.

*- పి.సంజుక్త ప్రసాద్*

# ఆలంబన క్షేత్రం

## 250 మందికి ఏ ఎస్ ఫౌండేషన్ తరపున అన్నదానం




ఆవిలాల శ్రీ పిల్లారేశ్వర స్వామి ఆలయమునందు పొంగలి తయారు చేసుకుని, స్వామివారికి నైవేద్యం సమర్పించి, పూజలు నిర్వహించి, రుయా హాస్పిటల్ గేట్ ముందర 250 మందికి పొంగల్, ఊరగాయ, మినరల్ వాటర్, వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అవిలాల శ్రీధర్, సుబ్బులు శెట్టి గారు, మునికృష్ణ పిళ్ళై తదితరులు పాల్గొన్నారు.


## Free Medicines

## by courier for 100 days

**SOLEN**

**PHARMACEUTICALS**

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg(Iron).
3. S-Fenac -Acelofenac 100 mg+Paracetamol 350 mg.

- Medicines are WHO-GMP Certified.
- Take your Doctor's approval.
- For Sistakaranam Families.
- Your details will be kept confidential.

**CONTACT: 8074800939**


## ప్రపంచ అవయవదాన దినోత్సవ కార్యక్రమాలు



13/8/23 ప్రపంచ అవయవదాన దినోత్సవం సందర్భంగా మదర్ తెరిసా సేవా సంఘం & బ్లడ్ డోనర్స్ క్లబ్, మరియు మదర్ తెరిసా కిడ్స్ స్కూల్ సంయుక్తంగా అయ్యన్నపేట జంక్షన్ లో ఉన్న మదర్ తెరిసా కిడ్స్ స్కూల్లో ఏర్పాటు చేసిన, స్వచ్ఛంద రక్తదాన శిబిరంకు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీ సాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత & స్వామి వివేకానంద యువజన సంఘం ఫౌండర్ అయిన డాక్టర్. ఏ. శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో మాతృభూమి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి, "ఎవరు రక్తం అడిగినా, ఏ సహాయం అడిగినా, వెంటనే నేనున్నానని, స్పందించే సంఘ సేవకులు ఇప్పలవలస గోపాల్ రావు కి మదర్ తెరిసా సేవా సంఘం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం మదర్ తెరిసా సేవా సంఘం అధ్యక్షులు & ఫౌండర్ శ్రీ త్యాడ ప్రసాద్ పట్నాయక్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా సేవా సంఘం గౌరవ అధ్యక్షులు శ్రీ త్యాడ వేణుగోపాలం, మరియు సంఘ సభ్యులు సర్వ శ్రీ శ్రీనివాస్, తనీష్, మనోజ్, సాయి మరియు అంజనీపుత్ర చిరంజీవి బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీ త్యాడ రామకృష్ణారావు గారు తదితరులు పాల్గొన్నారు.

## 108 బంగారు పూత పూసిన వెండి నాణేల విరాళం

శ్రీకాకుళంలోని పెద్ద మందిరంలో వరలక్ష్మీ వ్రతం నిర్వహించిన భక్తులకు డాక్టర్ అరికతోట కనకరాజు, డాక్టర్ ఉమ రూ.10 వేల విలువైన 108 లక్ష్మీ బంగారు పూత పూసిన వెండి నాణేలను అందజేశారు.







# సౌభ్రాతృత్వ పుట – తెలంగాణ

## శ్రీ ఆర్పీ పట్నాయక్ ని కలిసిన ఖతార్ ఆంధ్ర కళావేదిక కార్యవర్గ సభ్యులు

హైదరాబాద్ లో ఆగస్ట్ 13 న జరిగిన ఒక కార్యక్రమానికి హాజరుకావడానికి వచ్చిన ఖతార్ ఆంధ్ర కళా వేదిక అధ్యక్షులు వెంకప్ప భాగవతుల, సాంస్కృతిక కార్యదర్శి శ్రీసుధ, సినీ సంగీత దర్శకులు, నటులు, రచయిత, దర్శకులు శ్రీ ఆర్పీ పట్నాయక్ ని గౌరవపూర్వకంగా కలిసారు.

ఈ సందర్భంగా గత జూన్ నెలలో ఖతార్ లో ఆంధ్ర కళావేదిక నిర్వహించిన కార్యక్రమం లో పాల్గొన్న ఆర్పీ పట్నాయక్ ఆ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించిన తీరును గుర్తు చేసున్నారు.

ఈ సమావేశంలో షేడ్ స్టూడియో అధినేత శ్రీ దేవీప్రసాద్ బలివాడ, నటుడు, రచయిత శ్రీ బాసంగి సురేష్ పాల్గొన్నారు.



# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్

## 108 సిబ్బందికి నూతనవస్త్రాలందజేసి సన్మానం

శ్రీకాకుళం ఏడురోడ్లజంక్షన్ లో 108 సిబ్బందికి నూతన వస్త్రాలందజేసి సన్మానించిన కార్యక్రమంలో మన ఆంధ్ర ప్రదేశ్ శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావుగారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ సీనియర్ మెంబర్స్ అసోసియేషన్ శ్రీకాకుళం వారు స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిపిన ఈ కార్యక్రమంలో 108 సిబ్బందిని సన్మానిస్తూ జీవితంలో స్నేహానికి ఉన్న విలువ, గౌరవం, విశ్వాసం దేనికీలేదని, జీవితానికి స్నేహమే వెలుగునిచ్చే వెన్నెల అని జే.సి.ఐ.యస్.యమ్.ఏ అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు గారు అన్నారు.

ఈ కార్యక్రమంలో సుమారు 30 మంది 108 సిబ్బందికి కొత్తబట్టలు బహూకరించి, పూలదండలతోను, కండువాతోను సన్మానించి, రాత్రింబగళ్ళు రోగుల ప్రాణరక్షణలో తోడ్పడుతున్న 108 సిబ్బంది సేవలను శ్రీ బాడాన దేవభూషణ్ గారు కొనియాడారు. 6-8-2023న జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ ఫిజియోథెరపిస్టు డా. బగ్గాం శ్రీనివాస్ పట్నాయక్ ట్రాఫిక్ పోలీసు సిబ్బంది, 108 సిబ్బంది పాల్గొన్నారు.




## మానవతా దృష్టి తో ఉద్యోగ వినతి

శ్రీకాకుళం జిల్లా కలెక్టరు శ్రీకేశ్ బి లాత్ కర్ గారిని కలిసి 5-8-2023నాడు అకాల మరణం చెందిన PRO గా అవుట్ సోర్సింగ్ లో జిల్లా పౌర సమాచార శాఖ లో పని చేస్తున్న శ్రీ రఘుపాత్రుని రామమూర్తి గారి భార్య పిల్లలు ఆయన అకాలమరణం వలన వీధిన పడినట్లయింది కావున వారిని మానవతాదృష్టితో ఆదుకోమని మన శ్రీకాకుళంజిల్లా శిష్ట కరణ సంఘం అధ్యక్షులు శ్రీ డబ్బీరు వాసు, కోశాధికారి శ్రీ కిరణ్ కోరారు. వారి అభ్యర్ధన మేరకు శ్రీ కలెక్టర్ గారు శ్రీ ఆర్ ఆర్ మూర్తి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. వీరికి అభినందనలు తెలియజేద్దాం.



## ఆర్ ఆర్ మూర్తి కుటుంబాన్ని ఆదుకుంటాం

సమాచారశాఖ పిఆర్ఓ, శిష్ట కరణ జిల్లా సంఘం ఉపాధ్యక్షుడు ఆర్ అర్ మూర్తి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని వక్తలు హామీ వ్యక్తం చేశారు. బుధవారం సాయంత్రం స్థానిక ఎన్జీఓ హోమ్ లో శ్రీకాకుళం జిల్లా శిష్టకరణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాపసభలో రెడ్ క్రాస్ చైర్మన్ పి. జగన్మోహనరావు, సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోలుమహంతి ఉమామహేశ్వర రావు, సంఘం జిల్లా అధ్యక్షులు డబ్బీరు శ్రీనివాసరావు (వాసు), జిల్లా ప్రధాన కార్యదర్శి సదాశివుని కృష్ణ, జాతీయ కార్యదర్శి డాక్టర్ బి. శ్రీనివాస పట్నాయక్, పెదపెంకి శ్రీరామ్ కుమార్, బలివాడ శివ ప్రసాద్ తదితరులు మాట్లాడుతూ మూర్తి తన విధి నిర్వహణలో గల అంకిత భావాన్ని కొనియాడారు. సన్నిహితులతో ఆయనకు గల సత్సంబంధాలను గుర్తుచేశారు. తొలుత దివంగత మూర్తి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డబ్బీరు వెంకటరావు, మనిపాత్రుని బాబా, శాలిహుండం కృష్ణ కాంత్, నందిగాం కామేశ్వర రావు పట్నాయక్, మూర్తి కుటుంబ సభ్యులు, సన్నిహితులు, బందువులు, మిత్రులు పాల్గొన్నారు.

## విజయనగరం లో అంతర్జాతీయ యువజన దినోత్సవం

అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని శనివారం ఉదయం కె. ఎల్. పురం రితిక్ డాన్స్ స్టూడియో లో క్లబ్ వ్యవస్థాపకధ్యక్షుడు త్యాడ రామకృష్ణారావు(బాలు) నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సమాజ సేవలో యువతకు ఆదర్శంగా నిలుస్తున్న ప్రముఖ సంఘ సేవకుడు, ఎక్కువగా రక్తదానం చేస్తూ, రక్తదాన శిబిరాల నిర్వాహకులు, మదర్ థెరిసా ప్రజాసేవా సంఘం వ్యవస్థాపకధ్యక్షుడు త్యాడ ప్రసాద్ పట్నాయక్, ను క్లబ్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎ. ఎస్. ప్రకాశరావు మాస్టారు సత్కరించారు.



# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## రాజకీయాల్లో కరణాలు – ఆగష్టు 23





1. తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం పట్టణంలోని టిడిపి భవిష్యత్ గ్యారంటీ మరియు మేనిఫెస్టో ప్రధాన డిమాండ్ల కరపత్రాన్ని. శిష్టకరణ కుల బంధువుల ఇళ్లకు తిరిగి పంచిపెట్టిన పిఠాపురం మాజీ శాసనసభ్యులు ఎస్ వి ఎస్ వర్మ గారు. శిష్టకరణ రాష్ట్ర సాధికారిక సమితి కన్వీనర్ అక్కుమహంతి రాజా గారు మరియు సంఘ నాయకులు పాల్గొన్నారు.

2. 6 వవార్డు మారికవలస రాజీవ్ గృహకల్ప కాలనీ లో "గడప గడప కు మన ప్రభుత్వం" కార్యక్రమానికి మాజీ మంత్రి వర్యులు, భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవ శ్రీ. అవంతి శ్రీనివాసరావు విచ్చేసిన సందర్భంగా. మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి అభినందనలు తెలియపరిచిన ఎండాడ శిష్టకరణ సేవా సంఘం, విశాఖపట్నం అధ్యక్షులు శ్రీ కల్లేపల్లి శంకర్రావు, ఉపాధ్యక్షులు శ్రీ మానాపురం బాబురావు.

3. విశాఖ జిల్లా కిసాన్ మోర్చా ఆర్గనైజేషనల్ అప్పాయింట్ మెంట్- పదవులు ఇస్తూ 6-7-2023 నాడు ఉత్తర్వులిచ్చిన శ్రీ పి వి వి ప్రసాదరావు పట్నాయక్. విశాఖ జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులుగా పొట్నూరు వెంకట కృష్ణారావు తో పాటు మిగితా సభ్యుల కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పి. వి. వి. ప్రసాద రావు పట్నాయక్ మాట్లాడుతూ విశాఖ జిల్లా కిసాన్ మోర్చ 24 మందితో పూర్తిగా కమిటీ వేయడం జరిగిందని. విశాఖ జిల్లాలో కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో విశాఖ జిల్లాలో అన్ని మండలాల్లో బిజేపి కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు జరిగే విధంగా మేమందరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



4. విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం వెల్లంకి గ్రామం లో 76 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆజాద్ కి అమృత్ మహోత్సవం లో బాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఈ రోజు 13-8-2023 ఆదివారం నుంచి 15 -8-2023 వరకు అజాదీ కా అమృత్ మహోత్సవం లో భాగంగా గౌరవనీయులు ప్రధానమంత్రి నరేంద్ర మోధీ పిలుపుమేరకు బిజేపి విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి. వి. వి. ప్రసాదరావు పట్నాయక్, చేతులు మీదుగా జాతీయ జెండాలు పంపిణీ చేయడం జరిగింది.



5. శ్రీమతి కూరాడ పావని విశాఖపట్నం లో భారతీయ జనతా యువమోర్చ నిర్వ హించిన ఆగస్టు 14 వ తేదీ దేశ విభజన భయానక స్మారక దినం. కొవ్వొత్తుల ర్యాలీ లో పాల్గొన్నారు.



6. ఉమ్మడి కృష్ణాజిల్లా యువగళం పాదయాత్రలో, వెనుకబడిన తరగతుల కులాలకు సంబంధించి చేతివృత్తుల సదస్సు: గన్నవరం నియోజవర్గం నిడమానూరులో జరిగిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, మాజీ మంత్రివర్యులు శ్రీ కొల్లు రవీంద్ర గారు, ఎమ్మెల్సీ అనురాధ గారు, మాజీ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వర గారు, యార్లగడ్డ వెంకట్రావు గారితో వేదిక పంచుకున్న శిష్ఠకరణ సాధికార సమితి కన్వీనర్ అక్కుమహంతి రాజా.

## ఘనముగా సీతమ్మధార సంఘ వివాహ పరిచయ వేదిక

తేది 27. 08. 2023, ఆదివారం ఇసుకతోట శివాజీ పార్క్ దరి సవేరా ఫంక్షన్ హాల్లో ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమం సాయంత్రం ఐదు గంటలకు ముగిసింది. సీతమ్మధార శిష్టకరణ సంఘ ఆధ్వర్యంలో ఉచిత మెగా వివాహ పరిచయ వేదిక ఘనంగా జరిగింది. పెళ్లి చేసుకోవాలని ఉన్నా, చేసుకోలేకపోతున్నారా? 30 ఏళ్లు పైపడ్డాయి ఇంకా పెళ్లి సంబంధం కుదురుటలేదు అని బెంగపడకండి మీకోసమే ఇటువంటి వేదికలు మీ ఇంట్లో బంధువులందరినీ పిలిచి వేలల్లో ఖర్చు పెట్టి వివాహ సంబంధాలు కుదుర్చుటకు, ఎవర్ని బ్రతిమలాడక్కర్లేదు, అందుకోసమే ఇంత కష్టపడి ఈ వేదికలు చేస్తున్నాం.

ఈ రోజు నిర్వహించిన ఈ కార్యక్రమం ఎటువంటి ఎంట్రీ ఫీజు లేకుండా, ఈ వివాహ వేదిక పెళ్లిళ్ల వేదికగా చక్కని వేదిక అయింది. వచ్చిన బంధువులందరికీ ఎటువంటి అసంతృప్తి లేకుండా మీ పిల్లలకి కావలసిన సంబంధాలు, వెతుక్కోండి అంటూ ఈరోజు అక్కడికి వచ్చిన తల్లిదండ్రులు తమ పిల్లల వివరాలు నమోదు చేసి, వేదిక మీద వారి వివరాలు తెలియజేసిరి.

పెళ్లి కావలసిన అమ్మాయి/అబ్బాయిల వివరాలతో, నాలుగు గంటలకు పుస్తకావిష్కరణ, ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి ప్రముఖ నాయకులు గౌ. జీవి ఎల్ నరసింహారావు రాజ్యసభ సభ్యులు చేతులపై, విశిష్ట అతిథులుగా విచ్చేసిన శ్రీ పోలు మహంతి ఉమామహేశ్వరావు, ప్రముఖ సైంటిస్ట్ శ్రీ గణేష్ కుమార్, జీఎస్టీ ఆఫీసర్ శ్రీ అల్లిన రమేష్ కుమార్, సీతమ్మధార సంఘం అధ్యక్షులు శ్రీ G G ప్రభాకర్ దాసు, శ్రీ బలివాడ హరిబాబు, సీతమ్మధార సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ శంకర్, మరియు సీతమ్మధార శిష్టకరణ సంఘసంపూర్ణ కార్యవర్గం, శ్రీమతి కూరాడ పావని, శ్రీమతి ప్రేమ కుమారి, శ్రీ డొంకాడ అనంత ప్రసాద్, శ్రీమతి కీర్తి పట్నాయక్, పక్కి ఉమామహేశ్వరరావు, బాసూరు శ్రీనివాసరావు, మంత్రి ఉమామహేశ్వరరావు, సదాశివుని లక్ష్మణరావు, డాక్టర్ కుప్పిలి సురేష్, బాల పట్నాయక్, గండ్రేటి శ్రీనివాసరావు, శ్రీ బగ్గాం శ్రీనివాస్ సమక్షంలో ఈ పుస్తక ఆవిష్కరణ చేసి, అక్కడికి విచ్చేసిన బంధువులందరికీ ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో కంచరపాలెం శిష్టకరణ సంఘం నాయకులు, శ్రీ మూర్తి పట్నాయక్, శ్రీమతి రమామని, శ్రీ శ్రీధర్, పక్కి సురేష్, శ్రీ జగదీష్, శ్రీమతి కామేశ్వరీ దేవి, శ్రీ పవన్ కుమార్, శ్రీ గిరీష్ పట్నాయక్, శ్రీ పట్టపు సంధ్యారాణి, శ్రీమతి బలివాడ లక్ష్మి, సామాజిక విశ్లేషకులు శ్రీ సన్ మూర్తి, శ్రీ పెదపెంకి శ్రీరామ్ కుమార్, శ్రీ నాగేశ్వరరావు తదితర కుల బంధువులు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమం ఘనంగా జరిగిందని చెప్పుటలో ఎటువంటి సందేహం లేదు.

83 మంది అమ్మాయిల 145 మంది అబ్బాయిల వివరాలతోకూడిన బుక్ లెట్ గౌరవ రాజ్యసభ సభ్యులు శ్రీ జి వి యల్ నరసింహారావు గారు ఆవిష్కరించారు. టోకెన్లు ఇచ్చిన వారందరికీ ఉచితంగా ఈ బుక్ అందజేశారు.



## పోలుమహంతి దంపతుల కు అభినందన సన్మానం

3-8-2023 నాడు శ్రీకాకుళం లోవారి నివాసానికి విచ్చేసి వారి ఇద్దరు అబ్బాయిలు చి. మనోజ్ మరియు చి. రాజేష్ లు ఏపిపియస్సీ లో ఒకేసారి గ్రూప్ 1 సర్వీసు లో ఉద్యోగాలు సాధించినందుకు తల్లిదండ్రులయిన శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు మరియు శ్రీమతి పోలుమహంతి (ప్రతాపరావు) సాయి సుజాత దంపతులను కలిసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేసిన పురప్రముఖులు, ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ బగ్గాం శ్రీనివాస పట్నాయక్, మన్యం పౌర సంబంధాల శాఖ అధికారి శ్రీ రమేష్, పాడేరు జిల్లా జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ బి దయానిధి, శ్రీ అరికతోట కనకరాజు, ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ పి ఎల్ ఎన్ రాజు, శ్రీ కేఎల్ నాయుడు, డాక్టర్ ఏ కనకరాజు, డాక్టర్. హరీన్, విశ్రాంత ప్రిన్సిపాల్ శ్రీ సంజీవరావు, శ్రీ ఎస్ అప్పారావు, శ్రీకాకుళం శిష్టకరణ సంఘ అధ్యక్షులు శ్రీ డబ్బీరు శ్రీనివాసరావు, కార్యదర్శి శ్రీ సదాశివుని కృష్ణ, కోశాధికారి శ్రీ ఉరిటి కిరణ్ బాబు, పట్టణ శాఖ అధ్యక్షులు శ్రీ డి. రామ చంద్రరావు, శ్రీ ఏపీ విజయ నారాయణ రావు, శ్రీ ఏ నగేష్ పట్నాయక్, శ్రీ కల్లేపల్లి ఉమా, శ్రీ డి వెంకట్రావు, శ్రీ ఉరిటి కాంతారావు, శ్రీ ఆర్ మన్మధరావు, శ్రీ ఆర్ వి ఎన్ శర్మ, హరి, బుజ్జి, లాల్, శ్రీరామ్ కుమార్, జోగారావు, మణిపాత్రుని పద్మావతి, నాగేశ్వరి, ధనలక్ష్మి, వసుమతి, పొన్నాడ మోహన్ రావు, గాయత్రి సుధాకర్, ఎస్బిఐ గౌరీ తదితర ప్రముఖులు, బంధువులు, జెసిస్, సీనియర్ మెంబర్స్ అసోసియేషన్ మిత్రులు, వాకర్స్ మిత్రులు పాల్గొన్నారు.

ఇంతటి అభిమానంతో ఆత్మీయసన్మానం చేసినందుకు పోలుమహంతి ఉమామహేశ్వరరావు దంపతులిరువురూ అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## ఎ. పి. శిష్ట కరణ సంఘం రాష్ట్ర మరియు విశాఖ జిల్లా ల సంయుక్త కార్య నిర్వాహక వర్గాల సమావేశం

తే 13-08-2023 దీ ఆదివారం ఉదయం 10-30 గం లకు విశాఖపట్నం లో గల అల్లిపురం నందు గల శిష్ట కరణ కల్యాణ మండపం నందు ఎ. పి. శిష్ట కరణ సంఘం రాష్ట్ర మరియు విశాఖ జిల్లా ల సంయుక్త కార్య నిర్వాహక వర్గాల సమావేశం ఎ. పి. శిష్ట కరణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎస్ ఎన్ కె మహంతి గారి అధ్యక్షతన జరిగినది. ముందుగా ప్రార్ధన శ్రీమతి స్వాతి గారి గీతాలాపనతో ఈ కార్యక్రమము ప్రారంభం అయినది. గత సమావేశం నుండి ఈ సమావేశం వరకు గల కాలం లో దివంగతులైన మన శిష్ట కరణ కుల బంధువుల పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరే విధంగా రెండు నిముషాలు పాటు మౌనం పాటించడమైనది.

సమావేశ అధ్యక్షులు శ్రీ యస్. యన్. కె. మహంతి మాట్లాడుతూ శిష్ట కరణ కులాన్ని ఒ.బి.సి. లో చేర్చటానికి అందరూ ఐకమత్యంగా ముందుకు రావడం ఎంతైనా అవసరమనీ ఏదిఏమైనా బి.సి. ని ఎంత జాగ్రత్తగా సాధించు కున్నామో అదే పద్ధతిలో ఒ.బి.సీ ని కూడా సాధించి తీరుతామని తెలిపిరి. ముఖ్య అతిథిగా విచ్చేసిన గౌరవ శిష్ట కరణ కార్పొరేషన్ చైర్ ఫర్సన్ శ్రీమతి కంఠిమహంతి అనూష పట్నాయక్ గారు మాట్లాడుతూ శిష్ట కరణ కులాన్ని ఒ.బి.సి. లో చేర్చటానికి రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో సహాయపడిందని యన్.సి.బి.సి. కోరిన తక్షణమే గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. యస్. జగన్మోహన్ రెడ్డి సూచనలతో గౌరవ సజ్జల రామ కృష్ణారెడ్డి గౌరవ వి. విజయ సాయి రెడ్డి గారు గౌరవ వై. వి. సుబ్బారెడ్డి ముఖ్యంగా గౌరవ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ చెల్లుబోయిన గోపాలకృష్ణ చొరవ తీసుకుని అధికారులతో మాట్లాడి వెను వెంటనే శిష్ట కరణ కుల స్టాటస్టికల్ డేటాతో పాటు ఒ.బి.సి. లో చేర్చే విధంగా రికమెండ్ చేసారని ఈ విషయం లో రాష్ట్ర ప్రభుత్వం నకు ఎంతగానో ఋణపడి వున్నామని తెలిపిరి. విశిష్ట అతిథి రాష్ట్ర గౌరవాధ్యక్షులు శ్రీ మంత్రి రాజశేఖర్ గారు బి.సి. సాధన లో ఎంత కష్టపడి సమిష్టి గా సాధించు కున్నామో ఒ.బి.సి. సాధన కూడా అదే పద్ధతిలో జరుగుతుంది అని తెల్పిరి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఆరికతోట చంద్రమౌళి ఒ.బి.సి. సాధన లో భాగంగా తే 19-07-2023 దీన ఢిల్లీ వెళ్లి గౌరవనీయులు పెద్దలు అయిన జి. వి. యల్. నరసింహారావు సహకారంతో గౌరవ పెద్దలు మినిష్టర్ ఫర్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపర్మెంట్ న్యూఢిల్లీ శ్రీ వీరేంద్ర కుమార్ పాథక్ గారిని కలిసి మన కులాన్ని ఒ.బి.సి. లో చేర్చటానికి గల ఆర్ధిక రాజకీయ సామాజిక నిరుద్యోగిత మొ. వివరములను తెలుపుట జరిగినది తెలిపిరి. అఖిల భారత శిష్ట కరణ సంఘం అధ్యక్షులు శ్రీ కె. వెంకటేశ్వర బెనర్జీ గారు యన్.సి.బి.సి. చైర్మన్ గౌరవనీయులు శ్రీ హన్సరాజ్ గంగారాం అహిర్ ని కలిసి మన కులాన్ని ఒ.బి.సి. చేర్చటానికి వివరించడమైనదని కనుక అందరం ఐకమత్యంగా ముందుకు సాగాలని తెలిపారు.

పెద్దలు శ్రీ కె. యం వి. యస్ నాగేశ్వరరావు జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ మంత్రి నరసింహమూర్తి జిల్లా కోశాధికారి శ్రీ దదిరావు హరనాద్. శ్రీమతి డబ్బీరు ప్రశాంతి శ్రీ బగ్గాం శ్రీనివాసరావు, శేఖరమంత్రి శ్రీనివాస్ రావు శ్రీ సాహిని శ్రీనివాసరావు. వప్పంగి నాగేంద్ర శ్రీ రాజేటి శ్యాం శ్రీ బగ్గాం రామోజీరావు రావు శ్రీ యస్. వి. యన్ పట్నాయకు శ్రీ నరసింహం శ్రీ బగ్గాం మోహన్ రావు శ్రీ బలివాడ బాల బాస్కరరావు శ్రీ రాజాం అప్పలనరసయ్య శ్రీ యం. వి. యస్. వాసుదేవరావు పట్నాయక్ శ్రీ డి. టి. రమేష్ డైరెక్టర్ శ్రీ పక్కి రామకృష్ణ తదితరులు తమ అమూల్యమైన సలహాలు సూచనలు ఇచ్చారు. శ్రీ డొంకాడ అనిల్ కుమార్ ని ్రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షునిగా ఖాళీగా ఉన్న పోస్టును భర్తీ చేసి పెద్దల సమక్షంలో సత్కరించడమైనది. గౌరవ కార్పోరేషన్ చైర్ పర్సన్ శ్రీమతి కంఠిమహంతి అనూష పట్నాయక్ ని రాష్ట్ర వివిధ జిల్లాల నాయకులు ఘనంగా సత్కరించిరి. గౌ. పెద్దలు శ్రీ మంత్రి రాజశేఖర్ కి శ్రీ మానాపురం వాసుదేవరావు పట్నాయక్ శ్రీ పక్కి వెంకటరావు కి ఇటీవల గ్రూప్ 1 పోస్టు కు సెలక్ట్ అయి అనంతగిరి యం. పి. డి. ఓ శ్రీ రాజాం అప్పలనరసయ్య గారి కుమారుడు గారిని తదితర శిష్ట కరణ బంధువులు కొంత మంది ని సత్కరించడం జరిగినది.

సమావేశంలో మాట్లాడిన ప్రముఖులలో స్వర్గీయ దేవేశ్వర రావు గారి కుమారుడు డాక్టర్ కిశోర్, శ్రీ వంతరాం చంద్రమౌళి, శ్రీ వూటపల్లి గోవింద తదితరులు ఉన్నారు.



ముఖ్యంగా స్వంత డబ్బులు ఒక్కొక్కరు పాతికేసి వేలు ఖర్చు పెట్టుకొని ఒ.బి.సి. సాధన కోసం ఢిల్లీ వెళ్లిన శ్రీ కె. వెంకటేశ్వర బెనర్జీ ని. శ్రీ ఆరికతోట చంద్రమౌళి ని శ్రీ బగ్గాం శ్రీనివాసరావు ని శ్రీ డొంకాడ అనిల్ తదితరులను రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎస్ ఎన్ కె మహంతి అభినందించిరి. వందనం సమర్పణ తో సమావేశం ముగించడమైనది.

*-ఆరికతోట చంద్రమౌళి*
*రాష్ట్ర ప్రధానకార్యదర్శి.*
*ఎ. పి. శిష్ట కరణ సంఘం*

## శిష్టకరణ అభివృద్ధి కి కృషి చేస్తా – శ్రీ అనిల్ కుమార్

ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ గా శ్రీ డొంకాడ అనిల్ కుమార్ నియమితులయ్యారు. ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. ఎన్. కే. మహంతి, ప్రధానకార్యదర్శి, శ్రీ ఆరికతోట చంద్రమౌళి లు సంయుక్తంగా ఈ ప్రకటన చేశారు.

అల్లిపురం శిష్టకరణ కమ్యూనిటీ హాల్లో ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్పర్సన్ శ్రీమతి కె. అనుషా పట్నాయక్, అఖిల భారత శిష్ట కరణ సంఘం అధ్యక్షులు శ్రీ కె. వెంకటేశ్వర బెనర్జీ, రాష్ట్ర శిష్టకరణ సంఘం గౌరవ అధ్యక్షులు మరియు వైఎస్సార్సీపీ నాయకులు మంత్రి రాజశేఖర్, గౌరవ సలహాదారులు కే. నాగేశ్వరరావు, మహిళా అధ్యక్షురాలు శ్రీమతి డబ్బీరు ప్రశాంతి పట్నాయక్, జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ మంత్రి నరసింహమూర్తి పాల్గొన్న కార్యక్రమం లో శ్రీ అనిల్ కుమార్ దంపతులను సత్కరించి రాష్ట్ర సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ గా సమర్ధవంతమైన సేవలందించాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఇతర రాష్ట్ర, జిల్లా సంఘాలు, వివిధ బ్రాంచ్ ల నాయకులు పాల్గొన్నారు. శ్రీ అనిల్ మాట్లాడుతు శిష్టకరణ అభివృద్ధి కి కృషి చేస్తా అని తెలిపారు.



# సౌభ్రాతృత్వ పుట- కర్ణాటక

## జబ్ వి మెట్ - బెంగళూరు శిష్టకరణాల సమావేశం (బెస్కామ్) 2023

కోవిడ్ మహమ్మారి కారణంగా చాలా కాలం విరామం తర్వాత బెంగళూరు కరణాలు పరస్పర చర్య చేయడం ప్రారంభించాయి. మా బంధువులను కలుసుకోవాలనే కోరిక ఉంది మరియు ఏప్రిల్‌లో 10-12 కుటుంబాలతో కూడిన చిన్న సమూహాలలో భోజన సమావేశాలను ప్రారంభించింది.

ఏడుగురు సీనియర్ సభ్యులైన శ్రీ రామ్‌జీ పట్నాయక్, డాక్టర్ చౌదరి ప్రసాద్, కామేష్ మూర్తి, బికెఆర్ పట్నాయక్, జె శ్రీనివాస్, వరదరాజులు మరియు ఉమాశంకర్‌లతో కూడిన కోర్ కమిటీ సన్నాహాలు ప్రారంభించింది. తరువాత, శ్రీమతి. గంగా ప్రసాద్, డాక్టర్ శ్రీమతి. పల్లవి పాత్ర మరియు శ్రీమతి. క్యాటరింగ్ ఏర్పాట్లు, వేదిక, సాంస్కృతిక కార్యక్రమాలు మొదలైన వాటి కోసం విజయ శ్రీనివాస్ బృందంలో చేరారు.

బెంగళూరు శిష్ట కరణమ్స్ మీట్ (బెస్కామ్) 2023 జూలై 30 (ఆదివారం) జాలహళ్లిలోని BEL ఆఫీసర్స్ క్లబ్‌లో నిర్వహించబడింది. AISKA అగ్ర నేతలకు ఆహ్వానం పంపబడింది. బెంగుళూరు కరణాల వాట్సాప్ గ్రూప్‌లలో కమ్యూనికేషన్‌లు మారాయి. అదే సమయంలో, గ్రూప్‌లో కొన్ని కొత్త కుటుంబాలను చేర్చుకోవడం కోసం వేట ప్రారంభించారు. ఆసక్తికరమైన విషయమేమిటంటే, వారు ఒకటి లేదా రెండు దశాబ్దాలుగా నగరంలో నివసిస్తున్నప్పటికీ చాలా మందికి WA గ్రూప్ గురించి ఇప్పుడే తెలిసింది! చాలా మంది పాత, కొత్త కుటుంబాలను ముఖాముఖిగా కలుసుకోవడానికి ఆసక్తి చూపేవారు.

హైదరాబాద్ నుంచి వీలైనన్ని ఎక్కువ మంది సభ్యులతో దిగి రావాలని ఐస్కా అధినేత శ్రీ డివి కృష్ణారావు సానుకూలంగా స్పందించారు. BEL ఆఫీసర్స్ క్లబ్ కార్ పార్కింగ్ కోసం సదుపాయంతో అనుకూలంగా ఉంది మరియు సందర్శించే అతిథులకు వసతి అందుబాటులో ఉంది. ఉదయం 9 గంటలకు అల్పాహారంతో ప్రారంభమైన ఈ మెగా ఈవెంట్‌లో దాదాపు 35 కుటుంబాలు పాల్గొన్నాయి. శుభాకాంక్షల అనంతరం ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభమైంది. బాగా అలంకరించబడిన AC హాల్‌లో 100 మంది సభ్యులు కూర్చునే సామర్థ్యం ఉంది, AISKA బ్యానర్ మరియు అన్ని మల్టీమీడియా పరికరాల నేపథ్యంతో ఒక ఎత్తైన వేదిక.

డాక్టర్ చౌదరి ప్రసాద్ పాల్గొనే వారందరికీ అధికారికంగా స్వాగతం పలికారు మరియు భారీ సంఖ్యలో SK కుటుంబాల మధ్య ఉన్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. AISKA అధ్యక్షుడు శ్రీ డివి కృష్ణారావు, వైస్ ప్రెసిడెంట్ శ్రీ డివి రమణ మూర్తి, కోశాధికారి శ్రీ గుమ్మా ఉమాశంకర్ పట్నాయక్ సంక్షిప్త ప్రొఫైల్‌లతో ముగ్గురు అతిథులను ఆయన పరిచయం చేశారు. ఇతరులు అనగా. S నరహరినాథ్ (SKIV-లేఖ), నరేష్ కుమార్, పార్వతీశం మరియు శ్రీనివాస్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీమతి పల్లవి పాత్ర ద్వారా గణేశుని ప్రార్థిస్తూ స్వాగత ప్రార్థన చేశారు.

శ్రీ డి. వి. కృష్ణారావు విద్యాభ్యాసం స్వస్థలమైన శ్రీకాకుళంలో తర్వాత హైదరాబాద్‌కు మారి APSRTCలో చేరారు. ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్‌లో చురుకుగా పాల్గొన్నారు. అతను 1988 నుండి వివిధ హోదాలలో చురుకుగా SK సంఘాలలో నిమగ్నమై ఉన్నాడు మరియు అతని పేరుకు శిష్టకరణం జోడించాలని నిర్ణయించుకున్నాడు. 2010లో, అతను హైదరాబాద్‌లో శిష్టకరణం వెల్ఫేర్ అసోసియేషన్ (SWA)ని స్థాపించడానికి శ్రీ ARK రావు మరియు ఇతరులతో కలిసి 2022 వరకు దాని అధ్యక్షుడిగా పనిచేశాడు. రామారావు, w/o శ్రీ డివి కృష్ణారావు ప్రస్తుత అధ్యక్షులు. ఏపీకి చెందిన బీసీ కమిషన్ నేతలతో ఆయనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి

శరత్కవి అని పిలువబడే శ్రీ డబ్బిరు వెంకట రమణ మూర్తి SWA ఉపాధ్యక్షులు, సీనియర్ సైంటిస్ట్‌గా పదవీ విరమణ చేశారు.

అతని ప్రస్తుత అభిరుచులు ఇప్పుడు సామాజిక సేవ, సాహిత్య రచనలు, మతపరమైన సేవ మరియు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు బోధించడం. అతను సాహిత్య రంగంలో లెక్కలేనన్ని అవార్డులను అందుకున్నాడు మరియు తానా, USAతో సహా అనేక జాతీయ మరియు అంతర్జాతీయ సాహిత్య సంస్థలతో అనుబంధం కలిగి ఉన్నాడు.

లయన్ గుమ్మా ఉమాశంకర్ పట్నాయక్ AISKA కోశాధికారి మరియు కృష్ణా జిల్లా శిష్టకరణం అసోసియేషన్ అధ్యక్షుడు, విజయవాడ. అతను లయన్స్ క్లబ్ సభ్యుడు మరియు 40 సంవత్సరాలకు పైగా ప్రముఖ ఫార్మాస్యూటికల్ డిస్ట్రిబ్యూటర్. అతను సామాజిక సేవలో కూడా ఆసక్తిని కలిగి ఉన్నాడు మరియు అనేక అవార్డులను అందుకున్నాడు.

ఆ తర్వాత, కుటుంబ వివరాలు, నివసించే స్థలం మరియు వ్యవధి, నేటివిటీ, పని స్థలం మొదలైనవాటితో ప్రతి కుటుంబ పెద్ద తనని/ఆమెను పరిచయం చేసుకోవాలని కోరారు.

ముగ్గురు అతిథులను వేదికపైకి ఆహ్వానించారు మరియు శ్రీ రాజేటి రామ్‌జీ పట్నాయక్ పూలమాలలు వేసి స్వాగతం పలికారు. ఆశ్చర్యకరంగా, 1973 నుండి

*(Continued on next page.)*



# సౌభ్రాతృత్వ పుట- కర్ణాటక

## JAB WE MET - Bengaluru Sistakaranams Meet (BESKAM) 2023

BELలో పని చేయడం ప్రారంభించిన వారిలో శ్రీ R రామ్‌జీ పట్నాయక్ అని ప్రకటించబడింది, రిటైర్డ్ Sr. Dy. G. M. మరియు బెంగుళూరులో 50 సంవత్సరాల బసను పూర్తి చేసుకున్న అత్యంత పురాతన శిష్టకర్ణం. అతను మా కమ్యూనిటీ సభ్యులందరికీ మద్దతిస్తాడు మరియు మార్గనిర్దేశం చేస్తాడు. అందుకే ఆయన భార్య శ్రీమతి సుశీలతో కలిసి శాలువాతో సత్కరించారు..

మిస్ ప్రియాంక పట్నాయక్, D/O శ్రీ ఉమాశంకర్ పట్నాయక్ (BELలో Dy. G. M. ) శ్రీమతి పల్లవి పాత్ర (PhD) కటక్‌లోని నేషనల్ స్కూల్ ఆఫ్ లా నుండి BBA యొక్క జంట డిగ్రీలతో ఉత్తీర్ణత సాధించినందుకు కూడా సత్కరించారు.

శ్రీమతి పల్లవి కూడా శిక్షణ పొందిన గాయని మరియు సామాజిక సేవలో చురుకుగా ఉన్నారు.

డాక్టర్ చౌదరి ప్రసాద్, మాజీ బ్యాంకర్, 3 బ్యాంకుల్లో 25 సంవత్సరాలుగా వివిధ స్థానాలు మరియు స్థానాల్లో పనిచేశారు. అతను తరువాత విద్యావేత్తలకు మారారు మరియు TAPMI మణిపాల్‌లో ప్రొఫెసర్, రిజిస్ట్రార్, డీన్ మరియు చైర్మన్-అడ్మిషన్స్‌గా ఉన్నారు. అతను 1996 నుండి బెంగళూరులో ఉన్నాడు. అతని జీవిత భాగస్వామి శ్రీమతి. గంగా ప్రసాద్ గ్రూప్ ప్రిన్సిపాల్‌గా పదవీ విరమణ పొందారు మరియు ప్రస్తుతం క్యూమ్యాత్‌తో ఆన్‌లైన్‌లో బోధిస్తున్నారు. శ్రీ కామేష్ మూర్తి మరియు శ్రీ డబ్బిరు సుధాకర్ స్వయం ఉపాధి సాఫ్ట్‌వేర్ వ్యవస్థాపకులు. శ్రీ BKR పట్నాయక్ G. M గా పదవీ విరమణ చేసారు. BHEL మరియు రాష్ట్ర స్థాయి క్రికెటర్ కూడా. శ్రీ J శ్రీనివాస్ Infosys Ltd. లో సీనియర్ మేనేజ్‌మెంట్ అధికారి, శ్రీ PK వరదరాజు BELలో సీనియర్ హోదాలో పనిచేస్తున్నారు. శ్రీ ఎన్ఆర్‌బి పట్నాయక్, శ్రీ యు నరసింహం, శ్రీ నిర్మల్ పట్నాయక్, శ్రీ బివి నారాయణరావు వంటి కొత్త సభ్యులు శ్రీ ప్రేమ్ పోలాకి, శ్రీ బివిఎస్ పాత్రో, శ్రీ నరసింగరావు మరియు ఇతరుల వంటి అనుభవజ్ఞులు లేరని ఆర్గనైజింగ్ బృంద సభ్యులు భావించారు.

శ్రీ కృష్ణారావు AISKA గురించి మాట్లాడారు వారి లక్ష్యాలు, విద్య, ఉపాధి, వైవాహిక మరియు ఆరోగ్యం/ ఆందోళన కలిగించే ఇతర రంగాలలో ఉత్తర APలో ఉన్న SK కమ్యూనిటీలోని వివిధ విభాగాల కవరేజీ. ఈ మెట్రోలో 300కు పైగా ఎస్‌కే కుటుంబాలు నివాసం ఉంటున్నాయని ఆయన ఎనలేని సంతృప్తిని వ్యక్తం చేశారు. మన యువ తరం ఇక్కడ ఐటీ పరిశ్రమలో ఉద్యోగాల్లోకి రావడం సంతోషకరం. రిజిస్టర్డ్ అసోసియేషన్‌గా ఏర్పడి క్రమం తప్పకుండా సమావేశమై ఒకరినొకరు పలకరించుకోవాలని ఆయన సభ్యులను కోరారు.

శ్రీ జన్నుమంత్రి శ్రీనివాస్ అన్ని బెంగళూరు కరణాల కుటుంబ డేటాను సంగ్రహించవలసిన అవసరాన్ని వివరించారు మరియు వీలైనంత త్వరగా ఆన్‌లైన్‌లో ఫారమ్‌ను పూరించాలని సభ్యులను అభ్యర్థించారు, ఇది దాదాపు 4-5 నిమిషాలు పడుతుంది మరియు భవిష్యత్తులో ఉపయోగించవచ్చు.

శ్రీ డి సుధాకర్ మరియు అతని కుమార్తె, శ్రీమతి పల్లవి, డాక్టర్ చౌదరి ప్రసాద్, శ్రీ శివాజీ ఆర్‌జె, శ్రీ బికెఆర్ పట్నాయక్ మరియు కుమార్తె మరియు ఇతరులు శ్రావ్యమైన ప్రైవేట్ మరియు చలనచిత్ర పాటలు మరియు కరోకీని అందించి పాల్గొనేవారిని అలరించారు. దానికి తోడు యువతులు, అబ్బాయిలు ఆడిన పాటలకు డ్యాన్సులు చేశారు. శ్రీమతి నిరుపమ మరియు ఆమె భర్త శ్రీ పాత్రో వారి 22వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా సభ్యులు వారిని ఉత్సాహపరిచారు. శ్రీమతి నిరుపమ ఆంధ్రా యూనివర్సిటీ నుండి లాలో గోల్డ్ మెడలిస్ట్ మరియు ప్రాక్టీస్ చేస్తున్న క్రిమినల్ లాయర్.

డాక్టర్ బెహరా శేషాద్రి దయా సాగర్, ప్రొఫెసర్ (HAG) సిస్టమ్స్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేటిక్స్ యూనిట్ (SSIU) మరియు ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్, బెంగళూరు డైరెక్టర్ ఈ సమావేశంలో ప్రసంగించారు మరియు యువ తరాన్ని ఉన్నత కెరీర్ లక్ష్యాలను ఏర్పరచుకోవడానికి మరియు జాతీయ ఖ్యాతి గల ఇన్‌స్టిట్యూట్‌లలో ప్రవేశాలు పొందేలా ప్రోత్సహిస్తూ ప్రసంగించారు. IITలు, IIMలు, ISI, మొదలైనవి. డాక్టర్ సాగర్ ఇంటర్నేషనల్ బుక్ ఎన్‌సైక్లోపీడియా ఆఫ్ మ్యాథమెటికల్ జియో సైన్సెస్‌కి కో-ఎడిటర్. శ్రీ ఉదండరావు శివాజీ పట్నాయక్ వృత్తిరీత్యా న్యాయవాది మరియు రాజమండ్రిలోని AP పేపర్ మిల్స్‌లో Dyగా పనిచేశారు. రాజమండ్రిలోని RedFMలో మేనేజర్ మరియు రేడియో జాకీ. అతను ఇప్పుడు బెంగుళూరులోని GVKతో కలిసి ప్రభుత్వ ప్రాజెక్ట్ 108 అంబులెన్స్‌లో గత 6 సంవత్సరాలుగా పనిచేస్తున్నాడు. అతను TALతో కూడా పని చేస్తున్నాడు.

భోజనం చేసిన వెంటనే శ్రీమతి. గంగా ప్రసాద్ ప్రేక్షకులను తంబోలా ఆడేలా చేయడంలో బిజీగా ఉంచారు. ప్రైజ్ మనీలో కొంత భాగాన్ని శ్రీ గుమ్మా ఉమాశంకర్ మరియు శ్రీ బండలుప్పి మురళి స్పాన్సర్ చేశారు. శ్రీ గుమ్మా ఉమాశంకర్ పట్నాయక్ విజయవాడ శ్రీ కనకదుర్గ దేవాలయం నుండి తెచ్చిన ప్రసాదాన్ని అందరికీ పంచారు. ఆ విధంగా బెస్కామ్ 2023 అనే రోజంతా మెగా ఈవెంట్ హ్యాపీ నోట్‌తో ముగిసింది. కార్యక్రమం గ్రాండ్‌గా విజయవంతం కావడానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలుపుతూ శ్రీ సుధాకర్ ప్రతిపాదించారు.











### బేంగ్లూర్ కరణాలు

తేది. 30. 07. 2023 శిష్టకరణాల ఆత్మీయ కలయిక సమావేశంలో పాల్గొన్నపుడు, బంధువులందరినీ చూసిన శుభ సందర్భంగా నేను పలికిన చిన్న కవిత:

బేంగ్లూర్ కరణాలు బంగారమంటి కరణాలు.
ఉన్నత విద్యకై వచ్చినా, ఉద్యోగానికొచ్చినా.
రంగమేదైనా, మనవాళ్ళది వీరంగమేగా.
కలం పట్టి కాగితాన రాతకోతలెన్నైనా.
సాఫ్ట్వేరు హార్డ్వేరు రంగాలే వేరైనా.
డాక్టరైన ఏక్టరైనా తలచింది తారుమారైనా.
వ్యాపారమైన వ్యవహారమైనా తగ్గేదిలేదన్నా.
కర్ణపోళ్ళ తెలివితో కన్నడోళ్ళ చెలిమితోనా.
కడకు గెలుపు మనవాళ్ళది ఆరునూరైనా.
ఆత్మీయత అనురాగం, అతిధి సత్కారాలు..
అవసరానికి ఆదుకునే ఐకమత్య కరణాలు..
మహానగరి కొచ్చినా మరువరే మూలాలు..
అందరినీ కలుపుకొనే విశిష్టమైన కరణాలు..
బెంగళూరు కరణాలు, బంగారు కరణాలు.

*- శరత్కవి డబ్బీరు వెంకట రమణమూర్తి, హైదరాబాద్*

# సౌభ్రాతృత్వ పుట — ఏ ఐ పి ఎస్ కే ఏ

## గత నెలలో ప్రచురించబడిన వాట్సాప్ కార్యక్రమాలకు ప్రతిస్పందనలు

### దత్తపదులు

పూల సజ్జలో అమరు పూల (గుత్తు)ను
శారీరకంగా శ్రమిస్తే వస్తుంది నిద్ర(మత్తు)
మంచివారితో కుదుర్చుకో (పొత్తు)
ఆశించకు పరుల (సొత్తు)కు

*- జె. విజయకుమారి, విశాఖపట్నం*

(అప్పు) చేయుట (తప్పు)
అది ముంచుకొచ్చే (ముప్పు)
అది సంసారంలో పెడుతుంది (నిప్పు)

*- రాజేశ్వరి కపిలి*

(అప్పు)ల పాలైతే చివరకు మిగులు చిప్ప
(ముప్పు) తప్పదు జీవనగమనంలో
(నిప్పు) లా నిజాయితీగా బ్రతికితే
(తప్పు) దారి పట్టవు ఎన్నటికీ

*- జె. విజయకుమారి, విశాఖపట్నం*

(నిప్పు) లేనిదే మనకు కూడు లేదు.
(అప్పు) చేస్తే తప్పదు (ముప్పు)
పెద్దల్ని అగౌరవపరిస్తే (తప్పు)

(గుత్తు)లు గుత్తులుగా నున్న ద్రాక్ష పండ్లను చూసి (మత్తు)గా తింటివి (పొత్తు ) కుదరక (స్నేహం) (సొత్తు) (డబ్బు) లు అడగ్గా పరుగెత్తుకు వచ్చితివి.

*- రాజేశ్వరి కపిలి*

నిప్పుల తో చెలగాట మాడ వద్దు.
అప్పు చేసి పప్పు కూడు తిన వద్దు.
పప్పు లో తప్పుటడుగు వేయ వద్దు.
కోరి ముప్పు తెచుకోవద్దు.

*- డి. రమా సత్యా దేవి, కోల్‌కతా*

### న్యస్తాక్షరి: ఛత్రపతి

(ఛ)త్రపతి శివాజీ మరాఠీలకు ఆదర్శం,
(త్ర)వ్యకాలలో వెలువడుతుంది చరిత్ర.
(ప)విత్ర గంగా సంగమ క్షేత్రం "నాసిక్"
(తి)ంటే మహారాష్ట్ర వడాపావ్ తినాలి.

### ఒక అక్షరమే మాత్రమే నింపి ఒక పదము తయారు చేయవలెను: __ప్పు

| | |
|---|---|
| 1. ఒప్పు | 2. తప్పు |
| 3. ఉప్పు | 4. అప్పు |
| 5. చెప్పు | 6. పప్పు |
| 7. నిప్పు | 8. కప్పు |
| 9. కొప్పు | 10. ముప్పు |
| 11. తుప్పు | 12. మెప్పు |
| 13. తప్పు | |

*గుంపస్వామి కరకవలస*
*విజయనగరం*

### మన సంప్రదాయాల్లోని అస్పష్టతలను తొలగించుకుందాం

టాపిక్: "అధిక మాసం" అంటే ఏమిటి? మనం ఏ వేడుకలు చేయవచ్చు మరియు ఏమి చేయకూడదు?

ప్రతినెల్లో సూర్యుడు రాశి మారుతున్నప్పుడు ఏ నెలలో సూర్యుడి ప్రవేశించే నాటికి శూన్యంగా ఉంటుందో ఆ నెల ను శూన్యమాసం లేక అధికమాసం అంటారు. ఇది చైత్రమాసం నుంచి ఆశ్వయుజ మాసం వరకు గలనెలలోనే సంభవిస్తూఉంటుంది. గ్రిగేరియన్ క్యాలెండర్ అంటే ఇపుడు మనం వాడుతున్న క్యాలెండర్ ప్రకారము లీపు సంవత్సరం లో ఫిబ్రవరి నెల కు ఒక్కదానికి 29 రోజులు మిగతాసంవత్స రాలలో ఫిబ్రవరి నెలకు 28 రోజులే ఉంటుంది ఆరోజులు కూడా అధికమాసలో కివస్థాయని నేను ఎక్కడో విన్నట్టు గుర్తు. రాసి లేని నెల కాబట్టి దీన్ని సూన్యమాసంగా పరిగణిస్తారు. తిథులు యొక్క తగులు మిగులు కూడా ఈ శూన్యమాస ఏర్పడటానికి కారణం. శూన్య మాసాన్ని విష్ణుమూర్తి పేరుతో పురుషోత్తమ మాస్మని అంటారు కాబట్టి ఈ నెల అంటే విష్ణుమూర్తికి ఇష్టమేనట. కానీ రాసి ఉండదు కాబట్టి ఈ నెలలో ముహూర్తం కట్టించి చేయవలసిన కార్యక్రమాలు ఏవి చేయరు ముఖ్యంగా గృహప్రవేశము, పెళ్ళిల్లు, అన్న ప్రసన్న, అక్షరాభ్యాసం, ఇలా ముహూర్తం పెట్టించి చేయవలసిన కార్యక్రమాలు చేయరు కానీ ఉద్యోగము లో చేరటానికి, కాలేజీలకి వెళ్లటానికి, పెళ్లికి సంబంధించిన మాటలు అనుకోవడానికి, నిత్య పూజలు చేయడానికి, యాత్రలకువెళ్లడానికి, దానధర్మాలు చేయడానికితప్పులేదు. హోమం చేయించడం వలన దోష పరిహారము చేయించవచ్చునుట. దానధర్మాలను విరివిగా చేయించడం యాత్రలకు వెళ్లి స్నానాలు చేయడం చాలా మంచిది.

*కపిలి రాజేశ్వరి,, విజయనగరం*

### తికమక పదాలు

| తికమక అక్షరాలు | సరైన పదబంధం |
|---|---|
| నావీమాలూ | వీలునామా |
| శిభాక్షాస్మృరతీతీయ | భారతీయ శిక్షాస్మృతి |
| నేతిరణరచావిస్మృ | నేరవిచారణ స్మృతి |
| రాధిపవిర | నిరపరాధి |
| రంపుకోమలి | కోమరంపులి |
| ర్భువరంస్టూ | స్టూవర్ట్ పురం |
| రంగంసంసాచదర | సంసారం చదరంగం |
| నాలుమలికు | కులిమనాలు |
| పంభాకలామా | భామాకలాపం |
| షినిధూవి | విధూషిని |
| దితంభంరంఅందిఆకా | అంతంకాదిది ఆరంభం |
| తరింవందీగో | గోరంతదీపం |
| మపువకుంసుకు | పసుపుకుంకుమ |
| వాలుకోరికడల | కలవారికోడలు |
| డుసుతాపవు | పసుపుతాడు |
| కుమగాడుఅయర | అమరగాయకుడు |
| కలలిలుళత | లలితకళలు |
| యమాక్షంణకరాల్పవృ | రామాయణ కల్పవృక్షం |
| మోగంరానహ | మోహన రాగం |

### చిత్రకవిత




చదువులంటే మాకిష్టం,
మా ఇల్లు గడవడం కష్టం,
కష్టిస్తేనే నిండే కడుపులు,
లేకుంటే ఆకలి చావులు,
కట్టెలనమ్మి నిజాయితీగా,
బ్రతికే బ్రతుకులు మావి,
మాకు ఆశలు ఉంటాయి,
ఎన్నో ఆశయాలుంటాయి,
మా ఆశలు ఫలించేదెలా?
మా ఆశయాల్ని చేరేదెలా?
చదువే మా ప్రగతికి పునాది,
చేస్తాం నిరక్షరతకి సమాధి,
వెలిగిస్తాం! మేం పల్లె పల్లెలో,
అక్షరజ్ఞాన దీపమాలికలను,

*- వాడాడ ఉమామహేశ్వర్ రావు*

పాప! నీవు మాపైన సరస్వతీ, బుర్ర మీద లక్ష్మి.
నీది కదా మహాభాగ్యం
నేటి ఆకల మంట తీర్చేది ఒకటి (కర్రలు)
రేపటి భవిష్యత్తు ప్రణాళిక ఇంకొకటి (పుస్తకాల సంచి)
ఆహా ఎంతటి కష్టజీవి వి అమ్మా

*- రాజేశ్వరికపిలి*

మొయాలి భారం నెత్తిన.
కడుపు మంటనారు కై కట్టెల మోపు.
నడవాలి వీపుపై పుస్తకాలు మోత.
చదవాలి బాబు బతకడాని కి వేయాలి ఖాట. ఉదోగ వేట.
బాలల జీవితం ఇంత ఘోరమా?

*- డి. రమా సత్యా దేవి*

పాపా నువ్వు మోస్తున్న ఈ
కర్రల మూట రేపటి నీ
భవిష్యత్ కి బంగారు బాట
నిరాశ తో వున్న పిల్లలకి
స్ఫూర్తి నిస్తుంది నువ్వు
చూపిస్తున్న ఈ కొత్తదారి
ఎంతో మందికి ఆదర్శం కావాలి
ఈ నీ ప్రయత్నం.

*- కె. విజయ, టాటానగర్*

బడిలో ఆర్జించు జ్ఞానం
పుస్తకాల బరువుమోసి
అంగడిలో ఆర్జించు ఆదాయం
కట్టెలమోపు భారాన్ని విక్రయించి
ద్విపాత్రాభినయం
మొదటిది జీవితశక్తికి
మరొకటి జీవనభుక్తికి

*- డబ్బీరు ప్రభాకర్, రాయపూర్*

శీర్షిక : జీవన సమరంలో ఆదర్శ బాల
కన్నవారికి ఉడుతసాయం ఈ బుడుత
అహర్నిశ జయించిన విద్యార్థిని నడత
కష్టపడటం నేరుస్తున్న చిన్నారి కట్టెల మోత
పేదరికం నుండి పెన్నిధి వైపు రాదారి చింత
కష్టేఫలి అంటూ పట్టుదలే మదిలో చింత

*- "శరత్కవి" డబ్బీరు వెంకట రమణమూర్తి హైదరాబాద్*

## పశ్చిమ బెంగాల్

### "సామూహిక ఉపనయన" కార్యక్రమం

ఖరగపూర్ లో శ్రీ శ్రీ బెహరా చరణ్ పట్నాయక్ ఆధ్వర్యంలో 30.8.2023 వ తేదీన ఉదయం 9.00 గంటల నుండి జంధ్యాల పౌర్ణమి శుభ సందర్భంలో స్థానిక మలంచా శ్రీ బాలాజీ మందిర సుందర ప్రాంగణంలో శాస్త్ర యుక్తంగా శిష్టకరణ యువకులకు "సామూహిక ఉపనయ" కార్యక్రమం సాంప్రదాయ బద్ధంగా మరియు ఘనంగా జరిపించారు. ఈ కార్యక్రమం గత సంవత్సరం నుండి జరుగుచున్నవి. హాజరైన బంధువులు, మిత్రులందరికీ ఉదయం అల్పాహారంతో మొదలు పెట్టి మధ్యాహ్నం మరియు రాత్రి భోజనాలతో ముగించే ఈ కార్యక్రమం, ఖరగపూర్ శిష్టకరణ సమాజ ఇతిహాసంలో ఒక నూతన అధ్యాయాన్ని సృష్టిస్తుందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.



## కలం స్నేహితులు

### చిత్ర కవితలు

మన గ్రూప్ నియమానుసారం ప్రతి బుధ వారం చిత్ర కవితలు జరుగుతాయి. రాత్రి 8 గం:లకు ముగించబడుతుంది. ఈలోగా సభ్య కవులు చిత్రాన్ని చూసి మంచి కవితలు రాసి పంపించగలరు. 10 లైన్స్ మించకుండా, చిత్రంపై మినికవితలు, అర్థవంతమైన పదాలతో ఎక్కువ భావాన్ని ఇచ్చే టట్టు రాయండి. (వ్యాసాలు రాసేటట్టు కాకుండ.)

అభినందనల వెల్లువ ఈ కార్యక్రమము ముగిసిన తరువాతనే చెప్పండి.





*- గౌరిప్రసాద్ కరకవలస*
*చిత్రకవిత నిర్వాహకుడు*
*అడ్మిన్స్ బృందం*
*కలం స్నేహితులు కళావేదిక*

(2023 ఆగష్టు నెలలో చిత్ర కవితలు కార్యక్రమానికి ఇచ్చిన చిత్రాలు ఇక్కడ ఉన్నాయి.)

### లఘు కవితా పోటీలో విజేతగా శరత్కవి

తెలుగు భాషా సాహితీ సాంస్కృతిక సంస్థ వారు నిర్వహించిన లఘు కవితా పోటీలో విజేతగా శరత్కవి వచనం. లఘు కవితాంశం: "ముదిమి వయసులో పునర్వివాహాలు". శీర్షిక: "తాతకు పెళ్ళి".




## ఒడిశా

### టీచర్స్ ఓరియెంటేషన్ ప్రోగ్రామ్

టీచర్స్ ఓరియెంటేషన్ ప్రోగ్రామ్ ను శ్రీ రమేష్ పట్నాయక్ 2023 ఆగస్టు 26 మరియు 27 తేదీలలో ఒడిశాలోని రాయగడలోని సెయింట్ జేవియర్ హయ్యర్ సెకండరీ స్కూల్ లో నిర్వహించారు. ఉపాధ్యాయులకు 21 వ శతాబ్దపు బోధన మరియు అభ్యసన నైపుణ్యాలతో పాటు ఇతర పద్ధతులు మరియు శైలులపై శిక్షణ ఇవ్వబడింది. డాక్టర్ జి.ఎస్.పట్నాయక్, శ్రీ నిరంజన్ పాత్ర, శ్రీ రమేష్ పట్నాయక్ ప్రిన్సిపాల్లు, శ్రీ అభిలాష్ పట్నాయక్ అడ్మినిస్ట్రేటర్ పాల్గొన్నారు. 60 మంది ఉపాధ్యాయులు చురుగ్గా పాల్గొన్నారు.



## మన సంపదలు

### సిద్ధ యోగా ఆశ్రమం

సిద్ధ యోగా ఆశ్రమం బ్రహ్మర్షి శివనాద పరమహంసచే స్థాపించబడింది. స్వామి 75 సంవత్సరాల వరకు జీవించి 1949 జూన్ 21న సమాధి పొందారు. అదే రోజును ప్రపంచ యోగా దినోత్సవంగా ప్రకటించాలనేది దైవ ఉద్దేశం అయి ఉండొచ్చు. వారు కేరళలోని వటకరలో ప్రధాన ఆశ్రమాన్ని ప్రారంభించారు. తర్వాత కయ్యన్న, అయ్యూరు, మానుకర్ర, అమ్మంపాలెంలో అనేక సిద్ధయోగం శాఖలను (ఆశ్రమములు) ప్రారంభించారు. స్వయాన ఆదిశంకరాచార్యులు అతని గురువు.

శివానంద ప్రధాన శిష్యులు బ్రహ్మర్షి రామానంద స్వామి మరియు భగవాన్ నిత్యానంద. తరువాత రామానంద స్వామికి ఇంకా శిష్యులు ఉన్నారు. వారు, బ్రహ్మర్షి లక్ష్మణానంద పరమహంస మరియు అంతర్ముఖానంద స్వామి. నేడు తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మరియు మహారాష్ట్రలలో అనేక ఆశ్రమాలు ఉన్నాయి. సిద్ధ యోగాకు లక్షలాది మంది అనుచరులు మరియు సాధకులు ఉన్నారు. విజయనగరంలో, గుర్ల మండలంలో పున్నపురెడ్డి పేటలో, మరియు సాలూరు సమీపంలోని కామన్నవలసలో ఆశ్రమాలు ఉన్నాయి. నేటికీ చాలా మంది సిద్ధ యోగ పరంపరలోకి దీక్ష తీసుకుంటున్నారు.

సిద్ధ యోగ శిష్యులు స్వచ్ఛమైన శాఖాహారాన్ని ఆచరించాలి మరియు మద్యం లేదా ధూమపానం చేయకూడదు. ఈ పరంపరలో సాధన అనేది క్రియా మరియు ప్రాణాయామం చేయడం ద్వారా మరియు కనుబొమ్మల మధ్య ప్రాంతంలో కళ్లను కేంద్రీకరించడం ద్వారా జరుగుతుంది. శ్వాస సుషుమ్నలోకి తీసుకోబడుతుంది. ప్రాణశక్తిని తురీయంలోకి తీసుకుంటారు. అక్కడ ప్రాణశక్తిని ఎల్లవేళలా నిర్వహించి ఉంచాలి. ఇది తురీయాలో నిర్వహించబడినంత కాలం, అతను దైవంతో సహవాసంలో ఉంటాడు. కింద పడితే జీవుడు ప్రాపంచిక విషయాలలోకి పడిపోతాడు. సాధన లోతుగా ఉన్న కొద్దీ సమాధిని చేరుకోవచ్చు.

*- గిరిధర్ పట్నాయక్*

# వివాహ వేదిక




వివహ వేదిక లేఖ తరపు నుండి ఒక వినూత్న ప్రయత్నం. పెళ్లి సంబంధాలు ఒక సున్నితమైన విషయం గనుక మేము కొంత జాగ్రత్తతో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము కేవలం కొద్దిమంది భావి వధూవరులతో ప్రారంభిస్తున్నాము. ఏవైనా దోషాలు, మినహాయింపులు లేదా తప్పు సమాచారం ఉంటె మమ్మల్ని మన్నించండి. సమయం వెళుతున్న కొద్దీ ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగుపడతాం.

## భావి వధూవరులు



| | |
|---|---|
| పేరు | సర్వాని |
| ఇంటిపేరు | బుధరాయవలస |
| తండ్రి పేరు | బి.శ్రీనివాసులు |
| గోత్రం | గౌతమ |
| పుట్టిన తేది | 15-Jan-1996 |
| నక్షత్రం | స్వాతి |
| ఎత్తు | 5' 1" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి రిలయన్స్ |
| పనిచేసే స్థలం | ముంబై |
| విద్యార్హత | ME / M.TECH |
| ప్రాధాన్యత | MTECH, పాన్-ఇండియా, |

| | |
|---|---|
| పేరు | రాజేశ్వరి (రుచిత) |
| ఇంటిపేరు | మందపర్తి |
| తండ్రి పేరు | ఎం.రాజేశ్వర్ |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 10-Oct-1999 |
| నక్షత్రం | చిత్త |
| ఎత్తు | 5' 3" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి |
| పనిచేసే స్థలం | శ్రీకాకుళం |
| విద్యార్హత | B.COM |
| ప్రాధాన్యత | డిగ్రీ, తెలుగు రాష్ట్రాలు, స్నేహపూర్వక కుటుంబం |

| | |
|---|---|
| పేరు | అష్టలక్ష్మీ మాన్విత |
| ఇంటిపేరు | పట్నాయకుని |
| తండ్రి పేరు | పి.వి.ఎస్.ఎస్.ప్రసాద్ |
| గోత్రం | కాస్యప |
| పుట్టిన తేది | 21-Mar-1999 |
| నక్షత్రం | కృత్తిక |
| ఎత్తు | 5' 2" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి క్యాప్-జెమిని |
| పనిచేసే స్థలం | బెంగుళూరు |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్. యుఎస్ & విదేశాలలో, |



| | |
|---|---|
| పేరు | సూర్య నారాయణ్ |
| ఇంటిపేరు | బలివాడ |
| తండ్రి పేరు | కాళీ చరణ్ పట్నాయక్ |
| గోత్రం | శాండిల్య |
| పుట్టిన తేది | 12-Feb-1995 |
| నక్షత్రం | ధనిష్ఠ |
| ఎత్తు | 5' 8" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి న్యూజెన్ సాఫ్ట్వేర్ టెక్. |
| పనిచేసే స్థలం | నోయిడా, ఢిల్లీ |
| విద్యార్హత | MCA |
| ప్రాధాన్యత | ఒరిసా, ఏదైనా ఉద్యోగం, డిగ్రీ కంటే ఎక్కువ |

| | |
|---|---|
| పేరు | రోహిత్ |
| ఇంటిపేరు | బలివాడ |
| తండ్రి పేరు | రవి పాత్రో బలివాడ |
| గోత్రం | శాండిల్య |
| పుట్టిన తేది | 13-Jun-1993 |
| నక్షత్రం | ఉత్తరాభద్ర |
| ఎత్తు | 5' 6" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి వెరిజోన్ యుఎస్ఏ |
| పనిచేసే స్థలం | నాష్ విల్లే అమెరికా |
| విద్యార్హత | MS |
| ప్రాధాన్యత | BE లేదా B టెక్ |

| | |
|---|---|
| పేరు | ప్రేమ్ స్వరూప్ |
| ఇంటిపేరు | కల్లెపల్లి |
| తండ్రి పేరు | బాబా అమర్ శేఖర్ |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 18-Nov-1989 |
| నక్షత్రం | చిత్త |
| ఎత్తు | 6' |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి విసోనెట్ టెక్ |
| పనిచేసే స్థలం | బెంగుళూరు |
| విద్యార్హత | MCA |
| ప్రాధాన్యత | బిటెక్ పైన, పాన్-ఇండియా, |

| | |
|---|---|
| పేరు | సుధీర్ కుమార్ |
| ఇంటిపేరు | చౌదరి |
| తండ్రి పేరు | సి.హెచ్.నాగభూషణరావు |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 5-Jun-1991 |
| నక్షత్రం | శతభిష |
| ఎత్తు | 5' 9" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి కాగ్నిజెంట్ |
| పనిచేసే స్థలం | బెంగుళూరు |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | DOB-92-95; |

| | |
|---|---|
| పేరు | యశ్వంత్ సూర్య |
| ఇంటిపేరు | రావిపల్లి |
| తండ్రి పేరు | కే.శే. ఆర్.ప్రదీప్ కుమార్ |
| గోత్రం | శాండిల్య |
| పుట్టిన తేది | 16-Feb-1993 |
| నక్షత్రం | మూల |
| ఎత్తు | 5' 9" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి రిలయన్స్ |
| పనిచేసే స్థలం | వైజాగ్ |
| విద్యార్హత | MBA |
| ప్రాధాన్యత | |

### మరిన్ని ప్రొఫైల్స్ ఆన్ లైన్ లో

ఈ పేజీలో కొన్ని ప్రొఫైల్స్ మాత్రమే ఇవ్వడం జరిగింది, కేవలం మీకు ఒక అవగాహన ఇవ్వడానికే. ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి:

https://skiv.online/VivahaVedika/

SISTAKARANAM IKYAVEDIKA

ONE DIGITAL PLATFORM FOR ALL SISTAKARANAMS

*ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి: https://skiv.online/VivahaVedika/ ... వివరాలకు సంప్రదించండి: నరేష్ దళిమంత్రి - 96405 67625*

# భువన కరణం

## శ్రీమతి నాగశ్రీ బలధారి స్పూర్తిదాయక ప్రయాణం





తన ప్రధాన వృత్తిగా టీచింగ్/లెక్చరర్‌గా ఉండటమే కాకుండా, శ్రీమతి నాగశ్రీ బలధారి వైవిధ్యమైన నైపుణ్యాలు మరియు అభిరుచులను కలిగి ఉన్నారు. శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక సమతుల్యతను సాధించడంలో ఇతరులకు సహాయం చేయడంలో ఆమె మక్కువ చూపుతుంది. శాస్త్రీయ నృత్యకారిణిగా మరియు నటిగా, ఆమె ప్రేక్షకులపై శాశ్వత ప్రభావాన్ని చూపే శక్తివంతమైన మరియు భావోద్వేగ ప్రదర్శనలను సృష్టిస్తుంది. టోస్ట్‌మాస్టర్స్ ఇంటర్నేషనల్‌తో ఆమె ప్రమేయం ఆమె పబ్లిక్ స్పీకింగ్ మరియు లీడర్‌షిప్ స్కిల్స్‌ను పెంపొందించుకోవడానికి వీలు కల్పించింది, ఆమెను సమర్థవంతమైన, డైనమిక్ మరియు ఆకర్షణీయమైన ప్రతినిధిగా చేసింది. చివరగా, ఆధ్యాత్మిక మరియు ప్రేరేపిత పబ్లిక్ స్పీకర్‌గా, ఆమె తన వ్యక్తిగత అనుభవాలు మరియు అంతర్దృష్టులను ఇతరులను వారి లక్ష్యాల వైపు స్పూర్తినివ్వడానికి మరియు ప్రేరేపించడానికి ఉపయోగిస్తుంది. యాంకర్‌గా పబ్లిక్ స్టేజీలపై పలు కార్యక్రమాలను నిర్వహించింది. ఆమె కూడా ఒక అభ్యాసకురాలు మరియు సనాతన ధర్మం యొక్క న్యాయవాది, ఇది నీతి మరియు ధర్మంతో జీవించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. ఆమె ప్రతిభావంతులైన షార్ట్ ఫిల్మ్ మేకర్ మరియు కథా కథనాల పట్ల బలమైన అభిరుచి ఉన్న రచయిత.








1. కళాతపస్వి శ్రీ కె. విశ్వనాథ్ గారి ఆశీస్సులు. | 2. శ్రీ S. P. బాలసుబ్రహ్మణ్యం నుండి ఉత్తమ నృత్య స్వరకర్త అవార్డు. | 3. సర్టిఫికేట్ ఆఫ్ ఎక్సలెన్స్ 4 స్టార్స్. | 4. సావిత్రి భాయి పూలే అవార్డ్ 2021. | 5. గాంధీజీ ప్రసంగానికి రాష్ట్ర 2వ బహుమతి. | 6. బి. ఎడ్. బంగారు పతకం.





1. హైదరాబాద్‌లోని శిష్టకరణముల AISKA సమావేశంలో యాంకరింగ్ | 2. మొదటి పుస్తకం ఆవిష్కరణ సమయం లో.

**కీలక విజయాలు :**

- బి. ఎడ్. లో గోల్డ్ మెడల్ విజేత.
- గాంధీ అధ్యయన కేంద్రం నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో రాష్ట్ర 2వ స్థానం.
- శ్రీజ డ్యాన్స్ విద్యార్థులచే 150కి పైగా రంగస్థల ప్రదర్శనలు.
- "ఊహలు ఊసులు" రచయిత (2022లో ప్రచురించబడింది)
- 2022లో ఆదరణ సంక్షేమ సంఘం నుండి 'వీరనారి మణి సేవా పురస్కార్' అవార్డు.
- 2021లో జీవ నది ఫౌండేషన్ నుండి 'పవిత్ర సింధు నాది జాతియ పురస్కారం'.
- 2020లో లెజెండ్ Z సోషల్ సర్వీస్ మరియు కల్చరల్ ఆర్గనైజేషన్ నుండి 'సావిత్రి బాయి పూలే అవార్డు'.
- వీవ్ (WEAVE) నుండి శాస్త్రీయ నృత్య ప్రదర్శనలో 'ప్రైడ్ ఆఫ్ హైదరాబాద్'.
- 2022లో అంతర్జాతీయ తెలుగు టోస్ట్ మాస్టర్స్ నుండి 'ప్రసంగ కిరీటి' పురస్కారం.
- శ్రీ శ్రీనివాస స్పిరిచువల్ సైన్స్ అకాడమీలో 'ఎథికల్ అండ్ యోగిక్ ఎక్సలెన్స్ లెవల్-1' పూర్తి చేశారు.
- ఆదిత్య బిర్లా క్యాపిటల్ ద్వారా అడ్వైజర్స్ కోసం గోల్డెన్ స్టార్స్ వార్షిక యాక్టివేషన్ ఇనిషియేటివ్ 2017-18లో ఎక్సలెన్స్ సర్టిఫికెట్ లభించింది.
- నృత్యం, క్రీడలు, ఆటలు మరియు ఇతర ఈవెంట్‌లలో అనేక బహుమతులు మరియు సర్టిఫికేట్‌లను సాధించారు.
- "భారతదేశంలో ఎన్నికల సంస్కరణలు" అనే అంశంపై జరిగిన జాతీయ సదస్సులో పాల్గొన్నారు.
- సాంస్కృతిక శాఖ నిర్వహించిన కళాపరిచయం వేసవి తరగతులను నిర్వహించారు.








1. ఉత్తమ వక్త. | 2. అష్టావధానం లొ పృచ్ఛకురాలి గా. | 3. అబ్దుల్ కలాం ప్రాజెక్ట్‌లో సుదర్శన ఆచారి గారితో కలిసి పనిచేశారు | 4. గ్రామ గ్రామలలో ధ్యాన ప్రచారం లో భాగం.

# భువన కరణం

## శ్రీమతి నాగశ్రీ బలధారి స్ఫూర్తిదాయక ప్రయాణం (2వ పేజీ కొనసాగింపు)





1. 'నువ్వు'తో 'నేనే' | 2. స్వామి వివేకానంద గురించి పరీక్ష నిర్వహించడం. | 3. వేసవి తరగతులలో ధ్యానం బోధించడం.





4. విద్యార్థులతో నృత్య తరగతిలో. | 5. అందరూ ఒక్కటే! | 6. మనమంతా భారతీయులమే!









7. బాలల దినోత్సవం. | 8. ప్రసంగం –సనాతన ధర్మం. | 9. ఇంపాక్ట్ వేదికపై ప్రేరణాత్మక ప్రసంగం. | 10. కులు మనాలి యాత్ర. | 11. PSSM యొక్క 18 సూత్రాల గురించి స్టేజ్ షో. | 12. ధ్యాన సమయం.

కుటుంబ సమయం








**చదువు:**

- ఆంధ్రా యూనివర్శిటీ నుండి ఎం. ఎ., బి. ఎడ్.
- కళింగ విశ్వవిద్యాలయం నుండి ఎం. ఎ. ఎడ్.
- పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం నుండి కూచిపూడి నృత్యంలో సర్టిఫికేట్.
- లీడ్ ఇండియాలో ట్రైనీల సర్టిఫైడ్ ట్రైనర్.
- ఇంపాక్ట్ ప్రోగ్రామ్ ద్వారా పబ్లిక్ స్పీకర్‌గా శిక్షణ పొందారు.
- యోగా భారతి ట్రస్ట్ నుండి సర్టిఫైడ్ యోగా శిక్షకులు.

**అనుభవం :**

- 24 సంవత్సరాల బోధన అనుభవం.
- లెక్చరర్‌గా 3 సంవత్సరాలు.
- 'శ్రీజ విద్యాసంస్థల' కార్యదర్శి, కరస్పాండెంట్ గా పదేళ్లు
- ఆధ్యాత్మిక మరియు ప్రేరణాత్మక ప్రజా వక్తగా 7 సంవత్సరాల అనుభవం.
- ఏబీఎస్ఎల్ఐ ఫైనాన్షియల్ అడ్వైజర్గా 6 ఏళ్ల అనుభవం.
- షార్ట్ ఫిల్మ్ మేకర్ గా, రైటర్ గా 5 సంవత్సరాల అనుభవం.
- టోస్ట్ మాస్టర్స్ ఇంటర్నేషనల్ సభ్యురాలిగా 2 సంవత్సరాలు.
- బాలవికాస్ క్లాసులు నడపడంలో 29 ఏళ్ల అనుభవం.

# ప్రతిభాస్థలి

## సుస్థిర కళాకృతులు, ముంబాయికి చెందిన శ్రీమతి వత్సల రావు నుండి



సరైన పద్ధతులతో మంచి ఆలోచనలతో ప్రకృతి సిద్ధమైన పదార్ధాలతో, తిరిగి ఉపయోగించదగిన పదార్ధాలతో సృజనాత్మక కళాఖండాలుగా రూపుదిద్దిన ఆమె ఆలోచనా పటిమ స్థిరమైనది. కళలపట్ల ఆమెకున్న విశ్వాసమే ఇంతవరకు పయనింపచేసింది. ఇది ఒక అద్భుత పరిమాణం. Ms. వత్సలరావు జె. జె. కాలేజ్ ఆఫ్ ఫైన్ మరియు కమర్షియల్ ఆర్ట్స్ (ముంబయి) నుండి కమెర్షియల్ గ్రాడ్యుయేట్. కళల పరంగా వివిధ రకాల పద్ధతులను అన్వేషించింది. అక్యూవర్ కన్సల్టింగ్ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ గా తన వృత్తి పరమైన ఉద్యోగంలో నిమగ్నమై వున్నప్పటికీ ఆమెలో నున్న అభిరుచి అభినందనీయం. "లేఖ"ఆమె రూపొందించిన నైపుణ్యమైన కళాఖండాలలో కొన్నిటిని ఆనందంగా పంచుకుంటున్నది.





+వెన్నకు చుట్టిన కాగితంతో తయారు చేసిన దీపాలు విలక్షణంగా, ఆధునికంగా కనబడుతాయి.



+జనపనారతో దీపాలంటే ఆమెకు ఇష్టం. జనపనార దారం, గుడ్డముక్కలను ఉపయోగించి రకరకాల దీపాలను సృష్టించడానికి వివిధ పద్ధతులను అన్వేషిస్తారు.





+ వినియోగంలో లేని పాత రైల్వే ట్రాక్ లాగ్ లతో తయారు చేసిన స్లీపర్ లాగ్ సెంటర్ పీస్. అందంగాను, ఉపయోగకరంగాను ఉండే ఇది ఒక ప్రత్యేక ఉపకరణము.

+పాలరాయి తో చేపలు ఆకారంలో కొవ్వొత్తి స్టాండ్.

+ టేబిల్ టాప్ (మేజా బల్ల) మధ్యలో ఉపయోగించిన చెట్టు దుంగ ముక్క

+గోడపై జనపనార పెయింటింగ్ - సాండ్ విచ్ గ్లాస్ లో నృత్యభంగిమలో బొమ్మల జంట.





+ ఆమె ఇంట్లో చేసిన కొవ్వొత్తులు సాధారణంగా మనం కొని వాడే సుగంధపు కొవ్వొత్తులు కాలగా మిగిలిన మైనం. ఆమె తన స్నేహితులనుండి అలా మిగిలిన మైనాన్ని తీసుకుని, వాటితో మరల అందమైన కొవ్వొత్తులను తయారు చేస్తారు. ఇవి స్నేహితులకు తగిన బహుమతిగా ఇవ్వవొచ్చు.





*(అనువాదం: జె విజయ కుమారి)*

# ప్రతిభాస్థలి

## చిత్ర కళలో చిరంజీవి రిషిత ప్రతిభ

ఈ నెల లేఖలో బెంగళూరులోని నారాయణ స్కూల్స్‌లో IXవ తరగతి చదువుతున్న చిరంజీవి రిషిత కళాఖండాలు ఉన్నాయి. ఆమె చదువుతో పాటు ఈత నేర్చుకుంది, మార్షల్ ఆర్ట్స్ మరియు బ్యాడ్మింటన్ అభ్యసించింది. చదువులో మంచి విద్యార్థిని, సివిల్స్ చేయాలన్నది ఆమె ఆశయం. ఆమె AIPSKA వర్కింగ్ ప్రెసిడెంట్ & AISKA వైస్ ప్రెసిడెంట్ అయిన ఖరగ్‌పూర్‌కి చెందిన శ్రీ వాడాడ ఉమా మహేశ్వర రావు గారి మనుమరాలు.

*(అనువాదం: శ్రవణ్ రాయగఢ)*




## కుండి కి సోలార్ లాంప్ తో సొబగులు





డా. ఆరాణీ క్రొవ్విడి/ డా. ఆరాణీ డబ్బిరు పట్నాయక్, న్యూయార్క్, USAలో ఇంటర్నల్ ఫిజిషన్ గా స్థిరపడ్డారు. వారికి 9వ తరగతి మరియు 7వ తరగతి చదువుతున్న ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ఆమె హోమ్ డిపో నుండి కొనుగోలు చేసిన పురాతన ప్లాంట్ స్టాండ్, ఆరు క్రిస్టల్ వాజ్‌లు మరియు సోలార్ ల్యాంప్‌ల నుండి క్యాప్‌లను ఉపయోగించి ఈ అద్భుతమైన సోలార్ డిస్‌ప్లేను ఏర్పాటు చేసారు. ప్రారంభంలో, ఆమె దానిని బయట ఉంచారు. కానీ ఆమె తరచూ ప్రయాణిస్తుండడం వల్ల దానిని కిటికీ పక్కన ఉంచడం జరిగింది. తద్వారా ఇది పగటిపూట ఛార్జ్ చేయబడుతుంది మరియు రాత్రికి లైట్లు స్వయంచాలకంగా వస్తాయి. మొక్క స్టాండ్‌లోని స్పైరల్ నిచ్చెన మరియు సంక్లిష్టంగా కత్తిరించిన స్ఫటికాలు మొక్క అందాన్ని ద్విగుణీకృతం చేస్తున్నాయి.

*(అనువాదం: శ్రవణ్ రాయగఢ)*

# వ్యవస్థాపక సీమ

## యస్ ఆర్ కె కేటరర్స్ అండ్ ఈవెంట్స్

విశాఖపట్నం కూర్మన్నపాలెం వాస్తవ్యులు శిష్టకరణ యువ వ్యాపారవేత్త శ్రీ నిడగంటి కౌశిక్ (సన్నాఫ్ శ్రీ నిడగంటి మురళీపట్నాయక్), యస్.ఆర్.కె కేటరర్స్ మరియు ఈవెంట్స్ వ్యాపారాన్ని స్థాపించి విజయవంతంగా నడుపుతున్నారు. కస్టమర్లకు వారికి నచ్చినవిధంగా సేవలందించి మెప్పుపొందుచున్నారు. మీ అవసరాలకు వీరి సేవలు వినియోగించుకోగలరు.






# ఆరోగ్యమస్తు

## మెదడుకు ముప్పు - ప్రపంచ స్కిజోఫ్రీనియా దినం (మే 24) పై అవగాహన - డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు



స్కిజో ఫ్రీనియా మెదడుకు సంబంధించిన తీవ్రమైన మానసిక వ్యాధి. ఇది స్త్రీ పురుషులు ఇద్దరికీ వస్తుంది, ముఖ్యంగా 16 నుండి 30 సంవత్సరాల మధ్యలో వస్తుంది, పురుషులకు చిన్న వయసులోనే వచ్చే అవకాశం ఉంది, దీనికి వైద్యం ట్రీట్మెంట్ అవసరము, ఇందులో దీర్ఘకాలం ఐంచుమించు రెండు సంవత్సరాలు మందులు వాడాలి, ఇందులో ముఖ్యంగా ఆలోచనలు భావోద్వేగాలకు ఆటంకం కలగడము, కనిపిస్తుంది.

లక్షణాలు ఏమనగా- లేనివి ఉన్నట్లు ఊహించుకోవడం, అనుమానాలు, దీని మీద అవగాహన లేకపోవడం, ఒంటరిగా ఉండి నలుగురితో కలవలేకపోవడము, అందరూ తన గురించే మాట్లాడుతున్నారని ఊహించుకోవడం, ఆత్మహత్య ప్రయత్నం, ఎటువంటి స్పందన లేకుండా ఉండడం, జ్ఞాపకశక్తి లోపించడము, తను ఎవరో బెదిరిస్తున్నారు తిడుతున్నారు అని అనడం, అనుమానం ఉన్న వారిపై దాడి చేయడము, వాడికి ఏవో చెవుల్లో మాటలు వినపడుతున్నాయి అని చెప్పడం, ఎక్కువగా ఆసందర్భంగా మాట్లాడడం, భోజనంలో విషం కలిపారని అనడం, శరీరం మీద ఏదో పాకినట్టు ఉందన్న అనడం, కళ్ళ ముందు ఏమీ లేకుండా వాళ్లకు ఏదో కనిపిస్తుంది, ఈ లక్షణాల్ని గ్రామాలలో చేతబడి అని నీ మూఢనమ్మకాలతో ఉండటం, మొదలైనవి.

కారణాలు ఏమనగా - కచ్చితంగా కారణం అంటూ తెలియదు, కానీ మెదడులోని న్యూరో ట్రాన్స్మిటర్ అసమతుల్యత వలన, డోపమైన్ అనే న్యూరో ట్రాన్స్ మీటర్ అతిగా స్పందించడం వలన నరాలు అధిక స్పందించి ఈ లక్షణాలు కనబడతాయి, జన్యుపరమైన కారణాల వలన కుటుంబంలో ఒక్కరికి ఉంటే 8 నుండి 10 శాతం కుటుంబంలో ఇద్దరికి ఉంటే 20 నుండి 30% ఈ జబ్బు వచ్చే అవకాశం ఉంది. వైద్యం ఏమనగా- ఈ వ్యాధిని ప్రారంభంలోనే గుర్తించి చికిత్స చేస్తే ఇదేం ప్రాణాంతకమైన వ్యాధి కాదు, కాకపోతే మందులు దీర్ఘకాలం వాడాలి చాలామంది మందులు ఒకరోజు వేసి మరొక రోజు వేయకపోవడం అలా చేస్తుంటారు, కచ్చితంగా మానసిక వ్యాధి నిపుణుల పర్యవేక్షణలో ఉండాలి, కనుకనే ప్రతి సంవత్సరము ఈ స్కిజో ఫ్రీనియా వ్యాధిపై అవగాహన కొరకు జబ్బు పట్ల ప్రజలకు ఉన్న అపోహలను తొలగించడానికి ఈ జబ్బు ఉందంటే చుట్టుపక్కల వాళ్ళు ఏమి అనుకుంటారేమోనని వైద్యం ఇప్పించకపోవడం వలన ఈ స్కిజ్ ఫ్రినియవ్యాధి ముదురుతోంది.

ఈ స్కిజో ఫ్రీనియా దినము జరుపుతున్నారని ప్రజలలో పూర్తి అవగాహనకు, ది పి.ఎం.పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా కన్వీనర్ - విశాఖ జిల్లా - సామాజిక ప్రజా వైద్యులు - డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు సమాజ సేవలో భాగంగా పూర్తిగా ఈ వ్యాధిపై అల్లిపురంలో జరిగిన అవగాహన శిబిరంలో అవగాహన కలిగించారు.

## వివిధ రకాల రొట్టెలు




## కండ్ల కలక ఎలా వస్తుంది? ఇది రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? ఒకవేళ వస్తే ఏం చేయాలి?

ఈ రోజుల్లో కండ్ల కలక (పింక్-ఐ) కలకలం సృష్టిస్తోంది. వర్షాలు కురవడం, వాతావరణంలో మార్పులు సంభవించడంతో వస్తున్నది. ఇదీ ప్రధానంగా వైరస్, బ్యాక్టీరియా, అలర్జీ కారణంగా వేగంగా వ్యాప్తి చెందుతున్నది. అడెనో వైరస్ కారణంగా వస్తుండగా. స్కూళ్లు, హాస్టళ్లు, జన సమూహం ఉన్న ప్రాంతాల్లో అధికమవుతున్నది.



వైరస్, బ్యాక్టీరియా ద్వారా వస్తే చూపు దెబ్బతినే ప్రమాదం ఉంది. అలర్జీ ద్వారా వస్తే తేలికగా తగ్గిపోతుందని వైద్యులు తెలుపుతున్నారు. మందులు, ఐ డ్రాప్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులో ఉంచిందంటున్నారు. ప్రధానంగా కంగారు పడాల్సిన పనిలేదని, వచ్చిన వారు ఐసోలేట్ అయితే సులభంగా కట్టడి చేయవచ్చని సూచిస్తున్నారు. ఇప్పటికే జిల్లా వైద్యశాఖ అధికారులు అవగాహన కల్పిస్తూ. నివారణకు చర్యలు తీసుకున్నారు.

కండ్ల కలక వచ్చిన వారి కండ్లలోకి చూస్తే ఇది వ్యాప్తి చెందదు. పింక్-ఐ వచ్చిన వారు ఉపయోగించిన వస్తువులను మనం ఉపయోగించినా, వారు తాకిన వాటిని మనం తాకినా. వారితో కరచాలనం చేసినా. చేతులు శుభ్రం చేసుకోవాలి. అలా చేతులు కడుక్కోకుండా అలానే మన కండ్లను తుడుచుకోవడం, తాకడం చేస్తే వస్తుంది. కాంటాక్ట్ లెన్స్ వాడే అలవాటున్న వారు వాటిని సరిగ్గా శుభ్రం చేసుకోకపోవడం కారణంగా వస్తోంది. స్కూళ్లు, జన సమూహాల్లో ఏ ఒక్కరికి వైరస్ వచ్చినా మిగిలిన వారికి వేగంగా వ్యాపిస్తోంది.

**ఈ లక్షణాలుంటే కండ్ల కలక వచ్చినట్లే:**

ఒక కన్ను లేదా రెండు కండ్లు ఎర్రగా మారడం,

కండ్లలో మంట నొప్పి లేక దురద,

కనురెప్పలు వాపురావడం,

కంటి రెప్పలు అతుకున్నట్లు అనిపించడం (ఉదయం నిద్రలేచే సరికి ఎక్కువ ఊసులతో కను రెప్పలు అతుక్కొని ఉండడం),

వెలుతురును చూడలేక పోవడం. కళ్ల నుంచి నీరు, చిక్కటి ద్రవం కారడం, *

బ్యాక్టీరియా కారణంగా కండ్ల కలక వస్తే కళ్లలో నుంచి చీము వచ్చే అవకాశం ఉంది. అలా వచ్చినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే చూపు కోల్పోవచ్చు.

కండ్ల కలకకు కారణమయ్యే వైరస్‌తో సాధారణ జలుబు వస్తుంది. చిన్న పిల్లలకు జ్వరం కూడా రావచ్చు.

**వచ్చిన వారికి ఈ జాగ్రత్తలు తప్పనిసరి**

కండ్ల కలక వచ్చిన వారు కండ్లు నలపడం, కంట్లో చేతులు పెట్టడం చేయొద్దు

శుభ్రమైన టిష్యూ లేక కర్చీఫ్ వాడి కండ్లు తుడుచుకోవాలి. వేడి నీళ్లలో వాటిని శుభ్రం చేసుకోవాలి

నల్లటి అద్దాలు ధరించాలి. తద్వారా వైరస్ వేరే వారికి వ్యాపించక అయిపోవాలి. వైరస్ వచ్చిన వారు వేరు గదిలో ఉండడం ద్వారా ఇంట్లో కర్చీఫ్ వేరే వారు వాడ కండ్ల కలక వచ్చిన వారి కండ్లలోకి చ వారితో కరచాలనం చేస వస్తుంది. కాంటాక్ట్ లెన్స్ వాడే అల కండ్ల కలకకు సంబంధించి పీహెచ్‌సీల వైద్యులు రోజు హాస్టల్స్ విజిట్ చేయాలని ఆదేశించాం. వారికి కావల్సిన మెడిసిన్ కూడా అందుబాటులో ఉంచాం. కావల్సినన్ని ఐ డ్రాప్స్ అందుబాటులో ఉంది.

అపోహలు నమ్మొద్దు రాకుండా కట్టడి చేయడం అన్నిటికంటే ఉత్తమం.

*సేకరణ _జె. వి చంద్రబాబు*

# భూగ్రహాన్ని కాపాడుదాం

## పర్యావరణ సమస్యలు (2వ భాగం కొనసాగింపు)



అన్ని జీవితాలకు అస్తిత్వ విలువ ఉంది. ఎలుగుబంటి అయినా వానపాము అయినా ప్రాణం మనకు ఎంత ముఖ్యమైనదో వాటికీ అంతే ముఖ్యం. మన విశాలమైన మరియు అద్భుతమైన గ్రహం యొక్క పనితీరును అర్థం చేసుకోగల సామర్థ్యం ఉన్న ఉన్నతమైన జీవిగా, ఇతర సహజమైన జీవ స్వరూపాల జీవించే హక్కును సాధ్యమైనంత ఎక్కువగా సంరక్షించే నైతిక మరియు పర్యావరణ బాధ్యత మనపై ఉంది. గత దశాబ్దాలలో 'ఆధునికీకరించబడిన' దేశాల ప్రజలు అలవాటు పడిన భౌతిక, విపరీత జీవనశైలి మన గ్రహం పరిమితంగా ఉన్న సహజ వనరులను క్షీణింపజేస్తుంది. మన చర్యలు మనం నివసించే సహజ ప్రపంచం యొక్క స్థితికి ప్రత్యక్ష కారణ-ప్రభావ సంబంధాన్ని కలిగి ఉంటాయి. ఒక వ్యక్తి ఒక మార్పును చేపట్టి, మరొకరిని మార్పులు చేయడానికి ప్రభావితం చేసి, ఆలా ప్రతి ఒకరు మరొకరిని ప్రభావితం చేయగలిగితే, ఎంత సాధించవచ్చో ఊహించండి.

**అధిక జనాభా** :మానవ జనాభా పెరుగుతూనే ఉండటంతో, పర్యావరణంపై మరింత ఒత్తిడి ఏర్పడుతుంది. ఆ జనాభాకు మనుగడకు మరిన్ని వనరులు (నీరు, శక్తి, ఆహార ఉత్పత్తి, భూమి) అవసరమవుతాయి, అవస్థాపనకు చోటు కల్పించడానికి మరింత అరణ్యం తీసుకోబడుతుంది, మరింత" వస్తువు "ఉత్పత్తి చేయబడుతుంది మరియు మరింత కాలుష్యం సృష్టించబడుతుంది. వృద్ధిని మనం నియంత్రించలేకపోయినా, మన కంటే తెలివిగా ఎంపిక చేసుకునే మరింత విద్యావంతులైన మరియు బాధ్యతాయుతమైన తరాన్ని మనం ఖచ్చితంగా పెంచగలం.



చిత్ర మూలం:

https://siwi.org/latest/celebrate-biodiversity-day-by-remembering-water/

**జీవవైవిధ్యం కోల్పోవడం** :అనుసంధానించబడిన, విభిన్నమైన మరియు విస్తృతమైన పర్యావరణ వ్యవస్థలు వాతావరణాన్ని స్థిరీకరించడంలో సహాయపడతాయి మరియు పెరుగుతున్న ఉద్గారాల ద్వారా శాశ్వతంగా మార్చబడిన ప్రపంచంలో అభివృద్ధి చెందడానికి మంచి అవకాశం ఉంటుందని నిపుణులు అంటున్నారు. మన గ్రహం మీద ఉన్న అన్ని జాతులు అనేక, అనంతమైన మార్గాల్లో ఒకదానితో ఒకటి అనుసంధానించబడి ఉన్నాయని మనకు తెలుసు. ఒక జాతిని కోల్పోవడం వల్ల మిగిలిన వ్యవస్థపై విపత్కర డొమినో ప్రభావాలు ఉంటాయి - ప్రాణనష్టం, పర్యావరణ సమతుల్యత, అలాగే ఆహారం, ఔషధం మరియు భవిష్యత్తులో ఉపయోగపడే ఇతర శాస్త్రీయ సమాచారం కోల్పోవడం. ఉదాహరణకు, పరాగ సంపర్కాలుగా వాటి పాత్రతో, తేనెటీగ జనాభా క్షీణత పర్యావరణం మరియు ఆహార ఉత్పత్తి రెండింటిపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది.

***నీవు ఏమి చేయగలవు?***

ప్రముఖ అమెరికన్ ఆహార రచయిత మైఖేల్ పోలన్ సూచించినట్లుగా, మనం 1) సంపూర్ణ ఆహారాలు, 2) ఎక్కువగా మొక్కలు మరియు 3) ఎక్కువగా తినకూడదు. నైతిక, ఆరోగ్యం మరియు పర్యావరణ కోణం నుండి, ఇది మంచి సలహా-మొక్కలు ఆరోగ్యానికి మంచివి; మొక్కలను తినడం వల్ల జంతువుల బాధలు తగ్గుతాయి మరియు మొక్కల ఆహారాన్ని పెంచడం వల్ల పర్యావరణ ప్రభావం తక్కువగా ఉంటుంది, ఎందుకంటే ఇది తక్కువ నీరు, తక్కువ శక్తి మొదలైనవి ఉపయోగిస్తుంది.

***నీవు ఏమి చేయగలవు?***

మీరు చూసిన జీవవైవిధ్యంపై స్థానిక ప్రభావాలు ఏమిటి? మీ భౌగోళిక ప్రాంతంలో శ్రద్ధ వహించాల్సిన మొక్క లేదా జంతువు/పక్షి జాతులు ఉండవచ్చు. బహుశా మీరు అనుకోకుండా మీ తోటపని ప్రయత్నాలలో ఒక ఆక్రమణ జాతుల ప్రచారాన్ని ప్రోత్సహిస్తున్నారు. మీ ప్రాంతంలో స్థానిక పక్షులు మరియు క్రిట్టర్‌లకు సహాయపడే స్థానిక మొక్కలను నాటండి మరియు మీ ప్రాంతంలో జీవవైవిధ్యం యొక్క గొప్పతనాన్ని పెంచుతుంది.



చిత్ర మూలం:

https://siwi.org/latest/celebrate-biodiversity-day-by-remembering-water/

**కాలుష్యం మరియు వ్యర్థాలు:**

అవార్డు గెలుచుకున్న చలనచిత్రం, ట్రాష్డ్‌లో, నటుడు జెరెమీ ఐరన్స్ మనం జీవఅధోకరణం చెందని, ప్లాస్టిక్ చెత్తతో మన గ్రహాన్ని నెమ్మదిగా కానీ ఖచ్చితంగా ఎలా చెత్తకు గురి చేస్తున్నామో, తద్వారా మొక్కలు, జంతువులు మరియు మానవుల ఆరోగ్యాన్ని ఎలా దెబ్బతీస్తున్నామో డాక్యుమెంట్ చేశాడు. యూనివర్శిటీ ఆఫ్ కాలిఫోర్నియా, శాన్ డియాగో పరిశోధకులు ఒక అధ్యయనాన్ని రూపొందించారు, ఇది పసిఫిక్ మహాసముద్రంలోని ఒక ప్రాంతంలోని చేపలలో తొమ్మిది శాతానికి పైగా వాటి కడుపులో ప్లాస్టిక్ వ్యర్థాలను కలిగి ఉందని వెల్లడించింది. కేవలం ఆ ప్రాంతంలోనే ఏటా 24, 000 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు చేరుతున్నాయని అధ్యయనం అంచనా వేసింది.

***నీవు ఏమి చేయగలవు?***

దురాశకు రీసైక్లింగ్ పరిష్కారం కాదు. తగ్గించుట మరియు పునర్వినియోగం అంశాలను మర్చిపోవద్దు, 'REDUCE' అత్యంత ముఖ్యమైనది. మీరు కొనుగోలు చేసే ఉత్పత్తులను ప్రశ్నించండి, సమాచారం ఉన్న కస్టమర్‌గా ఉండండి- మీరు ఉపయోగిస్తున్న ఉత్పత్తి లేదా సేవ యొక్క 'పర్యావరణ ధర' ఎంత. మీ శక్తి వినియోగంపై అవగాహన కలిగి ఉండండి- ఆ పరికరాలను అన్‌ప్లగ్ చేయండి, వాటిని ఆపివేయండి, ఆ లైట్లు, ఫ్యాన్‌లను ఆఫ్ చేయండి, స్థలం మూసివేయబడినపుడు ఎయిర్ కండిషనింగ్ ఉత్తమంగా పనిచేస్తుంది. డ్రైవింగ్‌కు బదులుగా నడవడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. కొత్త పరికరాలు (సెల్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు



చాలా విలువైన ఖనిజాలను ఉపయోగిస్తాయి, అవి పర్యావరణపరంగా చాలా ప్రభావితంగా ఉంటాయి) ప్రతి కొత్త అప్‌గ్రేడ్‌తో భర్తీ చేయవలసిన అవసరం లేదు. ఫాస్ట్ ఫ్యాషన్ (తాజా కాలానుగుణ స్టైల్స్‌తో కూడిన వార్డ్‌రోబ్‌లు) వ్యర్థాలు మరియు పల్లపు ప్రాంతాలకు అతిపెద్ద సహకారి. .

చిత్ర మూలం:

https://education.nationalgeographic.org/resource/pollution

మూలాలు:

https://inhabitat.com/7-biggest-threats-to-the-environment-why-we-still-need-earth-day/

https://systemschangealliance.org/the-six-most-serious-environmental-threats-facing-our-planet/

https://www.theguardian.com/environment/2021/oct/14/five-biggest-threats-natural-world-how-we-can-stop-them-aoe



*- సుమతి ఐలవాడ,*

*యు ఎస్ ఎ*

*(ఏప్రిల్ 2023 వ్యాసం కొనసాగింపు )*

# మీ మాట!

## లేఖ పాఠకులకు పిలుపు

- “మీ మాట” అనేది పాఠకులు వారి సంతోషం, కోరిక, సూచనలు, భావోద్వేగాలు, వేదన, విమర్శ మొదలైనవాటిని పూర్తిగా శిష్టకరణాల అభివృద్ధికి సంబంధించిన ఒక పేజీ.
- మన కమ్యూనిటీ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అభిప్రాయాలు, సూచనలు మరియు లేఖ నుండి అంచనాలను కూడా వ్యక్తపరచవచ్చు.
- మీ ఉత్తరము మీకు అనుకూలమైన ఆంగ్లం, తెలుగు లేదా రెండింటిలోనూ ఉండవచ్చు. విషయానికి శీర్షిక (హెడ్డింగ్) ఉండాలి. పంపినవారు తప్పనిసరిగా అతని/ఆమె పూర్తి పేరు, SK అసోసియేషన్‌లో పదవి ఏదైనా ఉంటే, స్థలం మరియు ఫోన్ నంబర్‌ను తప్పనిసరిగా పేర్కొనాలి.
- ప్రచురణ నుండి ఏదైనా ఉత్తరాన్ని తిరస్కరించే హక్కు "లేఖ"కి ఉంది.
- మీరు మీ ఉత్తరాన్ని ఈమెయిల్‌కి lekha@skiv. online లేదా WhatsApp 8712715448 లేదా 8074800939 పంపవచ్చు.

లేఖ మునుపటి సంచికలను శిష్టకరణం ఐక్యవేదిక వెబ్‌సైట్ లో చూడవచ్చు.

## శిష్టకరణ సమాజం యొక్క స్వరపేటిక

ప్రతినెలా మన కమ్యూనిటీకి సంబంధించిన ఆసక్తికరమైన అంశాలు, సంఘటనలతో లేఖ పత్రికను తీసుకురావడంలో మీరు చేస్తున్న కృషిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

ఈ పత్రిక శిష్టకరణ సమాజం యొక్క స్వరపేటిక.

ఇటువంటి శ్రేష్ఠమైన కృషి చేస్తున్నందుకు మీకు మరియు మీ బృందానికి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

*- యు. జె. ఎం. రావు*

## మన సంఘం కార్యక్రమాల కవరేజ్ కి అభినందనలు

ఈ రోజు (7. 8. 2023) ఈ నెల లేఖ డిజిటల్ మాసపత్రిక విడుదల అయింది. ఇందులో విజయనగరం మెగా వివాహ వేదిక, ఢిల్లీ లో మన నాయకులు శ్రీమతి కూరాడ పావని అక్కgaru ఓబీసీ కోసం ముమ్మర ప్రయత్నాలు, శ్రీ జీవియల్ గారికి అభినందనలు, వప్పంగి జానకమ్మ మెమోరియల్, చెస్ కంపిటేషన్, తదితర మన సంఘం కార్యక్రమాలు కవరైయ్యాయని తెలియపరుస్తూ. లేఖ టీమ్ వారికీ అభినందిస్తున్నాం.

*- బలివాడ హరిబాబు*

# మై గ్రాండ్ పేరెంట్

## మాతాతగారు కీ. శే. డబ్బీరు నరసింహమూర్తి పట్నాయక్



మాతాతగారు కీ. శే. డబ్బీరు నరసింహమూర్తి పట్నాయక్ గారు టెక్కలి లో చాలా ప్రముఖమైన వ్యక్తి. వీరి నాన్నగారు లేటు శ్రీ డబ్బీరు కృష్ణచంద్రుడు పట్నాయక్ గారు వీరి తాతగారు లేటు శ్రీ డబ్బీరు వెంకటప్పారావు పట్నాయక్ గారు. వీరి స్వస్థలం జలుమూరు. వీరి చిన్నతాతగారు తర్లాకోట రాజాస్థానంలో మంత్రిగా ఉండేవారట. వీరు జలుమూరులోని ఆనువంశికంగా సంక్రమించిన వ్యవసాయభూములను కౌలుదారులకు తృణానికో పణానికో విక్రయించి టెక్కలి గ్రామానికి గ్రామాంతరం గావించారు. అలా టెక్కలి పట్టణంలోని కృష్ణచంద్రమఠం వీధిలో స్వంతఇంటిని సమకూర్చుకుని నివాసముండేవారు. చిన్న కొంపయినా సరే పదునాలుగుమంది సంతానంతో వచ్చేపోయే చుట్టాలతో. మిత్రులతో కళకళలాడేది. వచ్చినవారెవరూ ఒట్టిచేతులతో తిరిగి వెళ్ళేవారుకారు. వీరు టెక్కలి పట్టణంలో ఉన్న వ్యాపారస్తులందరి ఖాతాలనూ రోజువారీ. వారంవారీ రాస్తూ ఉండేవారు. ఊరిలోని వ్యాపారస్తులు ముఖ్యంగా కోమట్లు. తంగుడు వారు, మోణింగివారు. బరాటంవారు. శాసనపురివారు. అందరి ఖాతాపుస్తకాలు జమాఖర్చులు వీరే రాసేవారు. అప్పట్లో ప్రైవేటు ఛార్టర్డు అకౌంటెంట్లుగానీ. ఆడిటర్లుగానీ చాలా అరుదు. ప్రతిరోజూ రాత్రి 12గం వరకూ ఖాతా పుస్తకాలు రాస్తూ ఉండేవారు. వారిచ్చే తృణమో పణమో తీసుకునేవారు. అదీ కాకుండా కుటుంబం గడవడానికి స్టాంపు వెండరుగా కూడా లైసెన్స్ పొంది ఎంతో నిబద్ధతతో నిజాయితీతో దస్తావేజు స్టాంపులమ్ముతుండేవారు. షాపులో అమ్మేటపుడు వచ్చే సొమ్ము ఒక చిన్న బ్రౌను పేపరుకవర్లో పెట్టి ఇంటికి తీసుకొచ్చేవారు. ఆ కవర్లో నోట్లన్నీ తీసి మా అమ్మమ్మగారికిచ్చి. కవరు డస్టుబిన్ లో వేసేవారట. డస్టుబిన్ తుడిచేటపుడు మా అమ్మగారు ఆ కవర్లు తెరిచిచూస్తే చాలాసార్లు కొన్నినోట్లు అంటుకుని కవరులోపల ఉండిపోయేవట. అవి తీసి నాన్నగారికిస్తే సంతోషించి కొంతడబ్బు మా అమ్మగారికిచ్చేవారట. అంత ఎక్కువ ఆదాయాన్ని కష్టపడి సంపాదించేవారు. జలుమూరు జమీందారీ వారసులయినప్పటికీ జలుమూరు వదిలి టెక్కలిలో స్థిరపడ్డారు. కుటుంబం పెద్దదికావడంవలన వచ్చిన ఆదాయమంతా ఖర్చవడంవలన స్థిరాస్తులు సంపాదించలేకపోయారు. .

పైగా వీరి ఉదారస్వభావం గుర్తించతగ్గది. టెక్కలి పట్టణానికి శిష్టకరణాలెవరు వచ్చినా నేరుగా వీరింటికి రావాల్సిందే. వీరింట్లో భోజనం చేసి వెళ్ళాల్సిందే. శిష్టకరణకులం వారందరికి ఆ విషయం తెలుసు. గ్రామాలనుంచి టెక్కలి పనిమీద వచ్చేవారెవరినైనాసరే ఇంటికి వెళ్ళడానికి మొహమాటపడితే వీరే మనిషిని తోడిచ్చి ఇంటికి పంపడంగానీ లేదా తనే స్వయంగా సైకిలుపై కూచుండపెట్టుకుని ఇంటికి తీసుకెళ్ళడంగానీ చేసేవారట. అంతటి గొప్ప ఆతిథ్యం వీరిది. అందుకే వీరికి ఊరిలో అంతమంచిపేరు. ఊరిలోని అన్నికులాలవారూ తమ పిల్లల పెళ్ళిళ్ళకు. సీమంతాలకు. మెట్టినింటికి పంపేటపుడు వీరి ఆశీర్వాదం. నగదు అందుకునే వెళ్ళేవారుట.

వీరి సతీమణి చిక్కాలవలసకు చెందిన కీ. శే శ్రీమతి డబ్బీరు సూరమ్మగారు. పతికి తగ్గ సతిగా సహధర్మచారిణిగా మెలిగారు. ఈ దంపతులకు పదునాలుగు మంది సుసంతానం అందు ఎనిమిదిమంది కుమారులు ఆరుగురు కుమార్తెలు. వీరి కుమారులు, మనవళ్ళు మనవరాళ్ళు టెక్కలి, పార్వతీపురం, పాలకొండ, విజయవాడ, శ్రీకాకుళం, తిరుపతి, ఖర్గపూర్, భువనేశ్వర్, కోయంబత్తూరు, విశాఖపట్నం మరియు విదేశాలైన సిరియాలో కూడా ఉద్యోగరీత్యా వెళ్ళి స్థిరపడ్డారు.

*సదాశివుని లక్ష్మణరావు, విశాఖపట్నం*

శిష్టకరణం లేఖ మీ తాత లేదా అమ్మమ్మ లేదా ముత్తాత గురించి. సెప్టెంబర్ 2023 నెల నుండి కొత్త కాలమ్ మై గ్రాండ్ పేరెంట్‌లో ప్రచురణ కోసం ఆహ్వానిస్తుంది. గత వారసత్వం లేదా గొప్పతనాన్ని కలిగి ఉన్న ఆ రచనలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. దయచేసి అతని/ఆమె ఫోటోను పంపండి.

*చీఫ్ ఎడిటర్*


## లేఖ సంపాదకీయ బృందం

| | | |
|---|---|---|
| ముఖ్య సంపాదకులు | : | జె.వి. చంద్రబాబు (80748 00939) |
| గౌరవ సంపాదకులు | : | ఎస్. లక్ష్మణరావు (92477 83307) |
| ముఖ్య ప్రచురణకర్త | : | ఎ.వందన (80560 18566) |
| ఉప ప్రచురణకర్త | : | డి.శిల్ప |
| సహ సంపాదకులు | : | రవి కరకవలస (96522 33372) |
| | | ఎం.నరసింహారావు (87127 15448) |
| | | ఆర్తి పట్నాయక్ (83191 11213) |
| వ్యవస్థాపక ప్రచురణకర్త | : | ఎస్. నరహరినాథ్ (98814 03533) |

## Ikyavedika on the Web

https://skiv.online
https://sistakaranam.org
కో-ఆర్డినేటర్:
భరత్ వికాస్ ((71717 82976

https://skiv.online/VivahaVedika
కో-ఆర్డినేటర్:
నరేష్ డి (96405 67625)

https://www.facebook.com/sistakaranam.community
కో-ఆర్డినేటర్:
యజ్ఞ వివేక్ (63018 56878)